సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

గురువారం • 22 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 206 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

వర్మపై మహిళాగ్రహం



సినిమా డైరెక్టర్ రాంగోపాల్ వర్మను అరెస్టు చేయాలని నిరసిస్తు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 48గంట దీక్షలో మాట్లాడుతున్న తెలంగాణ సామాజిక కార్యకర్త దేవి. - ఫోటోగ్రాఫర్, న్యూస్‌లీడర్.

ఇంటికి చేరిన నావికుడు

సతీష్



కొటానో ఓడరేవులో నౌకపై దాడి

- సముద్రపు దొంగల చేతిలో 128 గంటల పాటు నరకం
- క్రూడ్ ఆయిల్ నాణ్యత బాగోలేదని వదిలేశారు
- గ్రూపులుగా విడిపోయి కాల్పులు జరుపుకున్న ముఠా సభ్యులు
- విశాఖ ఎంపీకి సతీష్ కుటుంబీకుల కృతజ్ఞతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గత ఫిబ్రవరి 1వ తేదీన బెనిన్ దేశంలోని కొటానో పోర్టులో లంగర్ వేసి ఉన్న సమయంలో భారతీయ నౌక ఒకటి సముద్రపు దొంగల చేతికి చిక్కి అచూకీ కోల్పోయిన సంగతి విధితమే. అయితే సుమారు 128 గంటల పాటు అందులోని సెయిలర్లు దొంగల చేతిలో నరకం చూశారు. షిప్‌లోని క్రూడ్ ఆయిల్ తక్కువ నాణ్యత గలది కావడం, దోపిడీకి వచ్చిన వారు గ్రూపు తగాదాలకు పాల్పడడం వెరసి ఎట్టకేలకు ఆ నౌకను అయిదు రోజుల తర్వాత విడిచిపెట్టగా నావికుల్లో ఒకడైన విశాఖ కూర్మన్నపాలెంకు చెందిన దొడ్డి సతీష్ ఎట్టకేలకు సురక్షితంగా ఇంటికి చేరుకున్నాడు. నౌక ఆచూకీ కోల్పోయాక అతని తండ్రి దొడ్డి కృష్ణాజీ, మామ ఎంవీఎస్ కుమార్ విషయాన్ని లీడర్ దినపత్రిక సంపాదకులు వి.వి.రమణమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. ఆపై రమణమూర్తి విషయాన్ని విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబుకు చేరవేసి తక్షణ చర్యల కోసం విజ్ఞప్తి చేశారు. వెంటనే హరిబాబు హుటాహుటిన విదేశాంగ శాఖ మంత్రి సుష్మ స్వరాజ్‌కు మెయిల్ పంపడంతో పాటుగా చర్యల కోసం తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చారు. అనంతరం కేంద్ర బృందం నైజీరియా, బెనిన్ దేశాల నౌకాదళ అధికారులతో మాట్లాడి ప్రత్యేక హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు చేశారు. ఆయా ప్రభుత్వాలపై భారత్ తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చింది. దీంతో సముద్రపు దొంగల్లో గుబులు పుట్టింది. అయితే ఈ చర్యలు ముమ్మరంగా ఉన్న సమయంలోనే సతీష్ నుంచి మెయిల్ మిగతా 7లో ▶



ఎంపీ హరిబాబుకు పుష్పగుచ్చం అందిస్తున్న సతీష్, తండ్రి కృష్ణాజీ. చిత్రంలో బీజేపీనేత నారాయణరావు, వీవీ రమణమూర్తి, నాగేశ్వరరావు

కమలం పేరెత్తితే కన్నెర్ర

హామీల అమలుపై మండిపడుతున్న ఆంధ్ర జనం

సమయం చూసి చంద్రబాబు తిరుగుబాటు

రంగంలోకి వెంకయ్యను దించేందుకు సన్నాహాలు..?



అమరావతి: నవ్యాంధ్రప్రదేశ్‌కు విభజన హామీల అమలులో బీజేపీ ప్రభుత్వ నిర్లిప్త వైఖరిపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. సమయం చూసి సమాధానం చెప్పేందుకు సిద్ధమైనట్లు కనిపిస్తున్నారు. బీజేపీకి ఓటు వేసే ప్రసక్తే లేదని, నిరుడు ఎన్నికలలో కాంగ్రెస్‌కు పట్టిన గతే చూపేందుకు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. రైలు, బస్సు ప్రయాణాల్లోనూ, టీ, హోటల్ దుకాణాలు ఎక్కడ చూసినా ప్రధాని మోదిని విమరార్శిస్తూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీ, వైసీపీలో మిగతా 7లో ▶

చంద్రబాబు నా హీరో

ప్రముఖనటుడు కమల్‌హాసన్



చెన్నై: కమల్ హాసన్ రాజకీయ యాత్ర మొదలైంది. ఈరోజు ఉదయం ఆయన రామేశ్వరానికి చేరుకున్నారు. అక్కడ మత్స్యకారులతో సమావేశమయ్యారు. అనంతరం స్థానిక హయత్ ప్లేస్ హోటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. కమల్ రాగానే అభిమానులు 'సీఎం వచ్చారు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కమల్ మాట్లాడుతూ..'నేను మహాత్మా గాంధీ వీరాభిమానిని. ఏపీ ముఖ్యమంత్రి మిగతా 7లో ▶

లూలూ ఇక చాలు

'రౌండ్ టేబుల్'కి విశేష స్పందన

కలిసి వస్తున్న ప్రజాసంఘాలు, ఉద్యమ సంస్థలు

మరింత ఉధృతం చేస్తామంటూ హెచ్చరికలు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బాలరాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అక్రమ భూ కేటాయింపులకు వ్యతిరేకంగా విశాఖలో జరుగుతున్న ఉద్యమం తీవ్రరూపం దాల్చుతోంది. నగరంలోని కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని లూలు సంస్థకు అప్పనంగా కట్టబెడుతున్నారంటూ లీడర్ పత్రికలో వచ్చిన కథనాల ఫలితంగా ఇప్పటికే ప్రతిపక్షాలు, ఉద్యమ సంఘాల నేతలు ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ ఆందోళన నిర్వహించారు. వైకాపా సారధ్యంలో పలువురు నేతలు కలెక్టర్‌కు వినతిపత్రం కూడా సమర్పించారు. లూలూ సంస్థ అక్రమాలు, నేర చరిత్రపై లీడర్ వరుస కథనాలు ప్రచురించడంతో ప్రభుత్వ చర్య పట్ల వ్యతిరేకత మరింత తీవ్రమైంది. వైకాపా నేత వంశీకృష్ణ శ్రీనివాస్ సారధ్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి విశేష స్పందన లభించింది.

రౌండ్ టేబుల్ సమావేశం:

లూలూ సంస్థకు కోట్ల విలువైన భూమిని కేటాయించడం ఇచ్చిపుచ్చునే ఒప్పందం కిందే (క్విడ్ ప్రో కో) జరిగిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత పుసుపులేటి బాలరాజు అన్నారు. లూలూ వ్యవహారాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో బుధవారం విశాఖలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మిగతా 7లో ▶

పీఎన్‌బీ స్కాం...

రాజేష్ జిందాల్ అరెస్ట్



ఢిల్లీ : ముంబయిలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్రాంచిలో రూ.11,400 కోట్ల భారీ కుంభకోణం వెలుగు చూసిన నేపథ్యంలో దాంతో సంబంధం ఉన్న పీఎన్‌బీలోని జనరల్ మేనేజర్ స్థాయి అధికారి రాజేష్ జిందాల్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది. ఆయన 2009-11 మధ్య కాలంలో ముంబయిలోని పీఎన్‌బీ బ్రాంచి హెడ్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ (క్రెడిట్)గా పనిచేస్తున్నారు. గత రాత్రి జిందాల్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీబీఐ వెల్లడించింది. రాజేష్ జిందాల్ ముంబయి బ్రాంచిలో పనిచేసేప్పుడు బ్యాంకులో భారీ మోసాలకు పాల్పడిన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి, ఆయన మిగతా 7లో ▶

బస్సు బోల్తా

24మందికి గాయాలు

నలుగురి పరిస్థితి విషయం

వేగంగా వచ్చి ఢీకొన్న టిప్పరు లారీ



ఎన్ఏడీ,న్యూస్‌లీడర్ : వారంతా ఎక్కడి నుంచో ఇక్కడికి వస్తున్నారు...ఇంకాసేపుంటే వారంతా గమ్యానికి చేరుకుంటారు...వారి రాక కోసం బంధువుల బస్‌స్టాప్ దగ్గర వేచి ఉన్నారు...రాగానే ఆప్యాయంగా హత్తుకుని ఇంటికి తోడొక్కనిపోవాల నుకుంటున్నారు..కానీ విధి రాత అలా లేదు...వాళ్లని ఇంటికి వెళ్లనివ్వలేదు. మరో పావుగంటలో విశాఖ చేరుకోవాల్సిన వాల్వో బస్సు ఎన్ఏడీ వద్ద అమాంతం తిరగబడింది...బస్సులో ఉన్నవారంతా తీవ్ర గాయాపాలయ్యారు...ఇళ్లకు తీసుకెళ్లేందుకు వచ్చినవారంతా వారివారిని ఆస్పత్రులకు మిగతా 7లో ▶

ఏపీ టెట్ నిర్వహణలో గందరగోళం

2లో

రోడ్డును ఒకవైపు మింగేశారు

7లో

జగమేమాయ!



దొంగగారూ.. దొడ్డి దారిలో ఇంత కష్టమెందుకు... రేపు ఉదయమే రండి.. ఓ వెయ్యికోట్లు లోన్‌గా ఇస్తా... దర్జాగా తీసుకుపోదురు.. !

చెల్లి మళ్ళీ పెళ్ళామయింది





ఓటర్లు కార్డులో పేరు మార్చుకున్న ఆదిలక్ష్మి

అమ్మగా కాంతమ్మ పేరు తీసేసి భర్తగా కృష్ణమూర్తి పేరు

జోన్-2లో చక్రం తిప్పుతున్న అవినీతి ఆనందరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జీవీఎంసీ ఉద్యోగం కోసం కట్టుకున్న మొగుడికే చెల్లెలిగా మారిపోయి మొండి ఆదిలక్ష్మి ఇప్పుడు మళ్లీ తిరిగి అతడి పెళ్లాం హోదాలోకి వెళ్లిపోయింది. ఓటరు కార్డుపై ఇంత వరకు తన తల్లి పేరు కాంతమ్మ అన్ని ఉండగా, ఇప్పుడు ఆ స్థానే భర్తపేరు కృష్ణమూర్తి అని మార్చుకుంది. గత వివరాలు పరిశీలిస్తే జీవీఎంసీలో తప్పుడు వయసుధృవీకరణ పత్రాలతో వయసు మీరిన పదేళ్ల వరకు ఉద్యోగం చేసిన మొండి కాంతమ్మ ఉద్యోగం దక్కించుకోవడానికి ఆమె కుమారుడు కృష్ణమూర్తి తొక్కిన అడ్డదారులు అందరికీ తెలిసిందే. అతడికి వయసు మీరిపోయినా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తక్కువ వయసు నమోదు చేయించుకుని ఉద్యోగం కొట్టేసే ప్రయత్నం చేశాడు. అది కాస్త బయటపడడంతో తన పెళ్లాన్ని చెల్లెలుగా మార్చుకునేందుకు సైతం సిద్ధపడి భార్య ఆదిలక్ష్మి తల్లిపేరును కాంతమ్మగా చిత్రీకరిస్తూ ఒక ఓటరు కార్డు తయారు చేశాడు. అది కూడా బయటకు వచ్చేసింది.అయితే తాజాగా కృష్ణమూర్తి తాను వికలాంగుడినని,అందుకే తనకు రావాల్సిన ఉద్యోగం తన భార్యకు ఇప్పించాలని మున్సిపల్ శాఖకు అర్జీ పెట్టుకున్నాడు. ఇందుకోసం మరోసారి ఓటరు కార్డు మార్చుకోవాల్సి వచ్చింది.దాంతో నిన్నమొన్నటి మిగతా 7లో ▶

సంచలన వార్తాపత్రిక

లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | గురువారం 22-2-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM'S TRANSMIT SERVICES
Opp: Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2-11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్లి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2-13/3



WANTED
XEROX OPERATOR
D.T.P. OPERATOR
Shop No.39, RTC Complex, Vizag
97007 16180
79935 00680
11063 19/2-26/2

WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

కావలెను
రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కొరకు వాచ్ మెన్లు కావలెను. జీతం: 10,000/-
హ్యాపీ హోమ్స్
Old ITI జం॥ కంచరపాలెం, వైజాగ్ - 17
94408 02456
94408 02452
11344 16/2-23/2

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరకులు ఏసీ బార్ ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హోస్టల్స్ ఆఫీసులకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-కే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2-11/8

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11313 23/1-24/2

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషినరీ లేకుండా అడ, మగవాళ్ళు పేపర్‌గార్డ్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2-19/3

స్థలం అమ్మకం
విశాఖ జిల్లా అచ్యుతాపురం వద్ద అపార్ట్‌మెంట్‌లకు అనువైన ఒక ఎకరం స్థలం అమ్మకంనకు కలదు.
96665 30999
11351 19/2-26/2

అద్భుత ఆదాయ మార్గం
ప్రముఖ సంస్థలో Agents గా చేరండి
Age:25yrs Qlf:10th/Inter
Retired Employees
Un Employed/House Wifes
Part Time/Full Time
82472 11877
11415 17/2-24/2

WANTED
రిటైర్ అయ్యి బోర్ ఫీలవుతున్నారా? మరలా పార్ట్/ఫుల్‌టైంగా MNC లో పనిచేస్తూ అధిక ఆదాయం సంపాదించండి.
అర్హత: ఇంటర్ ఆపైన
వయస్సు: 25 సం॥పైబడి
70956 90963
83409 24924
11062 17/2-24/2

కావలెను
శ్వేతా ప్లాస్టిక్ షాపు
నందు పనిచేయుటకు
లేడీ వర్కర్స్ జీతం: 5000/-
లేడీ టైలర్స్ జీతం: 6000/-
93931 08015
99495 70033
9594 20/2-27/2

కావలెను
ఎస్.కోట నందు ప్రముఖ ధాబా లో పనిచేయుటకు చైనీస్, తందూరి, నార్త్ ఇండియన్ మాస్టర్లు అనుభవం కలవారు కావలెను.
99499 68519
79955 79121
11340 15/2-22/2

స్థలం అమ్మకం
అనకాపల్లి స్టేషన్ రోడ్డులో గల మల్లవీధి దారిలో గల కోటంశెట్టి వారి వీధిలో 84.90 గజాల గల ఇంటి స్థలం అమ్మకానికి కలదు.
99894 58584
11414 16/2-23/2

హోమ్ లోన్స్
అన్ని రకముల హోమ్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, బిజినెస్ లోన్స్ ఆదాయంతో సంబంధం లేకుండా తక్కువ వడ్డీకి అతి తక్కువ సమయంలో ఇప్పించబడును.
96764 78174
9590 16/2-23/2

Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐ.ఎన్.ఎస్ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్.పి నెంబరుతో ప్లాట్లు పట్టా కలవు. అతి తక్కువ ధరకే అమ్మబడును కలదు. బ్యాంకు లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

To-let
జనావాసం అధికంగా ఉన్న ఇసుకతోటలో 3 షాపులు అద్దెకు ఇవ్వబడును.
97034 62100
99851 02969
9595 20/2-27/2

WATED
FANS, COOLERS, MIXI, MICROOVEN, Repairs చేయుటకు Experienced Field Technicians కావలెను. Two Wheeler Compulsary. Salary up to 12,000/- ఏదైనా ITI చేసినవారు Helpers కావలెను. Gajuwaka & Madhurawada Area వారు కావలెను. Salary up to 8000/-
92926 50065
85002 63672
9589 18/2-25/2

FREE TRAINING&JOBS
అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్
B.COM GRADUATES
ఎస్.సి అభ్యర్థులు మాత్రమే.
టైలరింగ్
మహిళలకు మాత్రమే.
శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇప్పించబడును.
సూర్య వీర్ ఫ్యాషన్స్,
గుంటూరు సాయి మెస్ ఎదురు, శివాలయం దగ్గర, శంకరమఠం రోడ్, వైజాగ్
98852 13435
70939 40883
11342 15/2-22/2

కావలెను
మలేషియా స్టీల్ మిల్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన 20 నుండి 40 సం॥ వయస్సు మధ్యగల పాస్‌పోర్ట్ కలిగి ఉన్నవారు సంప్రదించగలరు.
93978 22550
11417 20/2-27/2

WALK IN INTERVIEW
G.E.T. TRAINEES- 30 Posts (M/F)
Engineers: (PG/ Degree/ Diploma) Mechanical, Civil, Electrical, Instrumentation, Chemical for Freshers & Exp.
MANAGEMENT TRAINEES / EXECUTIVE ENGINEERS - 20 Posts (M/F)
(M.Sc / B.Sc / Diploma) Organic Chemistry, In Organic / Bio-Technology/ Bio- Chemistry for Q.C / Q.A/ R&D / Production & Maintence Divisions
TECHNICIANS/ HELPERS/ ASSISTANTS/ DTP/ MECHINIST/ COMPUTER OPERATORS- 15 Posts (M) (For ITI / Diploma) for Welders, Fitters, Boiler Operators, Mechinest, Turnors
SUPERVISORS / INSPECTORS/ LAB CHEMISTS, STORE ASST. - 10 Posts (M) Above Relevent Field with experience 2 years & above
RECEPTIONIST / FRONT OFFICE EXECUTIVES / OFFICE ASSTS / TELE CALLER / FASHION DESIGNERS/ BEAUTICIANS/ COUNCELLORS - 15 Posts (F) For Freshers/ Experience 1 year in same field
ACCOUNTS & FINANCE OFFICERS/ ASSISTS/ MARKETING EXECUTIVES - 15 Posts (M) M.Com / B.Com (Freshers or Exp.in same field)
PERSONAL / ADMINISTRATIVE MANAGER/ OFFICERS / H.R. EXECUTIVES - 8 Posts (M)
LAISION / UTILITY/ LOGISTIC/ WELFARE / INTERIOR DESIGNER / INDUSTRIAL RELATION / P.R.O.S/ PLACEMENTS/ OFFICERS - 10 Posts (M) (MBA / P.G. DIPM/ IRPM/ HRM / DPM or in relevant field. Freshers or Experienced for Manager/ Officers/ Assistants/ Executive Posts
CITY JOBS & PLACEMENT
Upstair DTDC Courier, Top Floor, NAD-X Road Jn., VSP-9
Ph: 0891- 2750216
9593 21/02 - 27/02

WATER PURIFIER
Kent Aquaguard తో సహ అన్నిరకముల మినరల్ వాటర్ మెషిన్స్ సర్వీస్ చేయబడును.
VIKAS AQUA SYSTEMS
85559 44881
11350 17/2-24/2

HOME LOANS
గృహ, కమర్షియల్, బిల్డింగ్ కొనుటకు లేదా నిర్మించుటకు మరియు తనఖాపై స్కూల్స్, హాస్పిటల్స్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, అగ్రికల్చర్, ODలోన్స్, లోన్ ఏదైనా, ఎక్కడైనా, ఎంతైనా
79890 77965
11062 17/2-24/2


PLOTS FOR SALE
మంచిపెట్టుబడి మరియు ఆదాయం ఇండ్ల స్థలం కేవలం గజం 2700/-లకే స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. 150,300 sqy ఇడ్లు కలవు. 40-30 రోడ్లు, రోడ్లకు పోస్ట్ కాన్సెప్ట్ అన్ని సౌకర్యంతో కొత్తవలస, సొంపురం
83310 84369
11348 17/2-24/2

HOUSE FOR SALE
60 గజాలలో ఇండివిడ్యువల్ ఇల్లు MRO ఆఫీస్ ఎదురుగా సీతమ్మధార, పాత ఈనాడు దగ్గర, విశాఖపట్నం అమ్మకం.
70938 13394
78010 78360
11341 15/2-22/2

విశాఖ రెంటల్ ఏజెన్సీ
ఇల్లు అద్దెకు కావాలన్నా/ఇవ్వాలన్నా
రెసిడెన్షియల్, ఆఫీస్లు, షాపులు, బ్యాచిలర్స్, గొడౌన్స్, గెస్ట్‌హౌస్, షోరూమ్స్ అద్దెకొరకు మరియు ప్రోపర్టీ అమ్మాలన్నా/కొనాలన్నా సంప్ర
9030208392, 8008335248
11349 17/2-24/2

స్థలం అమ్మకం
అనకాపల్లి శంకర థియేటర్ దర, కృష్ణసాయి మందిరికి సమీపంలో 30 అడుగుల వెడల్పు రోడ్డు ఉన్న 205 చ.గ.ల నాలా కట్టిన ఇంటి స్థలం అమ్మకమునకు కలదు.
92475 75144
93984 19288
Surya 18/2-25/2

బ్యాంక్ గోల్డ్ లోన్స్
❖ అకౌంట్ అవసరం లేదు
❖ అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
❖ మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలీ చేయబడును
97041 91234
11057 15/2-23/2

V.R. కేశ సంరక్షణ


బట్టతలపై స్త్రీ/పురుషులకు రెండు గంటల్లో అందంగా పర్మినెంటుగా హెయిర్ అమర్చబడును.
పురుషులు: 10,000/- స్త్రీలు 15000/-
చుండ్రు, హెయిర్‌ఫాల్ కంట్రోల్ రూ.3500/-
స్త్రీలకు బ్రెస్ట్ ఇంప్రూవ్‌మెంట్ 1సిటింగ్ రూ.2000/-
79814 81941
99854 62126
11343 16/2-23/2

కావలెను
ప్రముఖ హోటల్ పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల
• క్యాషియర్
• వెయిటర్స్
కావలెను.
దొండపర్తి జంక్షన్ విశాఖపట్నం.
95532 26222
9591 19/2-26/2

వెంటనే కావలెను
సిరి లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (స్త్రీలు) కావలెను.
❖ కుక్ (స్త్రీలు)
❖ అసిస్టెంట్ కుక్ (స్త్రీలు)
జీతంతో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం కలదు.
ద్వారకానగర్, విశాఖపట్నం
93934 54556
11059 16/2-23/3

టైలర్స్ కావలెను
నైటీస్ కుట్టుటకు అనుభవం గల టైలర్స్
మర్రిపాలెం ఏరియా, పిఎఫ్ ఆఫీస్ దగ్గరలో పనిచేయుటకు కావలెను.
89789 18337
OFFICE

లీడర్
చదవండి ! చదివించండి!!

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది: 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11064 20/2-7/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2-12/3


హోమియో
చర్మ, కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఊబకాయం, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయం, మానసిక, శారీరక వ్యాధులు, బాల్య, యవ్వన, మొదలగు వ్యాధులన్నింటికి
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

WATER PURIFIER

మీ మినరల్ వాటర్ మీరే తయారు చేసుకోండి. మా ఆక్వా స్మార్ట్ వాటర్ ప్యూరిఫైర్‌తో EMI సౌకర్యం కలదు.
EMI నెలవారీ మినరల్ వాటర్ బిల్ మాత్రమే.
92464 47799
11351 17/2-25/2

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
• విశాఖపట్నం : హోటల్ దక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతినెల 5,19 తేదీల్లో
• రాజమండ్రి : మెట్రో లాడ్జ్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 3,17 తేదీల్లో
• కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 4,18 తేదీల్లో
ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
adi 18/2-25/2

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11060 17/2-24/2



10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11410 14/2-29/2

ViVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్
మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లెబోటోమి టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11054 10/2 - 25/2

లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటీజెఇఇ-అడ్వాన్స్, నీట్/ఎమ్సెట్, & టెట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890
11058 16/2-3/3

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి. AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
99850 61118
11050 7/2 - 23/2

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT
ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ఏపీ టెట్ నిర్వహణలో గందరగోళం

అమరావతి : ఏపీ టెట్ నిర్వహణలో గందరగోళం కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రాన్ని ఆఖరి నిమిషంలో మార్చడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చర్లపల్లిలోని లక్ష్మణ్ ఐటీ అకాడమీలో నిర్వహించాల్సిన టెట్ పరీక్షా కేంద్రాన్ని చివరి నిమిషంలో హయత్‌నగర్ వివేకానంద్ ఇనిస్టిట్యూట్ పరీక్షా కేంద్రానికి మార్చారు. దీంతో దాదాపు 600 మంది విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.

ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇలా పరీక్షా కేంద్రాన్ని మార్చడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు మండిపడుతున్నారు. అనంతపురం జిల్లా హిందూపురం పరీక్షా కేంద్రంలో సర్వర్ మొరాయించి టెట్ పరీక్ష నిలిచింది. అందుబాటులో ఉన్న కంప్యూటర్ల కంటే ఎక్కువ మందిని కేటాయించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మరికొన్ని పరీక్షా కేంద్రాల్లో కూడా సర్వర్లు మొరాయించినట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదంలో బీజేపీ ఎమ్మెల్యే మృతి

లక్నో : యూపీ బీజేపీ ఎమ్మెల్యే లోకేంద్ర సింగ్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. సీతాపూర్‌లో ఆయన ప్రయాణిస్తున్న కారు ట్రక్‌ను ఢీకొనడంతో ఎమ్మెల్యేతో పాటు ఆయన సెక్యూరిటీ గార్డులు ఇద్దరు మరణించారు. ప్రమాదంలో ట్రక్కు డ్రైవర్ కూడా మరణించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఎమ్మెల్యే, గన్‌మెన్ల మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. బిజ్నూర్ జిల్లా నూర్పూర్ నియోజకవర్గం నుంచి ఆయన యూపీ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

24 నుంచి విశాఖలో భాగస్వామ్య సదస్సు

• 11 అంశాల ప్లీనరీ సెషన్స్ • 8 అంశాల రాష్ట్ర ప్రభుత్వ సెషన్స్ • రెండు కొరియా, జపాన్ సెషన్స్

• భారీగా పెట్టుబడులు రాక • ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అనుకూలం

అమరావతి: విశాఖపట్నంలో ఈ నెల 24 నుంచి 26 వరకు భాగస్వామ్య సదస్సు జరుగనున్నది. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో 2001, 2003, 2004లలో ఈ సదస్సులు జరిగాయి. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరుసగా జరిగే మూడవ సదస్సు ఇది. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ)తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే ఈ సదస్సులలో గతంలో కేంద్ర ప్రభుత్వం సెషన్స్ మాత్రమే జరిగాయి. ఈ సారి కేంద్రానికి చెందిన 11 ప్లీనరీ సెషన్స్ తోపాటు 8 అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సెషన్స్ ఉంటాయి. ప్లీనరీ సెషన్స్‌లో సన్ రైజ్ ఏపీ, ఇండస్ట్రీ 4.0, స్కిల్ డెవలప్ మెంట్, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్, కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలు, మౌలికవసతుల అభివృద్ధి, రాష్ట్ర సెషన్స్‌లో ఆటోమొబైల్, టెక్స్ టైల్, పునరుత్పాదక శక్తి, పర్యాటకం, ఎరోస్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మెడికల్ ఎక్విప్ మెంట్ అంశాలపై కార్యక్రమాలు ఉంటాయి. కొరియా, జపాన్ దేశాలకు చెందిన రెండు సెషన్స్ కూడా జరుగుతాయి. ఈ సదస్సు ప్రారంభం రోజు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాల్గొనే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి సురేష్ ప్రభు హాజరవుతారు.

14 దేశాలకు చెందిన వాణిజ్య మంత్రులు, అంతర్జాతీయంగా పేరున్న 39 దేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ కంపెనీలకు చెందిన వ్యాపారవేత్తలు మొత్తం 2500 మందిని రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. 2016లో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.3,44,201 కోట్ల పెట్టుబడులు, 7,03,727 మందికి ఉపాధి లభించే సంస్థల ఏర్పాటుకు సంబంధించి 290 అవగాహన ఒప్పందాలు(ఎంఓయు) జరిగాయి. వాటిలో 65.17 శాతం సంస్థలు, 44.26 శాతం పెట్టుబడులకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. 2017లో జరిగిన సదస్సులో 14,96,513 మందికి ఉపాధి కల్పించే రూ.7,65,994 కోట్ల పెట్టుబడులతో స్థాపించే ప్రాజెక్టులకు సంబంధించి 586 అవగాహన ఒప్పందాలు జరిగాయి. వాటిలో 39.76 శాతం ప్రాజెక్టులు, 33.86 శాతం పెట్టుబడులకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. సదస్సులలో కాకుండా 11,28,340 మందికి ఉపాధి లభించే రూ.3,15,713 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు సంబంధించి 941 ఒప్పందాలు జరగగా వాటిలో 53 శాతం ప్రాజెక్టులకు సంబంధించి 38 శాతం పెట్టుబడులతో పనులు జరుగుతున్నాయి.

రెండు సదస్సులు కలుపుకుని పారిశ్రామిక విభాగంలో 8,74,658 మందికి ఉపాధి లభించే రూ.2,92,300 కోట్ల పెట్టుబడులతో ప్రారంభించే ప్రాజెక్టులకు సంబంధించి178 ఒప్పందాలు జరిగాయి. వాటిలో 54 శాతం ప్రాజెక్టులు 57.80 శాతం పెట్టుబలతో పనులు జరుగుతున్నాయి. ఈ అన్ని ప్రాజెక్టులలో కొన్ని నిర్మాణ దశలో, మరి కొన్ని యంత్రాల అమర్చే దశలో, ఇంకొన్ని ప్రారంభించే దశలో ఉన్నాయి. రాష్ట్రంలో సముద్రతీరం అధికంగా ఉండటం, వ్యవసాయ ఉత్పత్తులు పెరగడం వల్ల ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ఆశాజనకంగా ఉన్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి తెలిపారు. ఈ రంగానికి ఇక్కడ అనుకూల వాతావరణం ఉన్నదన్నారు.


ఈ రంగంలో రెండు సదస్సులలో 88,793 మందికి ఉపాధి కల్పించే రూ.9,702 కోట్లతో ప్రారంభించే ప్రాజెక్టులకు సంబంధించి 243 ఒప్పందాలు జరిగినట్లు చెప్పారు. వాటిలో 62 శాతం ప్రాజెక్టులు 65 శాతం పెట్టుబడులతో నిర్మాణదశలో ఉన్నట్లు తెలిపారు. ఈ రంగం అభివృద్ధి చెందడం వల్ల అటు రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, ఇటు వినియోగదారులకు నాణ్యమైన ఆహారపదార్థాలు లభిస్తాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి జర్మనీకి చెందిన ఒక లాబ్ ఈరోజే మంగళగిరిలో ప్రారంభించినట్లు చెప్పారు. ఆసియా ఖండంలోనే ఈ లాబ్ మొదటి స్థానంలో ఉందని, ఇక్కడ స్కిల్ డెవలప్ మెంట్ లో శిక్షణ కూడా ఇస్తారని తెలిపారు. డాక్టరేట్ చేసే విద్యార్థుల పరిశోధనకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని వివరాలు సీఎం డ్యాష్ బోర్డులు పొందుపరిచినట్లు మంత్రి తెలిపారు. సీఎం కష్టపడి పెట్టుబడులు రాబడుతున్నట్లు చెప్పారు. అనంతపురంలోని కియా ప్లాంట్‌లో ఫ్రేమ్‌వర్క్ ఇన్‌స్టలేషన్ పనులను ఈ నెల 22న సీఎం ప్రారంభిస్తారని మంత్రి అమరనాథ రెడ్డి తెలిపారు.

రైతు బజారు తరలించొద్దంటూ ఆందోళన

గోపాలపట్నం, న్యూస్‌లీడర్: గోపాలపట్నం రైతు ప్రజా తరలించారంటూ వ్యాపారులు వర్తకులు బుధవారం ఆందోళన చేపట్టారు .గత 30 ఏళ్లుగా జీవనోపాధి సాగిస్తూ జీవనం సాగిస్తున్న ఒక్కసారిగా ఇక్కడి వ్యాపారులు వర్తకులను వెళ్ళగొట్టడం అన్యాయమని నగర వైస్సార్సీపీ నగర అధ్యక్షుడు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మల్ల విజయప్రసాద్ అన్నారు .సుమారు 5000 మంది వ్యాపారాలు ఇక్కడ జీవనోపాధి సాగిస్తూ జీవనం సాగిస్తున్నారని ఒక్కసారిగా వీరిని వెళ్ళదోలడం అన్యాయమని వీరికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమములో వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షుడు దొడ్డి కిరణ్, వర్తకులు పాల్గున్నారు.



ఉదయం ఇంటర్ పరీక్ష! మధ్యాహ్నం పెళ్ళి



ఆగ్రా : పెళ్లి కాగానే చాలా మంది మహిళలు చదువును పక్కనపెట్టేస్తారు. ఇక పెళ్లి జరుగుతున్న సమయంలో అసలు చదువు ఆలోచనే రాదు. ఒకవేళ వచ్చినా కుటుంబ సభ్యులు అందుకు అంగీకరించే సందర్భాలు అరుదు. సుదీర్ఘంగా సాగే పెళ్లితంతు మధ్య చదువు అటకెక్కడం ఖాయం. పెళ్లి సమయంలో పరీక్షలు ఉన్నా.. వాటిని పక్కనపెట్టాల్సిందే. పెళ్లికూతురిని చేయడం, మెహిందీ పెట్టడం.. పూజలు చేయడం.. తెల్లవార్లూ ఈ తంతు కొనసాగుతూనే ఉంటుంది. ఇంతటి సందడి మధ్య కూడా ఓ యువతి చదువును నిర్లక్ష్యం చేయలేదు. పరీక్షలేం రాస్తామని పక్కన పెట్టలేదు. ఏడాది పొడవునా చదివిన చదువును గౌరవిస్తూ.. పెళ్లయిన తెల్లారే.. పరీక్ష కేంద్రానికి వెళ్లింది. చక్కగా పన్నెండో తరగతి పరీక్షలు రాసింది. ఈ ఘటన ఆగ్రాలో జరిగింది. మంగళవారం రాత్రి వివాహం చేసుకున్న యువతి బుధవారం ఉదయమే పరీక్షా కేంద్రం వద్ద కనిపించడం అక్కడివారిని ఆశ్చర్యపరిచింది. పెళ్లి హడావిడిలోనూ పరీక్షలు మరిచిపోకుండా ధైర్యంగా ఎగ్జామ్‌కు హాజరైన ఆ యువతిని తోటి విద్యార్థులు, టీచర్లు అభినందించారు.

TODAY CLASSIFIEDS

కావలెను
మా IBL బ్యాంకులో పనిచేయుటకు టెలి కాలర్స్ / ఆఫీస్ అసిస్టెంట్స్ (రిసెప్షనిస్ట్) (F) 22 సం. ల లోపు వారు అర్జెంటుగా కావలెను.
మంచి జీతం ఇవ్వబడును.
77939 03320
11353 21/2 - 28/2

గార్డ్స్ కావలెను
ఓల్డ్‌గాజువాక, న్యూ గాజువాక, కుర్మన్నపాలెం సీతమ్మధార, విశాఖపట్నం హెచ్.బి కాలనీ, పెదగంట్యాడ ప్రాంతాలకు ఏజెన్సీలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ. మరియు లేడీ సెక్యూరిటీ కావలెను.
9441283936, 8522095122
9596 21/2 - 28/2

ఉద్యోగావకాశాలు
బ్యాంకు సంబంధించిన ఆఫీసులో పార్ట్/ఫుల్‌టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.
జీతం 10 వేలు నుండి
బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2 - 28/2

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

22,23న గాయత్రిలో అస్త్ర -2018

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 22,23తేదీలలో గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాలలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఈవెంట్ అస్త్ర-2018 నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె.వి.సూర్యానారాయణరాజు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంబీఏ, బీబీఎం, ఎంహెచ్‌ఆర్‌ఎం అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో 16 వందల మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్టు తెలిపారు.

విశాఖపట్నం గురువారం 22-2-2018



నినాదాలు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

పోరాటం కొనసాగిస్తాం..

విఫలమైన ప్రభుత్వంతో చర్చలు-విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యవేదిక నాయకులు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యవేధిక నాయకులు ఆర్కేఎస్వీకుమార్ తెలియజేశారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో నగరంలో జీవిఎంసీ గాంధీ విగ్రహాం ధరి విద్యుత్ కార్మికులు చేపట్టిన నిరసన రెండోవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం జరిగిన ప్రభుత్వంతో విద్యుత్ కార్మికుల ఐక్య వేదిక డిమాండ్లపై చేసిన చర్చలు విఫలమయ్యాయని అన్నారు. ఇకపై ఐక్యవేదిక ఇచ్చిన సూచనలు, భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకుని పోరాటం ఉదృతం చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించడంలో జాప్యంచేసే సహించేంది లేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వున్న ట్రాన్స్ కొ, జెన్‌కొ, డిస్కంలలో పనిచేస్తున్న 23వేల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దీక్షకు మద్దతుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ,జిల్లా కార్యదర్శి ఎం మన్మథరావు, బి. వెంకట్రావ్, రమణ మూర్తి, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు పరుశురాం, కేదారిశ్వరీ, శారధ, అచ్చెంనాయుడు, జగదీష్, చంద్రశేఖర్,వాసు తదితరులు పాల్గొన్నారు.

రాంగోపాల్ వర్మను అరెస్టు చేయాలి

48 గంటల నిరహార దీక్షలో మండిపడ్డ మహిళలు

సంఘీభావం తెలిపిన తెలంగాణ సామాజిక వేత్త దేవీ

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: మహిళలు ఆత్మగౌరవాన్ని కించపరిచిన రాంగోపాల్ వర్మను అరెస్టు చేయాలని మహిళ సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహాం దరి బుధవారం 48 గంటల నిరహారదీక్షలను తెలంగాణ సామాజిక వేత్త దేవీ హాజరై ప్రారంభించారు. ఈ మేరకు దేవీ మాట్లాడుతూ రాంగోపాల్ వర్మ చేతలు , వాఖ్యలు ప్రసారం చేస్తున్న దృశ్యాలు శిక్షింపదగినవని ఇండియన్ పీనల్ కోడ్ చేపుతున్నాయన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మహిళలను ఇన్‌డీసింట్‌గా ఉండటమే నాగరికత అని, లైగింక స్వేచ్ఛ మహిళలకు కావాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ప్రభుద్దుడిని తక్షణమే ఫ్రభుత్వాలు అరెస్టు చేసి శిక్షించాలి డిమాండ్ చేశారు. మహిళ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ మహిలల్ని లైంగిక వస్తువుగా చూసే దృష్టి వలన మహిళలపై హింస మరింత పెరుగుతుందని ప్రశ్నించిన మహిళ నాయకులుపై రాంగోపాల్ వర్మ నొటికొచ్చిన విధంగా కామెంట్స్ చేశారన్నారు. దీనిపై మహిళ సంఘాలు పెద్ద ఎత్తున్న నిరసన తెలియజేయగా తెలంగాణ ఫ్రభుత్వం స్పందించి రాంగోపాల్ వర్మ పాస్‌పోర్టును సీజ్ చేసి, చర్యలు తీసుకుంటుందన్నారు. కానీ ఏపీ ప్రభుత్వం తనకేమి సంబంధం లేదంటూ తప్పించుకోవడం దుర్మార్గమన్నారు. ఇక్కడ మహిళల ఆత్మగౌరవాన్ని వక్రీకరించి మాట్లాడిన రాంగోపాల్ వర్మపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అనుచరులతో నిత్యం సోషల్ మీడియాలో బూతలతో చెలరేగిపోతున్నారని, వీటిని నిరోధించే చర్యలు మన పోలిసు అధికారులుగానీ, కలెక్టర్‌గానీ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆంధ్రాకు చెందిన మహిళ నాయకురాలుపై రాంగోపాల్ వర్మ వ్యక్తిత్వాన్ని భంగపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే ఇక్కడ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తునట్టు వ్యవహరిస్తుందన్నారు. కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకుంగా చోద్యచూడటం పట్ల యావత్తు మహిళాలోకం మండిపడుతుందని తెలియజేశారు. ఈ నెల 23వ తేదీ విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఈ నెల 23వ తేదీ లోపు ప్రభుత్వానికి మహిళలపై చిత్తశుద్ధి వుంటే రాంగోపాల్ వర్మపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో పీఓడబ్ల్యూ లక్ష్మీ, ఐద్వా ఆర్ఎన్. మాధవి, విమల, దాక్షయిని, పి. మణి, పరమేశ్వరీ, వెంకటి, వెంకటలక్ష్మి కూర్చున్నారు. వారితో పాటు అధిక సంఖ్యలో మహిళలు, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీ నేతలు సంఘీభావం తెలియజేశారు.



దీక్షకు హాజరైన మహిళలు

సక్రమ చెల్లింపులతో రుణాలు పొందవచ్చు

ఏపీజీవీబి ఏటీఎం ప్రారంబోత్సవంలో జిల్లా కల్టెకర్

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఎటిఎం ఆపరేషన్ మిషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మిషన్ ద్వారా డబ్బులను విత్‌డ్రా చేసి ప్రారంభిం చారు. నగరంలో కంచరపాలెం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో ఏర్పాటు చేసిన నూతన ఎటిఎంను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సక్రమ పద్దతి లో బ్యాంకు లను ప్రజలు వినియోగించుకొంటే చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు బ్యాంకులు ద్వారా అన్నిరకాల లోన్లు పొంది వాటిని సక్రమ పద్దతిలో చెల్లిస్తే బ్యాంకులే ముందుకు వచ్చి వినియోగ దారులకు పిలిచి రుణాలు మంజూరు చేస్తాయని తెలిపారు. ఎటిఎంలు ఏర్పాటు చెయ్యటం తో బ్యాంకు సిబ్బంది పై ఒత్తిడితగ్గి వినియోగదారుడికి సౌలభమ్యం గా ఉంటుందన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు మంజూరైన రుణాలను చెక్కు రూపం లో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చేతులు మీదుగా అందజేశారు. రెండు నెలల్లో కూడా బ్యాంకింగ్ సిస్టమ్‌లో బయోమెట్రిక్ విధానం కూడా రానున్నది, దీనితో వినియోగదారులకు మరింత సేవలు అందనున్నాయ న్నారు. ఈ ప్రారంభోత్సవం లో బ్యాంకు చెర్మన్ వి. నరసరెడ్డి, రీజనల్ మేనేజర్ సూర్యానారయణ, బ్రాంచ్ మేనజర్ పి. చిరంజీవి వెంకటేష్, పీడీ శ్రీనివాసు, ఏపీడీ చిట్టిబాబు, ఏసిడ్, ఐడీఎం తోపాటు అధిక సంఖ్యలో మహిళలు వినియోగదారులు డ్వాకా సంఘాల గ్రూప్ లు పాల్గొన్నారు



ఉత్తరాంధ్రలో పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న లోకనాథం

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ :పెట్టుబడుల సదస్సు ఒక గారడీలా, ప్రహాసనంలా వుందని సీపీఐ(ఎం) భావిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాథం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వరుసగా మూడోసారి అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తుందని, గతంలో ఈ సదస్సుల్లో పాల్గొన్న సంస్థలే మళ్లీ పాల్గొని ప్రచారం పొందుతున్నాయి తప్ప పెట్టుబడులు పెట్టి ఉపాధి కల్పించడానికి ముందుకు రావడంలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి అత్యధిక రాయితీలు పొందడానికి, బేరసారాలకు ఈ సదస్సులు వేదికగా మారుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే సదస్సులో జరిగిన ఒప్పందాలు, పెట్టుబడులు రాక, ఉపాధి కల్పనపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా చేసి ప్రచారం పొందడానికి ఈ సదస్సులను ప్రభుత్వం ఉపయోగించుకుంటుందే తప్ప ప్రజలకు, యువతకు ఉపాధి కల్పించాలన్న ఆలోచన లేదన్నారు. నాలుగేళ్లలో విప్రో, మహీంద్ర టెక్‌లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు 7వేల ఉద్యోగాలు కల్పించకుండా ఐటీ కంపెనీల్లో లక్షలాది మందికి ఉపాధి కల్పించడం మోసగించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బి.గంగారావు తదితరులు పాల్గొన్నారు.

హోదా వచ్చే వరకు పోరాడుతాం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెహారా భాస్కరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బెహరా భాస్కరరావు తెలిపారు. బుధవారం నగర కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కేంద్రంపై హెూదాకోసం పోరాడుతున్నది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో వైసీపీ, టీడీపీలు హెూదా కావాలని డ్రామాలాడుతు న్నాయన్నారు. తుకడ ప్రాంతీయ పార్టీలు గొంతు చించుకున్న ఏమీ సాధించలేవన్నారు. 2019 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రానికి హెూదా ఇస్తుందన్నారు. పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు హెూదాకోసం ఉద్యమంలో భాగంగా 27తేది ఉదయం 10 గంటలకు జీవీఎంసీ గాంధీ బొమ్మ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం మార్చి 2వ తేదీన ఉదయం 11 గంటలకు మద్దిలపాలెం వద్ద హైవే దిగ్బందం, మార్చి 6నుంచి 8 వరకు ఢిల్లీ ప్రధాన మంత్రి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాసరావు, పేడాడ రమణకుమారి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ద్రోణంరాజు శ్రీనివాసరావు

నాణ్యమైన విదేశీ విద్యను అందించడమే లక్ష్యం

గ్లోబల్ రీచ్ మేనేజింగ్ డైరెక్టర్ రవిలోచన్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: విదేశాలలో విద్యనభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనేదే తన సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని గ్లోబల్ రీచ్ మేనేజింగ్ డైరెక్టర్ రవిలోచన్ తెలిపారు. బుదవారం సంపత్‌వినాయక టెంపుల్ ప్రాంతంలో విదేశీ విద్యాసలహా కోసం గ్లోబల్‌రీచ్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విశాఖలో 39వ కార్యాలయాన్ని ప్రారంబించడం ఆనందంగా వుందన్నారు. విదేశీ విద్యపట్ల సమగ్రసేవలు, విశ్వవిద్యాలయాల వివరాలు, బోదనలో నాణ్యత తదితర అంశాలను తెలియజేసి విద్యార్థి ఉత్తమ భవిష్యత్తుకు దోహదపడతామ న్నారు. బారతీయు లకు ఆస్ట్రేలియా, అమెరికాలు విద్య విషయంలో ప్రధమ స్థానాల్లో వున్నాయన్నారు. మన యువత ఈదేశాలకు వెళ్ళడానికి మక్కువ చూపుతున్నారని తెలిపారు. ఈసంస్థ లో ఈఏటీసీ కౌన్సిలర్లు, ఏఈఐ మద్దతు వున్నాయన్నా రు.కన్సెల్టన్సీలవలే కాకుండా నాణ్యమైన సేవలనందించడమే తమ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో వికాస్‌అరోరా, రతన్‌ముఖర్జీ, మేఘాఅరోరా తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతినిధులు

స్మార్ట్ నిర్మాణాలకు ఫెనెస్టా ఉత్పత్తులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సంస్థ ప్రతినిధులు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విశాఖ స్మార్ట్ సిటీగా రూపొందుతున్న తరుణంలో స్మార్ట్ కిటికీలు, తలుపులు కోసం తమ సంస్థ నగరంలో శంకరమఠం రోడ్డు శాంతిపురంలో షోరూంను ప్రారంభించడం జరిగిందని బిజినెస్ హెడ్ సాకేత్ జైన్ తెలియజేశారు. షోరూంను బుధవారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమ కంపెనీ 2010లో ప్రారంభించడం జరిగిందని, పెద్ద ప్రాజెక్ట్‌లు చేసి మన్నలు పొందిన సంస్థగా ఫెనెస్టా పేరుగాంచిందన్నారు. ఎటువంటి హుదూద్ లాంటి తుఫాన్లు తుట్టకునేలా యుపివిసీ కిటీకీలు, తలుపులు అందజేస్తున్నామన్నారు. ఎటువంటి డస్ట్, సౌండ్ కూడా దరిచేరకుండా చాలా రిచ్‌లుక్‌తో వినియోగదారుడిని సౌలభ్యంమేరకు ఉత్పత్తి చేస్తున్నామన్నారు. డిజైన్ నుండి అమర్చేవరకు పూర్తిగా తమ సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సత్యప్రసాద్, ఆదిత్య, విశాలిన్ శాస్త్రీ, రవి తదితరులు పాల్గొన్నారు.

కాటన్ సిల్క్ వస్త్రాల ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాఖసిటీ,న్యూస్‌లీడర్:విశాఖ వైఎంసిఏ సింపనీహాలులో బుదవారం వేవ్స్ ఆద్వర్యంలో కాటన్, సిల్క్ వస్త్రాల ఎగ్జిబిషన్ ప్రారంబించారు. రాజస్తాన్, తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ తదితర రాష్ట్రాల నుంచి వివిదరాకాల వస్త్రాలను ప్రధర్శనకు వుంచారు. సుమారు 30 స్టాల్స్‌లో చుడీదార్స్, చీరలు, నైటీలు, బొంతలు, దుప్పట్లు తదితర అన్ని వస్త్రాలను ప్రధర్శనకు వుంచారు. నాణ్యమైన వస్త్రాలను సరసమైనధరలకు అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

తెలుగు తల్లికి పుష్పాభిషేకం

డాబాగార్డెన్స్, న్యూస్ లీడర్: బంగ్లా దేశీయుల మాతృభాషాభిమాన బలిదా నానికి గుర్తుగా యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవంగా ప్రకటించి భాషా భిమానులందరి ఆదరా భిమానాలు చూరగొందని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమా మహేశ్వరరావు అన్నారు. మద్దిలపాలెం జంక్షన్ దరి వున్న తెలుగు తల్లి విగ్రహానికి తెలుగుదండు ఆధ్వ ర్యంలో నిర్వహించిన మాతృభాషాది నోత్సవం సందర్భంగా పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు ముఖ్యఅతిధిగా పాల్గొన ఆయన మాట్లా డుతూ మాతృభాషలు సురక్షితంగా వుంటేనే ప్రపంచ నాగరికతలు వర్థిల్లి భావితరాలకు పదిలంగా అందుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో యూపీ ఎస్‌సీ పూర్వపు సభ్యులు ఆచార్య కెఎస్ చలం, ఆచార్య విశ్వేశ్వరం, ప్రజా గాయకుడు వంగపండు ప్రసాద్, బీజేవైఎం నాయకులు ఆడారి కిషోర్‌కుమార్, ఉపాధ్యాయ సంఘాల నాయకు లు సింహాద్రప్పుడు, డాక్టర్ జాలాది విజయ, తిరుపతి రాజమన్నార్, తెలుగు దండు వ్యవస్థాపకులు ఫణిశయన సూరి తదితరులు పాల్గొన్నారు.



గళం వినిపిస్తున్న వంగపండు

జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

విశాఖసిటీ, న్యూస్‌లీడర్ :ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆరోగ్యం, దేహదారుఢ్యం కలిగి ఉండడం అవస రమని జాయింట్ సీపీ దాడి నాగేం ద్రకుమార్ తెలిపారు. బుధవారం పోర్టు స్టేడియంలో ప్రారంభమ యిన జాతీయ స్థాయి జూనియర్, సబ్‌జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ముఖ్యఅ తిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో ప్రావిణ్యత సంపాధించాలన్నారు. జాతీయ స్థాయి పోటీలు విశాఖలో నిర్వహించడం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి బడేటి వెంకట్రామయ్య మాట్లాడుతూ 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి 600 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారన్నారు. గెలుపొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు, మెమోంటోలు, మెడల్స్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ&ఎండీ సాప్ ఎన్. బంగార్రాజు, పోర్టు డిప్యూటీ ఛైర్మన్ పీఎల్ హరనాథ్ పాల్గొన్నారు.



రాష్ట్ర గిరిజన సదస్సును జయప్రదం చేయండి

అఖిల భారత గిరిజన ఉద్యోగల సంఘం జిల్లా అధ్యక్షులు ఓలేసి రామలింగం

విశాఖసిటీ, న్యూస్‌లీడర్ : ఈనెల 25న నిర్వహించే రాష్ట్ర గిరిజన సదస్సు జయప్రదం చేయాలని అఖిల భారత గిరిజన ఉద్యోగల సం ఘం జిల్లా అధ్యక్షులు ఓలేసి రామ లింగం పిలుపునిచ్చారు.. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నారే తప్ప ఇంతవరకు అమలు కాలేదని అలాగే గిరిజన యూనివర్సిటీ మాత్రం భవనాలు లేవనే సాకుతో ప్రారంభిం చలేదని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యరా హిత్యం వల్ల నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వం బిల్లు పెట్టలేదని. గిరిజన యూనవర్సిటీ నిర్మాణానికి రూ.1500 కోట్లు ఖర్చువుతుందని నిపుణుల బృందం నివేదిక సమర్పిస్తే కేంద్ర ప్రభుత్వం కేవలం 10 కోట్లు మాత్ర మే కేటాయించి చేతులు దులుపుకుం దని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని కోరుతూ భారతదేశ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ 2017 డిసెంబర్ 2న ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేసిందని ఇది చూసిన మత్స్యకారులు తమను కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆందోళన చేస్తుంటే మీకు న్యాయం చేస్తామని రాష్ట్ర హెూంమంత్రి చిన్న రాజప్ప హామీ ఇచ్చి దీక్ష విరమిం పచేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఆదివాసీ హక్కుల, చట్టాలపై దాడి చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సింహచలం నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాబు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దామోధర్, ఎస్. బిట్టయ్య, పృద్వీరాజ్, కోటిబాబు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘ నాయకులు

సహోద్యోగుల నుంచి ప్రాణహాని ఉంది

ఛత్తీస్ ఘడ్ దళిత మహిళ ఆవేదన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ది లీ ప్ పింటో అనే వ్యక్తి నుంచి తనకు ప్రాణహాని ఉందని ఛత్తీస్ ఘడ్‌కు చెం దిన అనితా మెహ్రా అనే దళిత మహిళ పోలీ సుల సహాయాన్ని అర్థించింది. గతంలో తాను పనిచేసిన షోర్ టూ షోర్ సంస్థలో జనరల్ మేనేజర్‌గా పనిచేసిన పింటో తనను వేధిస్తున్నాడని వెల్లడించింది. పింటో సహా మళ్ళ శ్యాంసుందర్ గోపి కృష్ణ, రుత్తల నరేష్, రెడ్డి లక్ష్మీనరసిం హరాజు, వి. బాలశంకర్, ఊరికూటి వాసుదేవ, లాలం సురేష్ అనే వ్యక్తులతో కలిసి తరచూ తనని దుర్భాష లాడేవాడని, కులం పేరుతో దూషించేవాడని ఆమె అన్నారు. ఆఫీస్ పని ఉందని ఒకసారి తనను రాజమండ్రి తీసుకు వెళ్ళి, అక్కడ ఒక లాడ్జిలో తనను మానభంగం చేశాడని ఆరోపించింది. ఈ ఘనటను వీడియో తీశానని, విషయం బైటపెడితే వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తున్నాడని ఆమె వాపోయింది. ఆ తరువాత ఒకరోజు తన ఇంటికి వచ్చి తనపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడని కేకలు వేయడంతో పొరుగువారు వచ్చి కాపాడారని ఆమె తెలిపింది. సంస్థలో ఫిర్యాదు చేసినా తనకు న్యాయం జరగలేదని చెబుతున్న ఆమె చివరికి అచ్చుతాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. ఇప్పుడు దిలీప్ పింటో అతని అనుచరులు కేసు ఉపసంహరించుకోమని తనను వేధిస్తున్నారని, డబ్బులు, ఇస్తామని ఆశచూపుతున్నారని పేర్కొంది. కాగా పోలీసులు దిలీప్ పింటోను, శ్యాంసుందర్ గోపి కృష్ణను అరెస్టు చేసినట్లు వివరించింది. మిగిలిన వ్యక్తులు పరారీలో ఉన్నారని, వారినుంచి తనకు ప్రాణహాని ఉందని ఆమె చెబుతూ, ఈ విషయాన్ని ఎస్పీ రాహుల్ దేవ్ శర్మకు, డెప్యూటీ సూపరింటెండెంట్ వివేకానందకు తెలిపానని, వారు భరోసా ఇచ్చారని తెలిపింది.



భాష్యం విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల మేథాశక్తి అమోగంగా ఉందని బాష్యం విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని ఆంధ్రాయూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జి.నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో భాష్యం విద్యార్థుల ఫేర్‌వెల్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా సమన్వయంతో మెలుగుతూ పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలన్నారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాల పేరు ప్రతిష్టలు నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, బాష్యం సీఈఓ సత్యం, జెడ్ఈవో ఆంజనేయులు, ప్రిన్సిపల్ వేణుగోపాల్, శిల్ప, అధిక సంఖ్యలో విద్యార్థులు.



వీసీని సత్కరిస్తున్న భాష్యం సిబ్బంది

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

శు.సప్తమి రా. 2:30 వరకు
భరణి మ. 1:24 వరకు
వర్జ్యం రా. 12:58 నుండి 2:32 వరకు
దు.ము: ప.10-12 నుండి 11-04 వరకు
పు.దు.ము: మ. 2-45 నుండి 3-40 వరకు
రా.కా.: మ. 1-32 నుండి 3-05 వరకు

రైతుకు అవమానం

డబ్బుకోసమే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారట! ఆత్మహత్యలు చేసుకునే వారంతా రైతులు కాదట. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అర్థరహిత వ్యాఖ్యలు చేశారు. అన్నదాతలను అవహేళన చేయడం అన్యాయం. ఇది నోటి దురుసుతనం, తెంపరితనం. బ్యాంకులను దోచినవారు, ప్రజలను ముంచినవారు, డబ్బు సంచులు దేశ సరిహద్దులు దాటించారు. దర్జాగా విదేశాల్లో విహరిస్తున్నారు. రైతులంటే విజయమాల్యా, నీరవ్ మోడీ, విక్రమ్ కొఠారీలు కాదు. నేలతల్లిని నమ్ముకుని బువ్వ పెడుతున్న వారు. మోసం చేయడం తెలియని అమాయకులు. ప్రజలు పస్తులుండకుండా అందరికీ బువ్వ అందించాలనుకునే దేశభక్తులు. ఒకప్పుడు పత్తి ఉత్పత్తి చేసే రైతులలో మాత్రమే ఎక్కువగా ఆత్మహత్యలు చూశాం. ఇప్పుడు అన్ని వ్యాపార పంటలకూ వ్యాపించింది. పప్పులు, నూనెగింజలు, ఆహార ధాన్యాలు పండించే వారికి కూడా అంటుకున్నది. చివరకు కూరగాయలు, పండ్ల తోటల రైతులను కూడా వదిలిపెట్టలేదు. అసలు రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అర్థాంతరంగా తనువు చాలించడం పాలకులు ఇచ్చే ముష్టి డబ్బు కోసమేనా? నిజానికి ఆత్మహత్యలు చేసుకున్న అత్యధికులకు ప్రభుత్వం నుండి సాయం అందలేదు. తెలంగాణలో 2015లో 1400 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇవి పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. రాష్ట్రంలో సాగుభూమికి ఎక్కువగా వర్షాధారమే గతి. కోటి ఎకరాలకు నీరందిస్తామన్న పాలకుల మాట నీటి మూటగానే మారింది. ఈ మూడేండ్లలో అనావృష్టి అతివృష్టితో పంటలు పాడైనాయి. కరువు మండలాలను ప్రకటించడంలో పాలకులకు ప్రతిష్ట అడ్డమొచ్చింది. ధనిక రాష్ట్రంలో కరువు ప్రకటన నామోషీ అనుకున్నారు. అతివృష్టి వలన పంట నష్టపోయిన రైతుకు మోడీ బీమా పనిచేస్తుందనుకున్నారు. కానీ, అదీ అందలేదు. చీడ పీడలతో వరీ పత్తీ ఉత్పత్తి తగ్గింది. దోమకాటు వలన వేలాది ఎకరాల వరికి రైతులు చేజేతులా నిప్పు పెట్టిన దుస్థితి. తెల్లబంగారానికి గులాబీ పురుగు గండమొచ్చింది. దిగుబడి తగ్గింది. ఎన్ని మందులు కొట్టినా చావలేదు.. పూత, కాయ రాలింది. రైతుల ఆశలు అడుగంటాయి. కష్టానికి ఫలితం రాలేదు. అప్పులు మీద పడ్డాయి. పరువు బజారున పడుతుందని తనువు చాలిస్తున్నారు. సానుభూతితో సమస్య పరిష్కరించాల్సిన పాలకులు కనికరం లేకుండా మాట్లాడటం అన్నదాతలను అవమానించడమే. వ్యవసాయ సీజను మొదలు నుంచీ రైతు ఊబిలో కూరుకుపోవడానికి రంగం సిద్ధమౌతున్నది. కల్తీ విత్తనాలతో గల్తీ చేస్తారు. అంతకు ముందు ఏడాది అనుకున్న విధంగా పత్తి సాగువిస్తీర్ణం పెరగలేదు. తగ్గింది. వ్యాపారుల అంచనాలు తలకిందులయ్యాయి. విత్తనాలు మిగిలిపోయాయి. ఏడాది పాటు నిల్వ ఉన్న విత్తనాలు ఉపయోగించకూడదని శాస్త్రవేత్తలు తెలిపారు. వ్యాపారులు 22 లక్షల బీటీ పత్తి విత్తనాల ప్యాకెట్లను కోల్డ్ స్టోరేజీలలో నిల్వ పెట్టారు. పశువుల దాణా తయారీకి నిల్వ చేస్తున్నట్టు కోల్డ్ స్టోరేజీ యాజమానులకు చెప్పారు. నిజానికి రసాయన పదార్థాలుండటం వలన దాణాకు కూడా ఉపయోగపడదు. పాత పత్తి విత్తనాలను డీలర్లు ప్యాకింగ్ మార్చి అమ్ముకున్నారు. విత్తన చట్టం నిరుపయోగమైంది. యజమానులకు చుట్టంగా మారింది. పాలకులు పాపం చేశారు. రైతులకు నష్టం చేసి బదనాం చేయడం ముమ్మాటికీ బాధ్యతా రాహిత్యమే. విత్తనగండం నుండి బయటపడిన రైతు పంట చేతికి వచ్చినా ఉత్పత్తి ఖర్చులైనా రాని పరిస్థితి దాపురించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తి ఖర్చులపై 50శాతం అధికంగా ధర నిర్ణయిస్తామన్నారు. అదీ ఉత్తమాటగానే మిగిలింది. కనీస మద్దతు ధర కరువైంది. గిట్టుబాటు ధర చెల్లుబాటు కాలేదు. ఉత్పత్తి ఖర్చులను లోపభూయిష్టంగా నిర్ణయించడం వలన రైతులు నష్టపోతున్నారు. ధరలు నిర్ణయించేటప్పుడు పారిశ్రామిక ధరలు సాధారణ ధరలు ప్రజా పంపిణీ చేసే ధరలపై ప్రభావాన్ని అంచనా వేస్తున్నారు. అన్నదాతను దివాళా తీయించేందుకు వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారు. అందుకే కంది రైతులు రోడ్ల మీదికొచ్చి ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి. వ్యవసాయ రంగాన్ని దిగ్బంధనం చేస్తున్నారు. ఆత్మహత్యలు చేసుకునేది రైతులు కాదని కహానీలు అల్లుతున్నారు. విత్తన గండం, మార్కెట్ మాయను దాటి చివరకు అప్పుల సుడిగుండంలో రైతు చిక్కుకొని విలవిల్లాడుతున్నాడు. ఎల్ఓయూలతో కోట్లు చేతులు మారుతున్న కాలంలో అన్నదాతకు మాత్రం అప్పు పుట్టడం లేదు. 65శాతం మంది రైతులు ప్రయివేటు అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నారు. ఆస్థి తెగనమ్మినా అప్పులు తీరని దుస్థితి దాపురించింది. మూడులక్షల కోట్లకు పైగా మొండిబకాయిదారుల అప్పులు రద్దు చేసిన ప్రభుత్వం రైతుల అప్పులు ఎందుకు రద్దు చేయడం లేదు. ఈ ప్రభుత్వాలు రైతుల పక్షపాతం కాదని తేలిపోయింది. తెలంగాణలో రద్దు చేసిన ప్రభుత్వ అప్పు 34శాతమే. ఆత్మహత్యలు కూడా కౌలూ సన్న చిన్నకారు రైతులే ఎక్కువ.

తీర్పులు తెలుగులోనే ఉండాలి

అంతర్జాతీయ మాతృభాషా దినోత్స వాన్ని పురస్క రించుకొని ఫిబ్రవరి 18వ తేదీన విజయవాడ న్యాయ వాద సంఘంలో న్యాయస్థానాలలో తెలుగు కోసం ఉద్యమ సమాలోచన అన్న పేరుతో ఓ సదస్సు జరిగింది. తెలుగు భాషోద్యమ సమాఖ్య, బెజవాడ బార్ అసోసి యేషన్లు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చాయి. హైకోర్టు న్యాయమూర్తి ఎ.రామలింగే శ్వరరావు, నేనూ, బి.హనుమారెడ్డి న్యాయవాది ఈ సమావేశంలో పాల్గొన్నాం. అమ్మ నుడి మాసపత్రిక సంపాదకులు డాక్టర్ సామల రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది.న్యాయం కోసం కోర్టు తలుపులు తడుతున్న వ్యక్తు లకు భాష అవరోధంగా మారకూ డదు.ఇది ఒకరిద్దరు భాషాభిమాన న్యాయమూర్తులు చేయాల్సిన పనికాదు. అందరూ చేయాలి. భాష అమలు కోసం ఎన్నో చర్యలు అవసరం. నిఘంటు వ్యవస్థలు, అనువాద వ్యవస్థలు, సాఫ్ట్‌వేర్‌లు కావాలి. అన్నింటికన్నా ముఖ్యం రాజకీయ సంకల్పం. వ్యక్తిగత సంకల్పం కూడా. అప్పుడు భాష అవరోధం కాకుండా పోతుంది.

న్యాయస్థానాలలో తెలుగు వాడకం అన్న ప్రసక్తి వచ్చినప్పుడల్లా గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకం గుర్తుకొస్తుంది. ఆ నాటకంలోని ప్రధాన పాత్రధారి గిరీశం. గిరీశంకి అగ్నిహోత్రావధానులు ఆశ్ర యం ఇస్తాడు. దానికి కారణం, గిరీశానికి కాస్తో కూస్తో ఇంగ్లీషు రావడం. తన కోర్టు పత్రాలను చూసిపెట్టగలడన్న ఉద్దేశంతో గిరీశానికి అగ్నిహోత్రావధానులు ఆశ్రయం ఇస్తాడు. ఈ నాటకం వచ్చి వంద సంవత్సరాలు దాటినా పరిస్థితి మారలేదు. తెలుగు రాష్ట్రాలలోని న్యాయస్థానాలలో ఇంకా వాదప్రతివాదనలు ఇంగ్లీషులోనే జరుగుతున్నాయి. వాదప్రతివాదులు ముద్దాయిలు సాక్షులు పూర్తిగా ఇంగ్లీషు తెలిసిన న్యాయవాదులపై, న్యాయమూర్తులపైనే పూర్తిగా ఆధారపడాల్సి వస్తుంది. ఈ పరిస్థితి మారాలని కొన్ని ప్రయత్నాలు జరిగినా అనుకున్న ఫలితాలు రావడం లేదు.

దాదాపు ముప్ఫై అయిదు సంవత్సరాల క్రితం కరీంనగర్‌లో జూనియర్ న్యాయ వాదిగా నేను ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు ఓ సారి జరిగిన సంఘటన వివరిస్తాను. ఓ మధ్య వయస్కుడైన న్యాయవాది దగ్గర చాలా క్రిమినల్ కేసులు వుండేవి. అని ఆయన దగ్గరికి రావడానికి ఆయన చాలా ప్రయత్నాలు చేస్తుండేవాడని కూడా ప్రసిద్ధి. అది వేరే విషయం. ఆయన వాదనలు ఇంగ్లీషులో చేసేవాడు. ఆయనకు ఇంగ్లీష్ అంతంత మాత్రమే వచ్చు. పార్టీలను, వాళ్ల బంధువులను కోర్టులో వుంచి అతను గట్టిగా వాదనలు చేసేవాడు. ఓసారి చాలా తప్పులతో ఇంగ్లీషులో వాదనలు చేశాడు. అదీ పెద్ద గొంతుతో. విసుగెత్తిన మెజిస్ట్రేట్ విసుక్కున్నాడు. కాస్త మందలించాడు. తలాతోక లేకుండా వాదనలు చేయవద్దని సలహా ఇచ్చాడు. ఇంగ్లీషులో చెప్పకుండా తెలుగులో చెప్పాడు మెజిస్ట్రేట్. అప్పుడు ఆ న్యాయవాది కోర్టుకు ఇంగ్లీషులో ఇలా విన్నవించుకున్నాడు. సార్! నన్ను తిట్టినా పర్వాలేదు. ఏమైనా అనండి. కానీ ఇంగ్లీషులో అనం డి. తెలుగులో తిడితే మా పార్టీలకు అర్థమవుతుంది అప్పటి నుంచి ఆ మెజిస్ట్రేట్ ఇంగ్లీషులో మందలించడం మొదలుపెట్టాడు.

ఈ విషయాన్ని ఓసారి నిజామాబాద్‌లో నేను తెలుగు తీర్పులు చెప్పి న న్యాయవాదులకు వివరించాను. అప్పుడు ఓ న్యాయవాది ఇలా అన్నాడు. సార్! మేం ప్రతి కేసును గెలిచే అవకాశం లేదు. మేం చాలా మంచిగా వాదనలు చేసినప్పటికీ మేం కేసు ఓడిపోయే అవకాశం ఉంది. కనీసం మేం తెలుగులో వాదనలు చెప్పితే మేం చాలా మంచిగా వాదనలు చెప్పామని మా పార్టీలకు అర్థమవుతుంది కేసు గెలువకపోయినా మా శ్రమను వాళ్ళు అర్థం చేసుకుంటారు.

ఈ సంఘటన జరిగి 12 సంవత్సరాలు దాటినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. అదే పరిస్థితి కొనసాగుతున్నది. నేరం జరిగిన తరువాత బాధితుడు అతని మాతృభాష (తెలుగు)లో ప్రథమ సమాచారాన్ని అందజేస్తాడు. పోలీసులు ప్రథమ సమాచార నివేదికను




విడుదల చేసి దర్యాప్తు చేస్తారు. సాక్షులను విచారిస్తారు. వాళ్ళు తెలుగులో సాక్ష్యం చెబుతారు. అభియోగపత్రం దాఖలైన తర్వాత కేసు కోర్టుకు వస్తుంది. సాక్షులు తెలుగులో సాక్ష్యం చెబుతారు. వాళ్ళ క్రాస్ ఎగ్జామినేషన్ కూడా తెలుగులోనే జరుగుతుంది. దాదాపు విచారణ అంతా తెలుగులోనే జరుగుతుంది. విచిత్రంగా వాదనలు ఇంగ్లీష్‌లో కొనసాగుతాయి. తీర్పు కూడా ఇంగ్లీషులో వస్తుంది. ఇదీ పరిస్థితి.

ఈ పరిస్థితిని మారాలని అందరూ కోరుకుంటున్నారు. కానీ ఆచరణలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు. రెండు రాష్ట్రాలు కలిసి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పడింది. తెలుగును తన పేరులో పెట్టుకున్న పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలుగు వారి ఆత్మగౌరవం పేరుతో ఎన్టీరామారావు అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుకు కొత్త వైభవం వస్తుందని చాలామంది ఆశించారు. కానీ అనుకున్నవిధంగా తెలుగు అభివృద్ధి చెందలేదు. అకాడమీలను రద్దు చేశారు. తెలుగు విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారు. కానీ ఆ విశ్వవిద్యాలయం కూడా అవార్డులు ఇవ్వడం వరకే పరిమితం అయినట్టు కన్పిస్తుంది. ఇప్పుడు రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఇప్పుడైనా తెలుగుకు రెండు రాష్ట్రాలలో తగు స్థానం లభించాలని భాషాభిమానులు ఆశించడంలో తప్పు లేదు.

ఫిబ్రవరి 2017లో న్యాయశాఖకు సంబంధించిన పార్లమెంటరీ ప్యానెల్ కూడా హైకోర్టులో ప్రాంతీయ భాషల్లో, కార్యకలాపాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని భారత ప్రభుత్వానికి సూచించింది. ఈ విషయం మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు అనుమతులు అవసరం లేదు. కానీ సుప్రీంకోర్టు ఉత్తరం రాసి ప్రభుత్వం చేతులు దులిపేసుకుంది. హైకోర్టుల్లో కార్యకలాపాలు తెలుగులో జరుగకపోయినా వాదనలను తెలుగు వచ్చిన న్యాయ మూర్తుల ముందు చెప్పడానికి అనుమతిని ఇస్తే నష్టం లేదు. అదేవిధంగా భారత రాష్ట్రపతి కోవింద్ చెప్పినట్టు తీర్పు ప్రతులను ప్రాంతీయ భాషల్లో అందజేస్తే కొం త ఉపయుక్తంగా వుంటుంది.

బుద్ధుడు సందేశాలు



వివేకాన్ని నిర్లక్ష్యం చేస్తే జీవితం నాశనం

ఉపవాసాలు, వ్రతాలతో శరీరాన్ని శుష్కింపచేయడం వలన ప్రయోజనం లేదు. బుద్ధుని ధ్యానించు. ఆయన చెప్పే ధర్మాన్ని అనుష్ఠించు. సత్యాన్ని గ్రహించు. పుట్టుక, ముసలితనం, రోగాలు, మరణం అనే కఠిన శిలలు మనల్ని పరివేష్టించి ఉన్నాయి. అవి మనక దు:ఖాన్ని కలిగిస్తున్నాయి. సత్య ధర్మాన్ని అనుష్ఠించడం వల్లనే దు:ఖాలు దూరమవుతాయి. వివేకవంతులు శారీరక సుఖాలను తిరస్కరిస్తారు. కామమోహాలను అసహ్యించుకొంటారు. ఆధ్యాత్మిక జీవనాన్ని అన్వేషిస్తారు. ఆదరిస్తారు. చెట్టు మండిపోతున్నప్పుడు పిట్టలు దానిమీద వాలవు గదా! అలాగే కామోద్రేకంతో కాలిపోతున్న హృదయంలో సత్య ధర్మాలు ప్రవేశించలేవు. ఈ విషయం తెలియనివాడు ఎంత పండితుడైనా, రుషి అని ఇతరులు పొగడినా, అతడు అజ్ఞానంలో కూరుకొని పోయాడని గుర్తుంచుకో. ఈ ఎరుక ఉన్నవానికి నిజమైన వివేకం వర్తిస్తుంది. సుఖభోగాలు కోసం వెంపరలాడడంలో ఉన్న ప్రమాదం అతనికి అవగతమవుతుంది. వివేకాన్ని నిర్లక్ష్యం చేస్తు జీవితం నాశనమవుతుంది.

అన్ని మతాల బోధనలూ ఈ విషయాన్ని కేంద్ర బిందువుగా చేసుకోవాలి. ఎందుకంటే వివేకమే లేకపోతే తార్కిక శక్తే ఉండదు. ఈ సత్యం ఆశ్రమాలలో వసించే ఆధ్యాత్మిక సాధువులకు మాత్రమే గాదు. ఇది ప్రతి మనిషికీ, గృహస్థునికీ, పురోహితునికీ కూడా వర్తిస్తుంది. దీక్ష తీసుకొన్న సాధువుకీ, సంసారం చేసుకొనే సామాన్యునికీ మధ్య అంతరమేమీ లేదు. పాపకూపంలోకి పతనమయ్యే సాధువులూ ఉన్నారు. రుషుల స్థాయికి ఎదిగే సామాన్య సంసారులూ ఉన్నారు. సుఖభోగాలనుభవించాలనే ఆరాటమే అందరికీ పొంచి ఉన్న ప్రమాదం. అదే ఈ ప్రపంచాన్ని ముంచి వేస్తున్నది. ఇందులో మునిగిన వానికి మరి ముక్తి లేదు. వివేకమే తరుణోపాయం. దాన్ని నావగా చేసుకొని, విచారణను చుక్కానిగా చేసుకొంటే ఈ మత బోధలు చెబుతున్నాయి. ఇంద్రియాలను జయించని వాడు ఏదీ సాధించలేడు. మనం చేసిన పనుల ఫలితాన్ని అనుభవించ కుండా తప్పించుకోలేము గాబట్టి మంచి పనులు చేయడం అభ్యసిద్దాం. మన ఆలోచనలు, సంకల్పాలు, చెడుదారి పట్టకుండా జాగ్రత్త పడాలి. మనం ఏది నాటుతామో అదే పండు తుంది. వెలుగు నుంచి చీకటిలోకి, చీకటి నుంచి వెలుగులోకి ఎటు వెళ్ళాలన్నా మార్గాలున్నాయి. ముని మాపు చీకటి నుంచి గాఢమైన అంధకారంలోకి, వేకువ జాము వెలుతురు నుంచి, అతి తేజోమయమైన ప్రకాశంలోకి వెళ్లలడానికి కూడా దారులు న్నాయి.

దిన ఫలాలు

గురువారం -22-2-2018

మేషం: సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడతారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

వృషభం: ఆస్థి వివాదాలు పరిష్కారం కావడంతో లబ్ది పొందుతారు. నూతన మిత్రులు పరిచయమవుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

మిథునం: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. రుణ వత్తిడి నుంచి బయటపడతారు. కొత్త కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

కర్కాటకం: ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తిచేస్తారు. షేర్లు, భూ క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. కొత్త కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

సింహం: కుటుంబసభ్యులతో ఏర్పడిన విబేధాలను పరిష్కరించుకుంటారు. గృహనిర్మాణ విషయాలలో తొందరపాటు తగదు. దూరప్రాంతాల నుంచి అందిన ఓ వార్త సంతోషం.

కన్య: మిత్రులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు తగదు. భూవివాదాలు పరిష్కారం కావడంతో కొత్త ఒప్పందాలు కుదురుతాయి.

తుల: ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కీలక నిర్ణయాలలో తొందరపాటు తగదు. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

వృశ్చికం: భూవివాదాలు పరిష్కారం కావడంతో లబ్ది పొందుతారు. సోదరుల నుంచి శుభవార్తలు అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.సత్కారాలు లభిస్తాయి.

ధనస్సు: వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పాత బాకీలు వసూలవుతాయి. విలువైన వస్తువులను సేకరిస్తారు. ఆర్థికపరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

మకరం: బంధువులతో కలిసి సంతోషంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

కుంభం: చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. ప్రయా ణాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగావకాశాలు పొందుతారు.

మీనం: మిత్రుల నుంచి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి లాభసాటిగా సాగుతాయి.

అందం

అధిక రక్తపోటు ఉన్న స్త్రీలు లేదా పురుషులు ఎవరైనా సరే రోజూ పెరుగు తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశాన్ని గరిష్టంగా 30 శాతం వరకు తగ్గిం చుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. అమెరికన్ జర్నల్ ఆఫ్ హైపర్ టెన్షన్ అనే జర్నల్ లో ప్రచురి తమైన ఓ అధ్యయనం ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నది. దాని ప్రకారం కొందరు సైంటిస్టులు హైబీపీ ఉన్న 30-55 సంవత్సరాల వయస్సు కలిగిన 55వేల మంది మహిళలు, 40-75 సంవత్సరాల వయస్సు కలిగిన 18వేల మంది పురుషులపై పరిశోధన చేశారు. వీరికి వారం పాటు రోజూ 60 ఎంఎల్ మోతాదులో పెరుగు తినమని ఇచ్చారు. వారం ఆగాక వీరిపై మళ్లీ పరిశోధనలు చేశారు. దీంతో వారికి పలు ఆశ్చర్యకరమైన విషయాలు తెలిశాయి. మొత్తం స్త్రీ, పురుషుల్లో చాలా మందికి గుండె జబ్బులు వచ్చే అవకాశం 30 శాతం వరకు తగ్గినట్టు తెలిసింది. మరికొంత మందికి ఈ అవకాశం 20, 19, 16 శాతాల వరకు తగ్గినట్టు తెలిసింది. ఈ క్రమంలో హైబీపీ సమస్యతో బాధపడేవారు ఎవరైనా నిత్యం తమ ఆహారంలో పెరుగును భాగంగా చేసుకుంటే దాంతో గుండె జబ్బులు వచ్చే అవకాశం చాలా వరకు తగ్గుతుందని అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ సైంటిస్టు జస్టిన్ ఆర్.బ్యుండియా చెబుతున్నారు. పెరుగుతోపాటు ఫైబర్ అధికంగా ఉండే పండ్లు, కూరగాయాలు, తృణ ధాన్యాలను తీసుకుంటే గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చని అంటున్నారు.



రోజూ పెరుగు తింటే గుండె జబ్బులు దూరం..!

చరిత్రలో ఫిబ్రవరి 22



1556 : మొఘల్ సామ్రాజ్యపు రెండవ చక్రవర్తి హుమాయూన్ మరణం (జ.1508).

1732 : అమెరికాకు మొట్ట మొదటి అధ్యక్షుడు జార్జి వాషింగ్టన్ జననం (మ.1799).

1847 : స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని బ్రిటీషు ప్రభుత్వం ఉరితీసింది.

1939 : ప్రముఖ బాల సాహిత్య రచయిత కలువకొలను సదానంద జననం.

2009 : ప్రముఖ తెలుగు రంగస్థల మరియు సినిమా నటుడు మరియు రచయిత మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి మరణం (జ.1914).

1958 : ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరణం (జ.1888).

1997 : బుర్రకథ పితామహుడు షేక్ నాజర్ మరణం (జ.1920).

1866 : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు దేశభక్త కొండా వెంకటప్పయ్య జననం (మ.1949). కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్త బిరుదాంకితుడు. ఆయన గాంధీజీ ఉపసేనానుల తొలి జట్టుకు చెందినవాడు. సహాయ నిరాకరణోద్యమం రోజులలో బీహార్?కు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, తమిళనాడుకు రాజాజీ ఎలాంటివారో ఆంధ్రదేశానికి కొండా వెంకటప్పయ్య అలాంటివాడు.

1866 సంవత్సరంలో ఫిబ్రవరి 22 వ తేదీన పాత గుంటూరులో కొండా వెంకటప్పయ్య జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టాపొంది బందరులో న్యాయవాద వృత్తిని చేపట్టాడు. వెంకటప్పయ్యకు మొదటి నుండి పౌరవ్యవహారాలలో ఎక్కువ ఆసక్తి ఉండటం వలన, అవే పనులు చేయడానికి ఎక్కువ ఉత్సాహపడేవాడు. దేశభక్తి, ప్రజాసేవాతత్పరత కలిగిన వెంకటప్పయ్య చదువుకునే రోజుల్లోనే పిల్లలకు పాఠాలు చెప్పగా వచ్చే ఏడురూపాయిలు తన తోటి విద్యార్థికి సహాయంగా ఇచ్చేవాడు. ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్యవంతం చేయడానికి అనేక రంగాలలో కృషి జరుగుతున్న రోజులలో వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణ రావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగించాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

ఓమ్ ॥ అపార కారుణ్యాదార్య వాత్సల్య సౌశీల్య స్వామిత్వ సౌలభ్యాద్యనన్తకళ్యాణ గుణ మహోదధి యై, కలియుగప్రత్యక్ష దైవమై కామితార్థ ప్రదుడై శ్రీవేంకటాద్రి (తిరుమల) యందు ఆనంద నిలయమున పరమానంద ప్రదాతయై అర్చావతారమున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానములో ప్రతినిత్యము కవాటోద్ఘాట నాదికవాట బంధపర్యన్తము అనగా ఆలయము తలుపులు తెరచినది మొదలు తలుపులు మూయువరకు గల కాలములో జరుగు కార్యక్రమ వివరణము. అందరు పదం యధడండదం

సుప్రభాతము

బ్రాహ్మముహూర్తమునకు (56 మడియలకు) ముందుగానే, ప్రబోధవాద్యములను వాదకులు మధురముగాను, మృదులముగాను శ్రీవారి దేవస్థానములో మ్రోగించుచుండ అర్చకస్వాములు, జియ్యం గార్లు, ఏకాంగులు, ఆచార్య పురుషులు శ్రీ వైష్ణవస్వాములు, వేద వేత్తలు, భాగవతోత్తములు, భక్తులు, అధి కారులు, పరిజనములు, పరివారములు మొదలగు వారు తమ తమ విధ్యుక్తధర్మముల నాచరించి పవిత్ర గాత్రులై స్వరూపధారులై శ్రీ స్వామివారి దేవాలయ మహాద్వారము నుంచి భగవద్ధ్యానము చేయుచు గోవిందనామ సంకీర్తనముచే యుచూ ధ్వజప్రదక్షిణ పార్శ్వము నుంచి ఆనందనిలయ విమాన ప్రదక్షిణముగా శ్రీస్వామివారి సువర్ణ ద్వారమున గల ద్వారపాలకుల పురోభాగమునకు క్రమముగా చేరెదరు. అర్చకస్వాములు శ్రీవారి సువర్ల ద్వారములోని బంగారు తలుపులకు గల అంతర్బంధమును (లోపలిగడియను) మంత్ర పూర్వకముగా యంత్రికతో (కుంచె కోలతో) తొలగించెదరు. ఆ తలుపులకు బయట అధి కారులచే బంధింపబడియున్న రెండు తాళములయందుగల సీళ్ళను తొలగించి తాళములను తీసి వంశ పరంపరా ప్రాప్తమగు శ్రీవారి కైంకర్యముగల యాదవుడు (గొల్ల) తలుపులను తెరుచును. వెంటనే అర్చకస్వాములు మహర్షకుల తిలకుడగు విశ్వామిత్ర మహాముని త్రేతాయుగమునందు శ్రీ స్వామివారిని గూర్చి యొనరించిన "కౌసల్యా సుప్రజా రామ! పూర్వా సంధ్యా ప్రవర్తతే, ఉత్తిష్ఠ నరశార్దూల! కర్తవ్యం దైవ మాహ్నికం'? అను సుప్రభాత గీతమును ప్రారంభించి

శ్రీ స్వామివారి నిత్యారాధన కార్యక్రమం



శ్రీవారి సుప్రభాత మును పఠించుచు, జియ్యంగార్లతోను ఏకాంగులతోను యాదవుని (గొల్ల) తోను ఆలయమందు ప్రవేశించెదరు. ఇచ్చట సువర్ణ ద్వారమునందుగల భక్తులందరు, ఆ సుప్రభాతమునుపఠించుచుండ శ్రీవారి సుప్రభాతమును ఉచ్చస్వరముతో నతిమధురముగా శ్రీస్వామి వారు నిదురనుండి లేచునట్లు పఠించి క్రమముగా శ్రీ వేంకటేశస్తోత్రమును, శ్రీవేంకటేశ ప్రపత్తిని, శ్రీ వేంకటేశ మంగళాశాసనమును పఠించుచుందురు. ఆలయ మునందు ప్రవేశించిన అర్చకస్వాములు అన్తర్ద్వారమునందు తమచే బంధింపబడిన తలుపుల' తాళమును తీసి తలుపులు తెరచెదరు. క్రమ ముగా శ్రీవారి సన్నిధానమునకు చేరి అచ్చట శ్రీవారి పాదాబ్జముల నాశ్రయించి నమస్కరించి ధ్యానించి, సాత్విక త్యాగ మొనరించి, ఆజ్ఞగైకొని, శయనమునందు నిదురించుచున్న శ్రీభోగ శ్రీనివాసస్వామి వారి సన్నిధానమునకు వచ్చి, కరతలధ్వానములు చేసి ప్రణవ పూర్వకముగాను, మంత్రపూర్వకముగాను శ్రీవారిని నిదురనుండి మేల్కొలిపి శ్రీవారి సన్నిధానమున వారి స్వస్థానమందు వేంచేపుచేయుదురు. జియ్యంగార్లు, ఏకాంగులు సన్నిధికివచ్చి, దీపోద్దీపనము గర్భాలయ సంమార్జనము మొదలగు క్రియలను నిర్వర్తించెదరు. తరువాత పరి చారకులు యవనిక (తెర)ను వేయగా అర్చకుడు శ్రీస్వామివారికి వెన్న, పాలు, పంచదార నివేదనము చేయును. కర్పూరైలాలవంగ జాజీక్రముకాది చూర్ణముతో కూడిన సుగంధి ముఖవాసమును (తాంబూలమును) సమర్పించి నీరాజనమును చేయును. అర్చకుడు తాను తీర్థస్వీకారము చేసి శఠారి తీసుకొని అచ్చటి వారలకు కూడా తీర్థము శఠారి సాయించును. సువర్ణ ద్వారము ముందుగల భక్తులు చేయుమంగళాశాసనము పూర్తికాగానే సువర్ణద్వారము తలుపులు తెరువబడును. అప్పుడు శ్రీస్వామివారికి కర్పూరహారతి చేయబడును. సువర్ణద్వారము నందుండి మంగళాశాసనముచేయు భక్తులందరు అతి ఆతురతతో క్రమక్రమముగా శ్రీవారి సన్నిధానమునకు వచ్చెదరు.

విశ్వరూప దర్శనము

ఈ విశ్వరూప దర్శనమునందు రాత్రి పూజాస్తమున ఆలయము తలుపులు మూయగానే బ్రహ్మాది దేవతలు వచ్చి శ్రీస్వామివారికి ప్రణమిల్లి, ప్రార్థించి, ధ్యానించి, అర్చించి, తీర్థస్వీకారము చేసి పరమ పవిత్రులై సంతుష్టాంతరంగులై వెళ్ళెదరు. గాన, బ్రహ్మాది దేవతలు తీర్థ స్వీకారము చేయగా మిగిలిన శ్రీవారి తీర్థము బ్రహ్మతీర్థమను పేరుతో శ్రీ జియ్యంగార్లకు ఆచార్యపురుషులకు శ్రీ వైష్ణవ గోష్ఠికి భక్తులకు క్రమముగా వినియోగము చేయబడును. ఇందులకై విశ్వరూప సేవా పరాయణులగు భక్తాగ్రేసరులు అతి కౌతుకముతో కని పెట్టుకునియుందురు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
గురువారం 22-2-2018



శ్రీ పైడిమాంబ అమ్మవారి హుండీ లెక్కింపు

ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 67 వార్డు బుచ్చిరాజుపాలెం మెయిన్‌రోడ్‌లో గల శ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ అనంతరం అమ్మవారి హుండీ లెక్కించారు. మొత్తము రూ. 1,43263, హుండీ ద్వారా 1,05,871 విరాళంలు ద్వారా 10617, టికెట్స్ ద్వారా 26715, కొబ్బరి చెక్క చీరలు ద్వారా 16209,లు వెరసి రూ. 1,59,403 ఆదాయం వచ్చిందని ఈవో బంగారు ప్రసాద్ తెలిపారు.

అగ్రి బాధితుల దీక్షకు కొణతాల మద్దతు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితుల జీవితాలు రోడ్డున పడితే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక నెహ్రూచౌక్‌జంక్షన్‌లో అగ్రిగోల్డ్ బాధితుల మూడో రోజు నిరాహారదీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సిన బకాయిలు కంటే అగ్రిగోల్డ్ ఆస్తులు ఎక్కువగా ఉన్నాయని వీటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికే 126 మంది అగ్రిగోల్డ్ బాధితులు చనిపోయారని ఇటువంటి సంఘటనలు పునరావృతం



దీక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

కాకుండా తక్షణం ప్రభుత్వం బాధితులను ఆదుకునే చర్యలను చేపట్టాలని ఆయన కోరారు. దేశంలో కాని, రాష్ట్రంలో కాని ఇటువంటి స్కీములు వెలసినప్పుడు ముందుగానే ప్రభుత్వాలు కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో సత్యం కంప్యూటర్స్ కంపెనీ ఇటువంటి పరిస్థితే వస్తే ఆ కంపెనీని ప్రభుత్వం రాజ్యాంగంలో ఉన్న వెసులుబాటు ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఉద్యోగులను రోడ్డున పడకుండా ఆదుకున్నారని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. ఈ దీక్షలకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఐ.ఆర్.గంగాధర్, కోరుబిల్లి పరి తదితరులు మద్దతు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం, కోరుబిల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ గృహాలకు 20 వేల దరఖాస్తులు: ఎమ్మెల్యే

గాజువాక : న్యూస్ లీడర్
విశాఖ అర్బన్ జిల్లాకు ఎన్‌టిఆర్ గృహకల్ప పథకం ద్వారా కొద్దిపాటి గృహాలనే మంజూరు చేసారని గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు నేడు అమరావతిలో జరిగిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేతో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణతో ఏర్పాటైన సమావేశంలో అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. నేడు అమరావతిలో ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొన్న ఆయన గాజువాక నియోజక వర్గంలో సుమారు 20 వేలమంది సొంత గృహాలు లేకుండా ఉన్నారని తెలిపారు. 20 వేల ధరఖాస్తులు తమకు అందాయని మంత్రికి తెలిపారు. ఇప్పటికే మంగల పాలెంలో 320 రెండు పడకల గ్రూప్ హౌస్‌ల నిర్మాణాలు ప్రారంభమైయ్యాయని తెలిపారు. దీనిపై స్పందించిన రాష్ట్ర మంత్రి నారాయణ గాజువాక నియోజక వర్గంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని తెలిపారని ఎమ్మెల్యే పల్లా



అమరావతిలో చర్చిస్తున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు

తెలిపారు. విశాఖ స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో స్థలాలకు డిమెండ్ పెరిగిందని తెలిపారు. త్వరలో నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి త్వరితగతిన ఎన్‌టిఆర్ గృహకల్ప గృహాల నిర్మాణాలు జరిగేలా చూడనున్నట్లు , అందరికీ న్యాయం జరిగేలా తాను కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే పల్లా తెలిపారు. ఈ సమావేశంలో అర్బన్ జిల్లా ఎమ్మెల్యేలు గణబాబు, బండారు సత్యన్నారాయణ మూర్తి, విష్ణుకుమార్ రాజు, పీలా గోవింద్ గృహనిర్మాణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన స్వచ్ఛతాహై సేవా టీం పర్యటన



గాజువాక : న్యూస్ లీడర్
స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛతేహై సేవా టీం జోన్-5 పరిధిలో ఉన్న పలు ప్రాంతాల్లో పర్యటించారు. రెండు రోజుల పర్యటన ముగియడంతో నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు వారు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో ప్రధానంగా జనసందారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పర్యటించిన టీం పరిశరాలు పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం ప్రతినిధి విశ్వేశ్వరరావు పలు ప్రాంతాల్లో ప్రజలతో సమావేశమై పారిశుధ్య నిర్వహణపై జీవియంసి అధికారులు తీసుకొంటున్న చర్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కణితి మార్కెట్ కూడలిలో పర్యటించిన ప్రతినిదులు రోడ్డు ప్రక్క చిరువ్యాపారులను వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. త్రాగునీటి సరఫరా విదానంపై నీటి శుద్ధి ప్లాంట్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోన్-5 కమీషనర్ చక్రధర్ రావు, ఎయంహెచ్ఓ డా॥ జయరాం, ఏసిపి, జీవియంసి పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

నీటిని తరలిస్తే తాట తీస్తాం

పనులను అడ్డుకున్న తుమ్మపాల గ్రామ రైతులు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
శారదా నది నీటిని వ్యవసాయానికే వినియోగిస్తాం... ఇక్కడి నీటిని ఎక్కడికైనా తరలిస్తే సహించం... అవసరమైతే ఉద్యమిస్తాం..అంటూ తుమ్మపాల రైతులు ఇరిగేషన్ ఇంజనీర్లపై విరుచుకుపడ్డారు. ఇరిగేషన్ శాఖ తుమ్మపాలకు సమీపంలోని శారదానది వద్ద బావులు తవ్వే పనులను బుధవారం ప్రారంభించింది. ప్రొక్లెయినర్లతో పనులు చేయనున్నారని తెలుసుకున్న వెంటనే రైతులు అక్కడకు చేరుకుని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారదానది నీటిని నరసింహసాగర్ ప్రాజెక్టుకు తరలించాలని చూస్తున్నారని, కానీ దానిని తాము అంగీకరించేది లేదని చెప్పారు. ఇక్కడున్న నీరు తమ వ్యవసాయ, తాగునీటి అవసరాలకే సరిగా సరిపోవడం లేదని, ఇంకా ఇక్కడ నుంచి నీటిని తరలించుకుపోతే ఎలా కుదురుతుందని ప్రశ్నించారు.అనంతరం అధికారులు పనులు నిలిపివేశారు. దీనిపై ఆర్& బి డీఈ దుర్గా ప్రసాద్‌ను



పనులను అడ్డుకున్న రైతులు

వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాగునీరు సరఫరా ప్రాజెక్టు ల నేపథ్యంలో తుమ్మపాల మేజరు పంచాయతీ కావడంతో ఆ గ్రామానికి సంపతిపురం నరసింహసాగర్ ప్రాజెక్టు నుంచే కాకుండా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు గాను ఇక్కడ అవసరమైనవన్నీ బావులు తవ్వేందుకు ప్రభుత్వం బావులు తవ్వాలని ఆదేశించిందన్నారు.దీనిని స్థానికులు అడ్డుకోవడంతో పనులను ఆపేశామని దీనిపై గ్రామస్తులకు పూర్తిగా అవగాహన కల్పించి ఆ గ్రామానికే పూర్తిస్థాయిలో తాగునీరందించేందుకు కృషి చేస్తామన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్నాథరావు నాయుడు (జగన్) జన్మదిన వేడుకలు స్థానిక మెయిన్ రోడ్డులో గల కేవీఆర్ ప్లాజ్‌లో బుధవారం జరిగింది. జీవీఎంసీ గవరపాలెం చినహైస్కూల్‌కు చెందిన విద్యార్థులకు నోటు పుస్తకాలను జగన్ చేతుల మీదుగా అందజేశారు. జన్మదినం సందర్భంగా అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి జగన్‌ను పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా అనవసర ఆర్భాటాలకు పోకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని అభిమానులకు పిలుపునిచ్చారు. మాజీ కౌన్సిలర్లు హసీంబాయ్, తొత్తర అప్పారావు, బొడ్డేడ జగన్, బుద్ద రాజారావు, విల్లూరి బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్‌గా అనకాపల్లి పట్టణంలో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహించి పట్టణ ప్రజల మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ నాయీ బ్రాహ్మణసంఘం సభ్యులు, అనకాపల్లి గూడ్స్ షెడ్ రైల్వే కళాసీలు సంఘం సభ్యులు, శ్రీ విజయ కనకదుర్గ ఆటోస్టాండ్ సభ్యులు, విశాఖజిల్లా రూరల్ వాయిద్య కళాకారుల సభ్యులు, ప్రముఖ కంటి వైద్యనిపుణులు గుప్తా, ప్రముఖ సర్జన్ సురేష్, మళ్ల అచ్చియ్యనాయుడు, యల్లపు సూరిఅప్పారావు, కొణతాల రమణ, కొణతాల రాము, ఎంఎస్ఎన్ అప్పారావు, కొణతాల ప్రసాద్, కొణతాల పూర్ణచంద్రరావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కెఎస్‌వి సత్యనారాయణ, కాండ్రేగుల దుర్గా ప్రసాద్, మళ్ల ప్రసాద్, పెద్దసంఖ్యలో జగన్ అభిమానులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్

గవరపాలెంలో చోరీ

మూడున్నర కేజీలు వెండి, రెండు లక్షల నగదు పది తులాల బంగారం అపహరణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
గవరపాలెం జగన్నాథ థియేటర్ రోడ్డులో గల పెతకంశెట్టి శివ వెంకట సత్యనారాయణ (ఎల్ఐసీ రిటైర్డు డెవలప్‌మెంట్ ఆఫీసర్) ఇంట్లో మంగళవారం రాత్రి దొంగలు పడి మూడున్నర కేజీల వెండి, రెండు లక్షల నగదు, పది తులాల బంగారం ఆభరణాలను అపహరించుకుపోయినట్లుగా పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పట్టణ సీఐ మురళీరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే... పెతకంశెట్టి శివ వెంకట సత్యనారాయణ ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా గతంలో విధులు నిర్వహించేవారు. ఆదివారం రాత్రి తన అన్నయ్య కుమారుడు వద్దకు హైదరాబాద్ బయలుదేరి వెళ్లి బుధవారం ఉదయం వచ్చేసరికి దొంగతనం జరిగినట్లుగా గుర్తించి బాధితుడు పెతకంశెట్టి శివ వెంకట సత్యనారాయణ ఫిర్యాదు చేసినట్లు సీఐ



దొంగతనం జరిగిన గదిని పరిశీలిస్తున్న క్రైం డీఎస్పీ ఎలియా సాగర్, క్లూస్ టీం

తెలిపారు. విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి క్రైం డీఎస్పీ ఎలియాసాగర్, పట్టణ సీఐ మురళీరావు, ఎస్ఐలు సూర్యప్రకాష్, వెంకటేశ్వరరావు, క్లూస్‌టీం బృందం వెళ్లి తనిఖీలు చేపట్టి వేలిముద్రలు సేకరించే పనిలో ఉన్నారు.

అవకాశం ఇవ్వండి.. మీ రుణం తీర్చుకుంటా..

పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అదీప్‌రాజ్

సింహాచలం, న్యూస్‌లీడర్:
వచ్చే ఎన్నికలతో, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన, వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని పెందుర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అదీప్ రాజ్ అన్నారు. ఆయన జన్మదిన వేడుకలను పార్టీని యోజక వర్గాలలో, కార్యకర్తల, నాయకుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు వార్డులలో కేకక ట్ చేసి, పేదలకు చీరలు, పళ్ళు పంపిణీ చేసారు. అ నంతరం ఆయన మాట్లడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడక ముందు ఈ నియోజక వర్గానికి సంబంధించి దేవస్థానం భూ సమస్య 6 నెలల్లో పరిష్కరిస్తామని 4 ఏళ్ళు గడుస్తున్నా కాలయాపన చేసిందని, ఒక్క ఫైల్ కదలడం లేదని ఆరోపించారు. పేదప్రజలు ఇల్లు నిర్మించుకుందామంటే, దేవస్థానం వారు దాడులు జరిపి భయభ్రాంతకు



గురిచేస్తున్నారన్నారు. ఇది ఇక్కడి నాయకుల లోపమేనని ఎద్దేవా చెసారు. కేవలం టీడీపీ నాయకులు రియల్ ఎస్టేట్ చేసుకుంటూ వుంటే దేవస్థానం సహకరిస్తోందని అదీప్ అన్నారు. తక్షణమే ఈ భూసమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మట్టపల్లి చలమయ్యకు ఘన నివాళులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
ప్రముఖ సంఘ సేవకులు, విశాఖ అన్నదాత మట్టపల్లి చలమయ్య ప్రధమ వర్థంతి సందర్భంగాశ్రీ స్వామివివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసింది. మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, మట్టపల్లి చలమయ్య కుమారుడు మట్టపల్లి హనుమంతరావు, గీతా ప్రచార సమితి అధ్యక్షుడు యెందూరి కృష్ణమూర్తి, ఎంవి రాజశేఖర్ తదితరులు మట్టపల్లి చలమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చలమయ్య సేవలు అజరామం అని ద్రోణంరాజు శ్రీనివాస్ కొనియాడారు. ఎంతోమంది పేదల ఆకలి తీర్చి విశాఖ అన్నదాతగా ఖ్యాతి గడించారని గుర్తుచేశారు. మట్టపల్లి చలమయ్య కాస్య విగ్రహాన్ని ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు కోరారు. కార్యక్రమంలో చింతపల్లి పోతరాజు, సూరాడ అప్పారావు, డీఎస్ అగర్వాల్, ఎంఎస్ పాత్రుడు, రవీంద్రభరత్, బండారు గజపతిస్వామి, గంధపు కోదండం, దౌలపల్లి ఎల్లాజీ, దూడ రాజు, అప్పలకొండ, వాసుపల్లి ఉమాదేవి పాల్గొన్నారు.

సంత వర్తకులకు న్యాయం చేస్తా: ఎమ్మెల్యే



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
శతాబ్దాల కాలంగా గోపాలపట్నంలో బుధవారం సంత కొనసాగుతుంది. ఈ సంతలో వ్యాపారాలు చేసుకునే చిరు వర్తకులు వారం వారం ఏపై చొప్పున ఆశీలు కూడా కడుతున్నారు. వందేళ్లకు పైగా ఈ సంతకు చరిత్ర ఉంది. అలాంటి చరిత్ర కలిగిన సంత సింహాచలం దేవస్థానం భూ భాగంలో ఉండడంతో ఇప్పుడు అధికారులు శతాబ్దాలుగా బ్రతుకుతున్నా వీరిని వీదిపాలు చేసేందుకు సిద్ధమయ్యారు. రెండువారాలోల సంత స్థలం కాళీ చేయాలని బుధవారం సంత దేవస్థానం స్థలంలో పెట్టకూడదని హుకుం జారీ చేశారు. ఇంత కాలం ఆశీలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. ఇంత కాలం ఈ సంతలోనే కాయగూరలు, ఆకు కూరలు, ఇతరత్రా చిరు వర్తకం చేసే వ్యాపారులు లబోదిబోమంటూ ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు ఇంటికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ మా బాధలు అర్థం చేసుకున్నానని దేవస్థానం ఈవోతో మాట్లాడి మీ అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో సంత వర్తకులు గణబాబుకు జేజేలు పలికారు. దేవస్థానం భూమి చుట్టూ నిర్మిస్తున్న ప్రహారీలో మూడు మార్గాలు సంత వ్యాపారులకు ఏర్పాటు చేసే విధంగా ఈవోతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. దేవస్థానం భూమిని రక్షించే బాధ్యత ఆ అధికారులపై ఉందని అందుకే ఆ స్థలానికి కట్టుభద్రతలు చేపడుతున్నారన్నారు. సంత వందేళ్లకుపైనే ఉందన్న సంగతి ఇక్కడ పుటష్టన నాకు తెలసన్నారు. మీకు న్యాయం చేసేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది చిరు వర్తకులు పాల్గొన్నారు. ఏదో గందరగోళం జరగబోతుందన్న సమాచారంతో గోపాలపట్నం పోలీసులు సంత స్థలానికి చేరుకుని ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎమ్మెల్యే ఇంటి వరకు బందోబస్తు చేశారు. ఎస్సై శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు. వందేళ్లుగా కుటుంబాలతో ఈ సంతపైన జీవనాధారం సాగిస్తున్నా మాపై దేవస్థాన గ్రహణం పట్టుకుందంటూ విలపిస్తున్నారు.

ఎస్‌సీడీఎస్ ద్వారా రుణం మంజూరు చేయాలి



మాట్లాడుతున్న రైతు నాయకులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
అనకాపల్లి వీవీ రమణ సహకార చక్కెర కర్మాగారానికి నిధులు మంజూరు చేయాలని అనకాపల్లి సహకార రైతు ఐక్య వేదిక, ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం సంయుక్తంగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రికి వినతిపత్రం అందించారు. స్థానిక కార్మిక, కర్షక నిలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెరకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు, సహకార రైతు ఐక్యవేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు మాట్లాడుతూ తుమ్మపాల చక్కెర కర్మాగారంపై ఆధారపడి వేలాది మంది రైతు కుటుంబాలు ఉన్నాయని, వందలాది మంది కార్మికులు ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. అటువంటి కర్మాగారం మూడు సీజన్లుగా మూత పడి ఉండడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వీవీ రమణ సహకార చక్కెర కర్మాగారం మనుగడ, ఈ ప్రాంత రైతుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని కర్మాగారం గానుగాట చేయుటకు అవసరమైన పెట్టుబడిని ఈ ఏడాది మార్చి ఆరవ తేదీన ప్రవేశపెట్టబోయే 2018 - 19 వార్షిక రైతు బడ్జెట్లో నిధులు కేటాయించడానికి పరిశీలన చేయాలని, మీ పరిశీలనలో అవకాశంలేని ఎడల రెండవ మార్గంగా 2017లో అక్టోబరు ఆరవ తేదీన విడుదల చేసిన జీవో నంబరు 299 ప్రకారం ఈ కర్మాగారం గానుగాటకు అవసరమైన పెట్టుబడిని రుణం రూపంలో ప్రభుత్వం మంజూరు చేయాలని, లేకపోతే ఈ నెల రెండవ తేదీన విడుదల చేసిన జీవో నంబరు 24లో వీవీ రమణ చక్కెర కర్మాగారాన్ని కూడా చేర్పించి నేషనల్ కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎస్‌సీడీఎస్) ద్వారా రుణం మంజూరు చేయాలని ఆర్థిక మంత్రిని కోరామని వారు ఆ సమావేశంలో తెలిపారు. సమావేశంలో కోరిబిల్లి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ల ఆధునీకరణ



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
గోపాలపట్నం రైతు బజారును రాష్ట్ర మార్కెటింగ్‌శాఖా కమిషనర్ శామియల్ ఆనంద్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 4 జిల్లాల్లో ఉన్న రైతు బజార్లను సందర్శించి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. గోపాలపట్నం రైతు బజారుకు కొత్తగా 25 స్టాల్స్ కాళీ స్థలంలో పార్కు, వినియోగదారులకు నూతనంగా పార్కింగ్ రైతు బజారు ఆధునీకరణ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధ చేయమని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమావేశంలో నాలుగు జిల్లాల మార్కెటింగ్ శాఖాధికారులు ఆర్జేడి శ్రీనివాసరావు, డిడి సుధాకర్, కార్యదర్శి ఎస్టీ నాయుడు, ఎస్టేటు అధికారి వరహాలు, చైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 39 వార్డు సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణపనులకు శంకుస్థాపన కార్యక్రమం అంబేద్కర్‌నగర్, మహతనగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం జరిగింది. జీవీఎంసీ సుమారు నిధులు రూ .31 లక్షలతో ఏఈ చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. ఈ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి మహిళా అధ్యక్షురాలు పద్మజ, నగర తెలుగు యువత కార్యదర్శి ససపల వరప్రసాద్, హరినారాయణ, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక యుగంలో బాల్య వివాహాలు ఒక సవాల్

విమ్స్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ, డాక్టర్ ధవళ భాస్కరరావు

మధురవాడ, న్యూస్‌లీడర్:
ఎంతో సాంకేతికంగా, ప్రపంచ దేశాలు సైతం ఊహించనంత విధంగా మార్పుచెందుతూ స్మార్ట్‌సిటీగా రూపాంతరం చెందుతున్న విశాఖనగరంలో బాల్యవివాహాలు సంఖ్య పెరుగుతుండడం బాలల భవిష్యత్‌కే ఓ పెద్ద సవాల్ అని విమ్స్ ఆసుపత్రి ఆర్ఎండీ డాక్టర్ ధవళ భాస్కరరావు అన్నారు. బుధవారం మధురవాడ, చంద్రపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జోన్-1 కమిటీ అధ్యక్షుడు బొడ్డేపల్లి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ విద్యాసంవత్సరం పదవతరగతి విద్యార్థినుల కోసం 'బాల్య వివాహాలు వద్దు - ఉన్నత చదువులే ముద్దు' పేరిట వైద్యులు, మానసిక నిపుణులు, వ్యక్తిత్వ వికాస నిపుణులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథులుగా డాక్టర్ ధవళ భాస్కరరావు, పిల్లల మానసిక తత్వవేత్త కె. జగదీశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సిఆర్‌పిఎఫ్, రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాంలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధవళ భాస్కరరావు




మాట్లాడుతూ ఈ బాల్యవివాహాలు జరగానికి, బాల్యవివాహాల చట్టంపై అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యతలను సాకుగా చూపించి ముక్కు పచ్చలారని వారిని ముతైదువులుగా మార్చి అతితక్కువ వయస్సులోనే ఎవరూ ఊహించని వ్యాధులకు గురవుతున్నారని, ఈ వ్యాధులు రక్తహీనతతో పాటు, కొన్ని సందర్భాలలో దీర్ఘ కాలిక వ్యాధులుగా మారిపోయి, వారు శారీరక, మానసిక, మార్పుల్లో తమ పిల్లలను ఈ బాల్య వివాహాల బలిపీఠంపై నిలబెట్టి, అభంశుభం తెలియని బాలలను అగ్ని కీలల్లోకి నెట్టివేయబడుతున్నట్టు భావించాలని అన్నారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



అనకాపల్లి, న్యూస్‌లీడర్:
స్థానిక డీఏవీ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. మాతృభాషా ప్రాధాన్యాన్ని, ప్రపంచ భాషల విశేషాలను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు జి.హరి బుధవారం తెలిపారు. మాతృభాషని గౌరవించిన కృష్ణదేవరాయల రూపకాన్ని విద్యార్థులు మనోరంజకంగా ప్రదర్శించారు. మా తెలుగు తల్లికి తెలుగు భాష తీయదనం అనే పాటలకు చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థినీ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు జి.హరి అభినందించారు.

విద్యుద్ఘాతానికి గురై భవన కార్మికుడు మృతి



మల్కాపురం, న్యూస్‌లీడర్: మల్కాపురం 48 వార్డు అశోక్ నగర్‌నికి చెందిన దాడి కృష్ణ మంగళవారం రోజు మాదిరిగా జవహర్ నగర్‌లో కొత్త నిర్మాణం జరుగుతున్న భవనంలో తాపీ మేస్త్రి దగ్గర కార్మికుడుగా పనిస్తున్నాడు. మంగళవారం వెళ్ళినపుడికి చీకటిగా ఉండడంతో లైట్ అమర్చడానికి వెళ్ళి అక్కడ ఉన్న వైర్‌లను లాగిప్లగ్‌లో పెట్టినపుడు కొత్త భవనం వలన షాక్ తగడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే అక్కడ పనిచేస్తున్న తోటి కార్మికులు వచ్చి విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. అప్పటికి కృష్ణ మృతి చెందాడు. వెంటనే కృష్ణ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. సంఘటన స్థలంకి వచ్చిన మృతుని తమ్ముడు నాగరాజు ఫిర్యాదు మేరకు మల్కాపురం పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేశారు. మల్కాపురం సీఐ.కేశవరావు మృతుడు తమ్ముడిని, తోటి కార్మికులను వివరాలు అడిగితెలుసుకొన్నారు. మృతుడికి భార్య, ముగ్గరు పిల్లలు ఉన్నారు. మల్కాపురం సీఐ కేశవరావు ఆధ్వర్యం ఎస్ఐ చిట్టిబాబు దర్యాప్తు చేస్తున్నారు.

28న సైన్స్ క్వెస్ట్ రాత పరీక్ష

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 28న సైన్స్‌డేలో భాగంగా అన్ని ప్రభుత్వ ఎయిడెడ్, మున్సిపల్, రెసిడెన్సియల్, కేజీబీవీ, మోడల్, వెల్ఫేర్ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైన్స్ క్వెస్ట్ రాత పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలో గెలుపొందిన వారికి బహుమలు వుంటాయని ఆయన తెలిపారు

సబ్‌జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి శ్రీహరి

విజయనగరం,న్యూస్‌లీడర్ : స్థానిక సబ్‌జైలును సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీహరి సందర్శించారు. సబ్‌జైలులో వున్న రిమాండు ముద్దాయిలకు, శిక్షపడిన ముద్దాయిలకు అందుతున్న సదుపాయాల గురించి ఆరాతీశారు. భోజన సదుపాయాలు, ఆరోగ్యం, న్యాయ సహాయం మొదలగు వాటి గురించి వివరించారు. ఆర్థిక స్తోమతలేని ముద్దాయిలకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేయుట తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు ఎస్‌ఐ జి.ఎస్.ఆర్.పాత్రో, పేనల్ లాయర్ జి.మదుసూదనరావు తదితరులు ఉన్నారు.

ఎత్తిపోతల పథకానికి మంత్రి శంకుస్థాపన



టెక్కలి, న్యూస్‌లీడర్ : టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం సౌడాంలో ఎత్తిపోతల పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శంఖుస్థాపన చేసారు, ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు, వీరితోపాటు, ఎఎంసిఛైర్మన్ వెలమల.విజయలక్ష్మి,ఎంపీపీ.తర్రా రామకృష్ణ మల్ల బాలకృష్ణ బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ కంభట్ విద్యార్థుల ప్రతిభ



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: విశాఖస్వర్ణభారతీ స్టేడియంలో మూడురోజులపాటు జరిగిన 16వ బుడోకాన్ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో పవర్ కంభట్ విద్యార్థులు ప్రతిభ కనభరిచి మెడల్స్ సాధించారు. 19 ఈవెంట్లలో పాల్గొని 12 మెడల్స్ సాదించారని గ్రాండ్ మాస్టర్ శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. యస్. యశ్వంత్, ఎ.మేఘన, ఎ.తులసీసాయిరాం, సిహెచ్. భార్గవి, యస్.యాసిర్, వి.సాయిశ్రీస్మిత, కేవీపీఆర్‌కౌషిక్, డివిఎల్.ప్రసాద్, వి.హర్షిత, అభిషేక్ మెడల్స్ సాదించిన వారిలో వున్నారు. ప్రత్యేక శిక్షణ నిచ్చి విద్యార్థులను తీర్చిదిద్దిన కోచ్ శ్రీనివాసరావుని అభినందించారు.

ఏప్రిల్ 1న ఆర్యవైశ్య వదూవరుల పరిచయ వేదిక

విశాఖపట్నం, న్యూస్ లీడర్ : ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1వ తేదీ ఆదివారంనాడు మద్దిలపాలెంలో గల కళాభారతి ఆడిటోరియం నందు ఆర్యవైశ్య వధూవరుల పరిచయ మహాసభను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు పాలూరి రామారావు, సెక్రటరీ కందుల మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యవైశ్యులు తమ కుటుంబాలలోని పెళ్ళి కావలసిన యువతీ యువకుల వివరాలను ముందుగా నామ మాత్రపు రుసుముతో వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో గల సంఘం కార్యాలయంలో మార్చి 20వ తేదీ లోపుగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 92468 00766, 92475 87818 నెంబర్లకు సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

సమాజ ప్రగతికి ఉపాధ్యాయులే దిక్సూచి



గాజువాక, న్యూస్‌లీడర్: ఇటీవల గాజువాక మండలం అగనంపూడి క్లస్టర్‌లో ఎం.పి.పి. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇటీవల వివిధ మండలాలకు బదిలి అయిన సందర్భంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొంయ్యవలస ఎంపిపి పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించి వీడ్కోలు, అభినందన జ్ఞాపికలు అందజేశారు. కొండయ్య వలస ఎంపిపి స్కూల్ హెచ్ఎం యు. మనోరంజని అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో స్థానిక అగనంపూడి క్లస్టర్ సీఆర్‌పీ ఎం. సత్యనారాయణ, స్థానిక ఉపాధ్యాయులు సూర్యకల, ఎం. దుర్గారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా టీడీపీ : మంత్రి



చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ఎన్నికల సమయంలో పేద వారికి ఏ కష్టం వచ్చిన కుటుంబ పెద్దగా ఆదుకుంటానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం పేద వారికి ఏ కష్టం వచ్చిన కుటుంబ పెద్దగా మన ముఖ్యమంత్రి మీకు ఉన్నారని అందుకే తన వంతు సహాయం అందిస్తున్నారని రాష్ట్ర రవాణశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ గ్రామంలో తన క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాదపడుతున్నపాలకొండకి చెందిన గున్న శెట్టి గోపికు రూ. 48వేలు, అవ్వ జోగినాయుడుకు రూ. 26,650ల చెక్కులను వైద్య చికిత్స నిమిత్తం వారి కుటుంబసభ్యులకు అందజేశారు. వీరంతా గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై పేదరికంతో వైద్య సహాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి సహాయ నిధులు నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేశారు.

వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరందిస్తాం

- రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : టెక్కలి నియోజకవర్గ పరిధిలో గల ప్రతీ ఎకరా భూమికి సాగునీటిని వచ్చే ఖరీఫ్ నాటికి అందించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని అందువల్ల ఏ రైతు తమ భూములకు సాగునీరందడం లేదనే ఆందోళన చెందవద్దని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం, సౌడాం గ్రామం వద్ద వంశదార ప్రదాన ఎడమ కాలువపై 10 కోట్ల 80 లక్షల రూపాయిల వ్యయంతో నిర్మించే ఎత్తిపోతల పథకం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లా డు తూ ఈ పథకం ద్వారా 1560 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని వచ్చే జూలై నాటికి పూర్తి చేసి తద్వారా రేగులపాడు, సౌడాం, ఆనందపురం, విశ్వనాథపురం, దరివాడ, సూర్యన్నారాయణపురం తదితర గ్రామాల పరిదిలో భూములకు సాగునీరందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతాంగం ఎన్నో ఏళ్లుగా సాగునీరందక ఎన్నో ఇక్కట్లు పడుతున్నారని ఇకపై సాగునీటి కొరత తీరుతుందన్నారు. నియోజకవర్గంలో ఇంకా మరికొన్ని గ్రామాల పరిధిలో గల భూములకు సాగునీరందించాల్సి ఉందని, 2019 ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ఎక్కడ తమ భూములకు సాగునీరందడం లేదన్న ఆవేదన రైతాంగం నుండి రాకుండా ఉండేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, జెడ్పీటీసీ సంబాళ పద్మకుమారి శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మన్ వెలమల విజయలక్ష్మి, ఎంపిటిసి పట్ట సింహాచలం, దీపుర్లపాడు సర్పంచ్ గొండు లక్ష్మణరావు, దేశం నాయకులు వెలమల కామేశ్వరరావు, జి.రామినాయుడు, పల్లి శ్రీదర్, ఎపిఎస్ఐడిసి ఇఇ సింహాచలం,క డిఓ సుబ్రహ్మణ్యం మండలపార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, కళ్లి నాగయ్యారెడ్డి, లక్ష్మణరెడ్డి, టెక్కలి ఆర్డీఓ ఎం.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ వాన శివబ్రహ్మానందం, ఎంపీడీఓ ఎం. రేణుక తదితరులు పాల్గొన్నారు.

పోటో: 3. ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు 3ఎ. సభలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

భద్రతా చర్యలతోనే ప్రమాదాల నివారణ

జెసీ-2 కె. నాగేశ్వరరావు



విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లాలో ప్రమాదల నివారణకు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్ల రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ సూచించిన ఆదేశాలనున తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పలు కూడళ్ల అభివృద్ధి, ట్రాఫిక్ సిగ్నల్స్, బ్లడ్ బ్యాంకు లైసెన్సులు, రహదారి విస్తరణ పనులపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిటిసి బి.కృష్ణవేణి, డిఎస్‌పి ఎ.ఎస్.చక్రవర్తి, ఎంవిఐలు ఎం.మురళీకృష్ణ, ఎం.కనకరాజు, ఆర్ అండ్ బి ఎస్‌ఇ కె.కాంతిమతి, పురపాలక సంఘం డిప్యూటీ ఇఇ ఆర్.వంశీకృష్ణ, సిఐలు జి.రఘు శ్రీనివాస్, రఘువీర్ విష్ణు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఎం.చామంతి తదితరులు పాల్గొన్నారు.

అబ్బుర పరిచిన విభిన్న ప్రతిభావంతలు



మాట్లాడుతున్న ఎంపీ హరిబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో జరిగిన ర్యాంప్ వాక్ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ హరిబాబు మాట్లాతు దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపుతుందని దేశవ్యాప్తంగా దివ్యాంగులకు క్రీడా మైదానాలు మంజూరు చేస్తే అందులో విశాఖ నగరం కూడా ఎంపికైందన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన నవదీప్‌మాట్లాడుతూ ఏదాదికి 5రోజులు సమాజానికి సేవ చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకి రావాలనాన్నరు. సెంచూరియన్ వీసీ ఆదార్య రాజు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మేకప్ డిజైనర్ సమీర వల్లని, జి.సుమన, కేవీ.సత్య నారాయణరాజు, కె.శాంతి, ప్రజ్వలవాణి డైరెక్టర్ సుచిత్ర, దివ్యాంగుల సొసైటీలకు చెందిన ప్రతినిధుల పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ట్రిబుల్ బెడ్‌రూమ్ గృహవసతి కల్పించాలని, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షులు పిన నారాయణలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సీతమ్మదార నార్ల వెంకటేశ్వర భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇళ్ళకు అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వం భరించాలన్నారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకురావాలని, ఇళ్ళ నిర్మాణానికి మార్గదర్శ సూత్రాలు రూపొందించాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ళకు సంబంధించి క్యాబినెట్ ఉపసంఘం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. ట్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్ళపై మొదటి నుంచి ఏపీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటానికి మీడియా మిత్రులు బాసటగా నిలవాలని కోరాఠ. ఈ సమావేశంలో ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, ఎ. సాంబశివరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. కాంతారావు, మధు, నగరశాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, సంయుక్త కార్యదర్శులు వై. రామకృష్ణ, ఎన్. రామకృష్ణ, ఎంవిఎన్ పాత్రుడు కోశాధికారి బి. సీతారామమూర్తి, కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ, చింతా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే గ్రూప్-డి కొనసాగించాలి

ఎంపీ హరిబాబుకు డీవైఎఫ్ వినతి



ఎంపీ హరిబాబుకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రైల్వేలో గ్రూప్-డి పోస్టుల భర్తీకి పాత పద్ధతిలోనే కొనగించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఎంపీ హరిబాబును కలిసి వినతి పత్రం అందించారు. ఎంపీ సానుకూలంగా స్పందిస్తు ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని విజ్ఞప్తి చేసారు ఎంపీని కలిసిన వారిలో డీవైఎఫ్ఐ నగర అధ్యక్షుడు యూఎస్ఎన్.రాజు, సురేష్ తదితరులు వున్నారు.

దళితతేజంలో మంత్రికి సమస్యల స్వాగతం



దళిత వాడలో పర్యటిస్తున్న మంత్రి రంగారావు

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళితతేజం... తెలుగుతేజం కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర గనులశాఖా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావుకు దళితవాడలో సమస్యలు స్వాగతం పలికాయి. సమస్యలపై దళిత మహిళలు మంత్రిని ప్రశ్నించారు. మండలంలోని పిరిడి గ్రామంలో దళితతేజం కార్యరకమానికి మంత్రి హాజరయ్యారు. ముందుగా అక్కడి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దళితవాడలో పర్యటించి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దళితవాడలలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతుందని అన్నారు. దళితుల సమస్యలను పరిష్కరిస్తా మన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ప్రతి విద్యార్థి మంచి క్రమశిక్షణ, శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని స్థానికజిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జర్జంగి హైస్కూల్ హెచ్.ఎంలు పైడి పోలినాయుడు, ఆర్.చంపారాణిలు అన్నారు. ఆయా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలో శతశాతం ఫలితాలు సాధించి పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిందీ ఉపాధ్యాయులు ఎల్. రఘురామిరెడ్డి మాట్లాడుతూ 10కి10 పాయింట్లు తెచ్చుకున్న ప్రతి విద్యార్థికి తన వంతు సహాయంగా రూ. వెయ్యి రూపాయిలు బహుమతుగా ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, ఏకపాత్రా భినయాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఇప్పటివరకు పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



జికె వీధిలో జరిగిన జనఘోష కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ —న్యూస్‌లీడర్, జికే.వీధి

మైక్యూర్ ఉచిత వైద్య శిబిరానికి స్పందన



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : పరదేశిపాలెంలో వున్నమహీంద్రా ఆటోమోటివ్ వర్క్ షాప్ లో మైక్యూర్ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని బ్రాంచి మేనేజర్ పి.ఎస్.ఆర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈవైద్యశిబిరంలో 120 మందికి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికీ ఉచితంగామందులు అందజేశారు. . సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనికోరారు. మైక్యూర్ వైద్యులకు మహీంద్రా ఆటోమోటివ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. మైక్యూర్ ఆసుపత్రి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం పట్ల అభినందించారు.



వైజాగ్ రౌండ్ టేబుల్ చైర్మన్ టీర్ నవీన్ పేర్ల పాపాహోం అభివృద్ధి కోసం రూ.3,50,000లు చెక్కును అందజేసారు ఈ కార్యక్రమంలో పోర్టుట్రస్టు చైర్మన్ కృష్ణబాబు, ఐఎన్ఎస్ కళింగా ఆఫీసర్ గిరీష్ ప్రదాన్ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

మతృభాషతోనే మనిషి మనుగడకు వికాసం



సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మనిషి వికాసానికి, మనుగడకు, సంస్కృతి, మాతృభాష ముఖ్యమైనవని, మాతృభాషను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలతో పాటు మనపైనా ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు అన్నారు. కోసనా కల్చరల్ అకాడమీ మాతృభాషాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన చర్చావేదిక సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అకాడమీ అధ్యక్షురాలు సునర్ల శేషమణి అధ్యహత వహించిన ఈ సభలో విశిష్ట అతిథులు ఎం. తిలక్ పట్నాయక్, పి. రంగాచార్యు, ఉపాధ్యక్షురాలు జవ్వాది లక్ష్మి, ఎస్.టి. సుందరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగు భాష గొప్పతనంపై టి.ఎల్. ప్రసాద్ విరచిత, స్వరకల్పనలో సర్వరంజని గాయనీమణులు గానం చేశారు. చివరగా కల్చరల్ అకాడమీ ఆర్గనైజర్ వంకాయల రవికుమార్‌ను సన్మానించారు.

ఏవీఎన్ కళాశాలలో ఎల్ఎల్ఆర్ మేళా



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానికి ఏవీన్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు శాఖ ఎల్ఎల్ఆర్ ఆన్‌లైన్ మేళా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయప్రకాష్‌ను ప్రారం భించారు. ఏపీ ట్రాన్స్‌పోర్టు సిబ్బంది విద్యార్థులకు ట్రాఫిక్ రూల్సుపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ ఆన్‌లైన్ పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ అధి కారి.రామకృష్ణ, ట్రాన్స్‌పోర్టు సిబ్బంది శ్రీనివాసరావు, మూర్తి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అనాధలను ఆదరించడం ఆదర్శనీయం : పీఓ



వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న పీఓ. శివశంకర్

సీతంపేట, న్యూస్‌లీడర్ : అనాథబాలలను ఆదరించడం ఆదర్శనీయమని ఐటీడీఏ ఐటిడిఎ పీఓ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు . సీతంపేట పంచాయతీ పాత పనుకువలస అమ్మ శరణా లయం 4వ వార్షికోత్సవం పాల్గొని మాటాడారు . ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు జి గద్దయ్య,ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు .

రోడ్డును ఒక చివర మింగేశారు

అక్కయ్యపాలెం 80ఫీట్ రోడ్డులో ఆక్రమణలు
పట్టించుకోని అధికారులు
ఉన్న విస్తీర్ణంలోనే కల్వర్టు నిర్మాణం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:

నగరంలోని అక్కయ్యపాలెం 80అడుగుల రోడ్డును ఒక చివర కొందరు ఆక్రమిస్తే, దానికి వలన సమస్య న్యాయంగా నిర్మాణాలు చేపట్టిన వారు ఎదుర్కొనాల్సి వస్తోంది. ఈ 80 అడుగుల రోడ్డు వెడల్పు ఒక చివర పూర్తిగా ఉండగా, మరో చివర కేవలం 70 అడుగుల విస్తీర్ణం మాత్రమే. వెడల్పు తక్కువగా ఉన్న ప్రదేశంలో ఒక వైపున పక్కా కాల్వ ఉంది. దీని నిర్మాణ సమయంలో ఒక స్థలానికి సంబంధించి కోర్టు వ్యాజ్యం నెలకొనడంతో ఇప్పుడు వెడల్పు తక్కువగా ఉన్న అంచువైపున కాల్వ మార్గాన్ని కాస్త మళ్లించి నిర్మించారు. దీనికి రెండవ వైపున ఎన్జీవోస్ సొసైటీ కార్యాలయం ఉంది. అక్కడ కూడా రోడ్డు పది అడుగుల విస్తీర్ణం తక్కువగా ఉంది. పోనీ రోడ్డు నిర్మాణ దశలో అంటే హెచ్చుతగ్గులు గమనించలేద నుకోవచ్చు. కానీ ఇటీవలి కాలంలోనే రోడ్డు వెడల్పు తక్కువగా ఉన్న చోట డ్రెయినేజిపై ఒక మినీ కల్వర్టును నిర్మించారు. దాని వెడల్పు కూడా 70 అడుగులే ఉంది. అప్పుడు కూడా జీవీఎంసీ ఇంజనీర్లు దానిని పట్టించుకోకుండా వదిలేశారు. ఈ 80అడుగుల రోడ్డు పొడవునా అనేక ఆక్రమణలు ఉన్నాయి. కాల్వలను ఆక్రమించడం, కాల్వపైన నిర్మాణాలు చేపట్టడం వంటివి చేస్తున్నారు. పైగా రోడ్డు కుదించుకుపోయిన తరుణంలో కాలువను సక్రమంగా నిర్మించలేక పోయారు. తద్వారా మురుగునీరు సాఫీగా పారే అవకాశం లేకుండా పోయింది. ఇకపోతే ఈ ఆక్రమణలు సక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారికి ఇబ్బందిని తెచ్చిపెడుతున్నాయి. రోడ్డు విస్తర్ణ సమయంలో జీవీఎంసీతో ఏర్పడి బేదాభిప్రాయాల కారణంగా కొందరు కోర్టును ఆశ్రయించారు. 2వ అడిషనల్ సబ్ ఆర్డినేట్ జడ్జి కోర్టులో ఓఎస్ నెంబరు 135/181తో ఒక వ్యాజ్యం నడిచింది. విచారణ అనంతరం అప్పటి ఎవరి స్థలాలు ఎలా ఉన్నాయో అవి అలాగే వారికి చెందేలా న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. నిజంగా ఆక్రమణలు జరిగిన చోట నెలకొన్న కారణాలు ఏంటనేది తెలుసుకోలేకపోతున్న జీవీఎంసీ అధికారులు కోర్టులో సైతం ఆర్డరు సాధించుకున్న వారిపై జులుం చూపిస్తున్న సందర్భాలు నెలకొంటున్నాయి. అధికారులు ముందుగా 70అడుగుల కాల్వర్టు నిర్మించాల్సి రావడానికి గల కారణాలను పరిగణనలోకి తీసుకుని రోడ్డు ఎందుకు కుదించుకుపోయిందనేది విచారణ చేపడితే మొత్తం వ్యవహారం కదులుతుంది. రోడ్డు పొడవునా నెలకొన్న ఆక్రమణలను తొలగించే అవకాశం దక్కుతుంది. ఈ మేరకు జీవీఎంసీ ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



పీఎన్‌బీ స్కాం... రాజేష్ జిందాల్ అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

మామ మెహుల్ ఛోక్సీలకు చెందిన కంపెనీలకు పరిమితులకు మించి లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్స్(ఎల్ఓయూ) జారీ చేశారని సీబీఐ ఆరోపిస్తోంది. వేల కోట్ల రూపాయల మోసానికి పాల్పడిన నీరవ్ మోదీ ప్రస్తుతం దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే. సీబీఐ ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే పలువురు అధికారులను అరెస్ట్ చేసింది. కాగా పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) కుంభకోణం కేసులో కొరడా ఝుళిపిస్తున్న సీబీఐ నీరవ్ మోదీ కంపెనీ 'ఫైర్ స్టార్ డైమండ్'లో అత్యున్నత హోదాలో కొనసాగుతున్న కంపెనీ ప్రెసిడెంట్(ఫైనాన్స్) విపుల్ అంబానీని అదుపులోకి తీసుకుంది. అలాగే మరో నలుగురు ఎగ్జిక్యూటివ్‌లను కూడా అరెస్టు చేసింది. మరోవైపు ఆదాయపు పన్ను శాఖ ఈ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ భార్య అనితా సింఘ్వీకి నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే.

ఏపీ మంత్రివర్గ సమావేశం ప్రారంభం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, బడ్జెట్ రూపకల్పన, అసెంబ్లీలో పెట్టాల్సిన బిల్లులపై చర్చించారు. ఈ నెల 23న కేంద్ర హోంశాఖ వద్ద చర్చించాల్సిన అంశాలపై కూడా నేతలు సమీక్షించారు. విశాఖలో భాగస్వామ్య సదస్సు, రేపటి కియా శంకుస్థాపన కార్యక్రమంపై కూడా నేతలు చర్చించారు.

గాజువాకలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

గాజువాక, న్యూస్ లీడర్:

పాత గాజువాక కూడలిలో నిత్యం ఏదో ఒక మూలన రోడ్డు ప్రమాధాలు సంభవిస్తునే ఉన్నాయి. అతివేగం ఒక ప్రక్క కారణమైతే పోలీస్ పికెటింగ్ లేని పరిస్థితి కూడా మరో కారణంగా చెప్పవచ్చు. రోడ్లపై వాహనాల అతివేగాన్ని నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు గల్లీల్లో తిరుగుతున్న వాహన దారులపై వారి ప్రతాపం చూపిస్తూ ఎక్కడి కక్కడ ఫైన్‌లు వేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో ట్రాఫిక్ వ్యవస్థ నిర్లక్ష్యం ప్రభావం వల్ల పాత గాజువాక కూలదలి వద్ద తరచూ ప్రమాధాలకు నిలయంగా తయారైంది. బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాధంలో నలుగురికి తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరు కొద్ది పాటి గాయాలతో భయటపడిన సంఘటనతో ప్రజలు ఉలిక్కి పడ్డారు. ఎన్ఏడి నుండి అనకాపల్లి వైపు వస్తున్న ప్రైవేటు ట్రావల్ బస్సు వేగంగా వస్తూ గాజువాక కూలదలి వద్ద ఉన్న సిగ్నల్ పాయింట్లో ఆగిఉన్న లారీని భలంగా ఢీకొట్టింది, అదే సమయంలో ప్రైవేటు బస్సు వెనుక వస్తున్న ఆర్‌టిసి బస్సు ప్రైవేట్ ట్రావల్ బస్సును భలంగా ఢీకొట్టడంతో బస్సుల్లో ఉన్న ప్రయాణీకులు ఒకరిపై ఒకరు పడిపోవడమేకాకుండా బస్సులో ఉన్న ఇనుప కడ్డీలకు తగిలి ముఖాలకు, శరీరంలో పలు చోట్ల గాయాలు కాబాడ్డాయి. జరిగిన సంఘటనతో పోలీసులు రంగప్రవేశం చేసి ప్రమాధంలో గాయాలు పాలైన ప్రయాణీకులను వైద్యం నిమత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాధానికి కారణమైన వాహనాలపు స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదానికి గురైన బస్సు

బస్సు బోల్తా

(మొదటిపేజీ తరువాయి)

తీసుకెళ్లాల్సి వచ్చింది...ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

వెంకట రమణ ట్రావెల్స్‌కు చెందిన వాల్వో బస్సు విజయవాడ నుంచి కొత్త వలస వైపుగా వెళ్తోంది. ఆ బస్సు ఎన్ఏడీ వద్ద మలుపు తిరగాలి. అక్కడకు చేరుకునే సరికి సరిగా సమయం తెల్లవారుజాము 4.15గంటలయ్యింది. అదే సమయంలో పోర్టు ట్రస్టు నుంచి ఇనుప తుక్కు లోడుతో అతి వేగంగా వస్తున్న టిప్పర్ ఒకటి ఆ బస్సును గట్టిగా ఢీకొట్టింది. దాంతో ఉన్నఫలంగా బస్సు తిరగబడిపోయింది.అందులో 50మంది ప్రయాణికులు ఉండగా వారిలో 24మంది ప్రయాణికులు తీవ్ర గాయాలపాలయ్యారు. అంతేనా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు .స్థానికుల సహాయంతో బస్సులో ఉన్న ప్రయాణికులను క్షతగాత్రులను ఒక్కొక్కరిగా బయటకు తీశారు .అనంతరం వారిని చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు . వారిలో నలుగురి పరిస్థితి విషయమంగా ఉంది. ట్రాఫిక్ ఏసీపీ కింజరపు రామ్మోహన్, సీఐ మళ్ల శేష ఘటనకు సంబంధించి వివరాలను పరిశీలించారు. అనంతరం జాయింట్ సిపి రవికుమార్ మూర్తి ,ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ ,ఎస్సై సురేష్ కూడా అక్కడికి చేరుకున్నారు.

ట్రాఫిక్ గస్తీ పెరగాలి..

నగరంలో నిత్యం రద్దీగా ఉండే ప్రధానమైన జంక్షన్లలో ఎన్ ఏ డి జంక్షన్ కొత్తరోడ్డు ఒక్కటి. ఈ జంక్షన్లో నాలుగు వైపుల నుండి ప్రధాన రోడ్లలో అనుసంధానమై ఉంటుంది .అయితే ఈ ప్రమాద విషయంలో పూర్తిస్థాయిలో స్టాపర్స్ పెట్టకపోవడంపై నిరసన వ్యక్తం అవుతున్నాయి విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది కేవలం గత రాత్రి ఇద్దరు కానిస్టేబుల్ మాత్రమే ఉన్నారని గస్తీ సమయంలో ఎస్సై స్థాయిలో కూడా ఈ సిబ్బంది లేకపోవడంపై స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలకు నిలయమైన ఈ జంక్షన్లో ఇప్పటికే ఎన్ ఏ డి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రమాద స్థాయి ఇలా ఉంటే భవిష్యత్తులో ఎలా ఉంటుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చెల్లి మళ్ళీ పెళ్ళామయింది

(మొదటిపేజీ తరువాయి)

వరకు కృష్ణమూర్తి చెల్లెలుగా ఉన్న పెళ్లాం ఆదిలక్ష్మి తిరిగి భార్య హోదాలోకి రాక తప్పలేదు. దాంతో ఓటరు కార్డు మీద తల్లి కాంతమ్మ అనే పేరును తొలగించి భర్త కృష్ణమూర్తి అనే పేరును పెట్టి ఇంకో కార్డు తయారు చేయించారు. ఓటరు నమోదు ప్రక్రియ వీళ్ల అడ్డగోలు తనానికి బాగా కలిసొచ్చినట్లుంది. చట్టం అంటే ఏ మాత్రం గౌరవం లేకుండా ఇష్టాను సారం గుర్తింపు కార్డులను మార్చేసి జీవీఎంసీకి సమర్పించేస్తున్నారు. అయితే నిజానికి ఈ సాహసం కేవలం వారి వలనే సాధ్యపడదనేది నిస్సందేహం. ఈ మొత్తం వ్యవహారం వెనుక లంచగొండిగా పేరు గాంచిన జీవీఎంసీ గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు ఆనందరావు హస్తం ఉందని తెలుస్తోంది.జోన్-2 కార్యాలయంలో చక్రం తిప్పి ఇలా కృష్ణమూర్తి ఉద్యోగం కోసం అధికారుల చేత నానా తప్పిదాలు చేయిస్తున్నాడని పలువురు చెబుతున్నారు. ఇకపోతే ఆనందరావు ఈ పని చేయడానికి కూడా బలమైన కారణాలే కనిపిస్తున్నాయి.ఎందుకంటే ఉద్యోగాలిప్పిస్తామని, ఎక్స్‌గ్రేషియా, ఈఎల్, పిఎఫ్, గ్రాడ్యుయిటీవంటివి ఇప్పిస్తానని చెప్పి ఒకే కుటుంబానికి చెందిన వేర్వేరు వ్యక్తుల నుంచి అయిదు లక్షలు లంచం తీసుకున్న ఘనుడు ఈ వ్యక్తి. ఇప్పుడు తాజాగా కాంతమ్మ కుమార్తె మహాలక్ష్మితో ఆనందరావుకు బేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. సొంత తమ్ముడి చేతనే అక్కకు వ్యతిరేకంగా ప్రెస్‌మీట్ పెట్టించాడు ఆనందరావు, గనుక ఇప్పుడు కృష్ణమూర్తికి వెన్నంటి ఉండక తప్పదు. ఈ తరుణంలో ఎన్ని పాట్లుపడైనా జీవీఎంసీలో రికార్డులను తారుమారు చేసి మరీ ఆదిలక్ష్మికి ఉద్యోగం ఇప్పించేందుకు ఆనందరావు ప్రయత్నిస్తున్నట్టు భోగట్టా.అయితే ఒక ఉద్యోగం కోసం ఆనందరావు ఆధ్వర్యంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా ఇంత వరకు ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి ఆనందరావుపైన, కృష్ణమూర్తి దంపతులపైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

లూలూ ఇక చాలు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ... ఈ ఒప్పందం సందర్భంగా కోట్ల రూపాయలు చేతులు మారాయన్నారు. చంద్రబాబు నాయుడు సొంత లబ్ది కోసమే లూలూ సంస్థను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. వైకాపా నేత మళ్ల విజయ ప్రసాద్ మాట్లాడుతూ, నగరంలోని విలువైన భూములను తెలుగుదేశం ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తులకు, సంస్థలకు ఇవ్వడం పరిపాటి అయిపోయిందని, దశపల్లా హిల్స్ భూములు, హెచ్ఎస్‌బీసీ సమీపంలోని భూమి, సీబీఐకి ఎదురుగా ఉన్న భూములను ఉదాహరించారు. వైకాపా నేత వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, నగరంలోని అత్యంత ఆహ్లాదకరమైన బీచ్ రోడ్డులో భారీ కట్టడాన్ని నిర్మించడం వల్ల ట్రాఫిక సమస్య ఏర్పడుతుందని, సేదతీరడానికి బీచ్‌కి వెళ్ళే జనాలకు అవరోధంగా మారుతుందని అన్నారు. నగరాన్ని అభివృద్ధి చేయాలంటే నగర శివార్లలో కావలసినంత స్థలం ఉందని ఆ భూములను ఇవ్వవచ్చునని సూచించారు. సిపిఐ నేత కుమార్ మాట్లాడుతూ .. విశాఖలోని విలువైన భూములపై చంద్రబాబు అండ్ కో కన్నుపడిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటినుంచి తరుచూ విశాఖకు వస్తూ, యథేచ్చగా భూదందాలు కొనసాగిస్తున్నారని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక విశాఖను భూదందాలకు కేంద్రంగా మార్చివేశారని దుయ్యబట్టారు. లోక్‌సత్తా నేత శంకర్రావు మాట్లాడుతూ.. బీచ్‌రోడ్డుకి అటువైపు ఉన్న మత్స్యకారుల కోసం ఏమీ చేయని ప్రభుత్వం ఇటు వైపున్న విలువైన భూములపై కన్నేసిందన్నారు. లూలూ సంస్థపై అనేక నేరారోపణలు ఉన్నాయని, ఈ సంస్థకు చంద్రబాబునాయుడుకు మధ్య ఉన్న రహస్య ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పులను, సీఆర్ జెడ్ నిబంధనలను సైతం లెక్క చేయకుండా ప్రభుత్వం ఇష్టారాజ్యంగా భూముల వ్యాపారం చేసుకుంటూ సొమ్ము చేసుకుంటోందని ఏయు విద్యార్థి సంఘం నాయకుడు ఆరేటి మహేష్ ఆరోపించారు. టిడిపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా, బీచ్‌రోడ్డు, ఇతర విలువైన భూములను ఎలా దోచుకుందామా అని చూస్తోందన్నారు. భవిష్యత్ తరాలకు సెంటు భూమి కూడా మిగిలే పరిస్థితి లేదని సిపిఎం నేత సుబ్బారావు ఆందోళన వ్యక్తంచేశారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎన్నో తప్పులు చేశారని, అధికారం కోల్పోయి రెండో సారి అధికారంలోకి వచ్చే ముందు తాను మారానని ప్రజల ముందు తప్పు ఒప్పుకున్నారని అంటూ... అయినా ఆయన తీరులో మార్పు రాలేదని అన్నారు. ఐటి హబ్‌లు, మొదలైన వాటి పేరిట కోట్ల విలువైన భూములను ప్రయివేటు వారికి అప్పగించే చంద్రబాబు వైఖరి గర్హనీయమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అత్యంత దురదృష్టకరమైన పరిస్థితులు నెలకొన్న తరుణంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర సంఘాలు ఏకతాటిపైకి వచ్చి, ఉద్యమాలతో పాటు న్యాయపోరాటాలు కూడా చేయాలని కాంగ్రెస్ నేత గరికెన గౌరి అభిప్రాయపడ్డారు.

లూలూ సంస్థకు అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కారుచౌకగా అప్పజెప్పడాన్ని ఈ సమావేశంలో కాంగ్రెస్, వామపక్షాలు, లోక్ సత్తా సహా పలు ఉద్యమం సంఘాలు, ప్రజాసంఘాలు, కార్మిక, మత్స్యకార, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. చంద్రబాబు నాయుడు సొంత ప్రయోజనాల కోసమే కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఓ విదేశీ సంస్థకు కట్టబెడుతున్నారని నాయకులు దుమ్మెత్తిపోశారు. ప్రభుత్వ భూమితో పాటు ఒక ప్రయివేటు సంస్థ నుంచి భూమిని సేకరించి మరీ లూలూ సంస్థకు ధారాదత్తం చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు పరిపాలనలో ఉన్నా విశాఖ నగరంలో భూములకు రెక్కలు వస్తున్నాయని పలువురు నాయకులు ఆరోపించారు. పేదవాడికి సెంటు భూమి కూడా కేటాయించలేని ప్రభుత్వం లూలూ సంస్థకి మాత్రం అడిగిందే తడువుగా కోట్ల ఖరీదైన భూమిని అప్పగించిందని, ఇదంతా ఇచ్చిపుచ్చుకునే వ్యాపారంలో భాగమేనని విమర్శించారు.

కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు చేసిన పలు సూచనలను, ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం కొన్ని తీర్మానాలను ఆమోదించారు. లూలూ సంస్థకు జరిగిన కేటాయింపును నిలుపు చేస్తూ ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలి. దీనితో పాటుగా విశాఖ జిల్లాలో ఇప్పటివరకు జరిగిన భూ కేటాయింపులపై సమగ్ర దర్యాప్తు జరిపి, వాస్తవాలు వెల్లడించాలి. దీని కోసం న్యాయపోరాటం చేపట్టడం. విశాఖలో ఉన్న ప్రతి సెంటు భూమిని కాపాడుకోవడం. ఈ ఉద్యమంలో రాకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలతో సహా అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబు నా హీరో

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు నా హీరో'. మంగళవారం రాత్రి చంద్రబాబు నాకు ఫోన్ చేశారు. ప్రజలకు ఏం చేయాలి అన్న విషయాల గురించి సలహాలు ఇచ్చారు. రాజకీయ యాత్రలో భాగంగా కార్యకర్తలు, అభిమానులు నన్ను కలవడానికి వచ్చి శాలువాలు కప్పుతున్నారు. ఇంకెప్పుడూ ఇలా నాకు శాలువాలు కప్పవద్దు. నేను మీ శాలువాగా మారి మీకు రక్షణ కల్పిస్తాను.' 'రామేశ్వరంలో కలాం చదివిన పాఠశాలకు వెళ్లాలనుకున్నాను. కానీ పాఠశాల యాజమాన్యం నాకు అనుమతి ఇవ్వలేదు. పాఠశాలకు రానివ్వకుండా అడ్డుకోగలిగారు కానీ నేను నేర్చుకోవాలనుకున్న విషయాలను మాత్రం అడ్డుకోలేరు. తమిళనాడు ప్రజల గుండెల్లో నేనున్నాను. ఇప్పుడు వారి ఇళ్లల్లోనూ ఉండాలనుకుంటున్నాను. సినిమాలకు, రాజకీయాలకు పెద్ద తేడా లేదు. రెండు రంగాలు ప్రజల కోసమే. కానీ సినిమాల కంటే రాజకీయాల్లో బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు నా దగ్గర ఉన్న డబ్బంతా ప్రజలదే. కలాం చనిపోయినప్పుడు ఆయన అంత్యక్రియలకు ఎందుకు రాలేదు అని చాలా మంది అడుగుతున్నారు. సాధారణంగా నేను అంత్యక్రియలకు హాజరుకాను.' అని చెప్పుకొచ్చారు కమల్.

ఇంటికి చేరిన నావికుడు సతీష్

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా ఇక్కడి వారికి సందేశం అందింది. షిప్‌ను విడిచిపెట్టారని తాము వచ్చేస్తున్నామని చెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

హైజాక్ ఇలా...నరకం అలా

ఆంగ్లో ఈస్టర్న్ షిప్ మేనేజ్‌మెంట్ అనే భారతీయ కంపెనీకి చెందిన నౌక జనవరి 31వ తేదీ రాత్రి 9.30 గంటలకు బెనిన్ దేశంలోని కొటానో పోర్టుకు చేరుకుంది. అక్కడ కెప్టెన్ యాంకర్ వేసి షిప్‌ను నిలిపి ఉంచారు. ఆ నౌకలో 22 మంది నావికులు ఉన్నారు. అందరూ భారతదేశానికి చెందిన వారే. విశాఖకు చెందిన సతీష్ బెల్జియంలో గల అంట్రాస్ ఓడరేవులో నవంబర్ 1వ తేదీన షిప్ ఎక్కాడు. ఇంత మంది ఉన్నా కెప్టెన్ నిర్లక్ష్యం వలన భద్రతా పరమైన చర్యలు కొరవడ్డాయి.

సతీష్ చెబుతున్న వివరాల ప్రకారం...

ప్రమాదకరమైన పోర్టుల వద్దకు చేరుకునే సరికి కెప్టెన్ సేఫ్టీ మెజర్స్ మీటింగ్ నిర్వహించాలి. అంతే కాకుండా నౌక్ డెక్ మీద యాంటీ పైరసీ వాచ్ కూడా చేపట్టాలి. కానీ అలా చేయలేదు. నావికులను కేవలం క్లీనింగ్ నిమిత్తమే వినియోగించాలనుకున్నాడు. ఈ నేపథ్యంలో డెక్ మీద ఒకే ఒక్క సెయిలర్ విధుల్లో ఉన్నాడు. జనవరి 1వ తేదీ తెల్లవారుజామున సుమారు 4గంటల సమయంలో 13మంది సాయుధ సముద్రపు దొంగలు షిప్‌ను ముట్టడించారు. డెక్ మీద ఉన్న నావికుడిని తీవ్రంగా గాయపరిచి లోనికి తీసుకెళ్ళి మిగిలిన నావికుల ఆచూకీని తెలుసుకున్నారు. అనంతరం అందరినీ నిర్బంధించారు. నావికులను ఆఫీసర్స్ మెస్ రూంలో బంధించి, కెప్టెన్ చీఫ్ ఇంజనీర్‌ను ఒక బ్రిడ్జి మీద వుంచారు. అలా రెండు రోజుల పాటు వారిని ఎక్కడైతే బంధించారో అక్కడే ఉంచారు తప్ప కనీసం స్నానం చేసేందుకు కూడా అవకాశం కల్పించలేదు. మూడో రోజున నావికులను స్నానాలు చేసేందుకు అనుమతించారు. ఇలా అయిదు రోజుల పాటు అంటే ఆరవ తేదీ మధ్యాహ్నం వరకు నావికులు బిక్కుబిక్కుమంటూనే ఉన్నారు. ఏ నిమిషాన ప్రాణాలు పోతాయో తెలియని స్థితిలో కుటుంబీకులను తలచుకుంటూ రోధించారు. నావికుల కుటుంబాలదీ అదే పరిస్థితి. ఇన్ని రోజులు కూడా దొంగలు రాత్రి సమయంలో ఇద్దరు, ఉదయం సమయంలో నలుగురు వంతున కాపలా కాసేవారు. ఇంజన్ రూంలో మాత్రం ఎల్లప్పుడూ నలుగురు కాపలా ఉండేవారు. మొత్తం పదమూడు మంది గనుక షిఫ్టుల వారిగా కాపల కాసేవారు. ఇకపోతే ఈ దొంగల్లో నలుగురు జింబాబ్వేకు, ఇద్దరు గానా దేశానికి, ముగ్గురు టోగో దేశానికి చెందిన వారు కాగా ఒక నైజీరియన్ కూడా ఉన్నాడు. వీరితో పాటుగా ఇతర దేశాలకు చెందిన మరో ముగ్గురు ఉన్నారు.

నాణ్యతా లోపమే కలిసొచ్చింది...

భారతీయ నౌక మోసుకొస్తున్న క్రూడ్ ఆయిల్‌లో నాణ్యతా లోపం ఉండడమే మన దేశ నావికులకు ఊపిరాడింది. సముద్రపు దొంగలు ఇలాంటి నౌకలపై దాడి చేసినప్పుడు అందులోని చమురును తాము తీసుకొచ్చిన నౌకలోకి దిగుమతి చేసుకుని అమ్ముకుంటారు. అయితే ఈ నౌకలో ఉన్న చమురు నాణ్యత బాగోని కారణంగా కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ తరుణంలో నౌకను విడిచిపెట్టాలా లేదా అనే అంశంపై సముద్రపు దొంగల మధ్య వాదోపవాదాలు నెలకొన్నాయి. వాదన కాస్తా ముదిరి వివాదంగా మారిపోయి వాళ్లు రెండు గ్రూపులుగా ఏర్పడ్డారు. ఒక గ్రూపులో సాయుధులు ఉండగా, మరో గ్రూపు వారి వద్ద సరైన ఆయుధాలు లేవు. ఈ నేపథ్యంలో వివాదం తారాస్థాయికి చేరిన సమయంలో వారిలో వారు కాల్పులు కూడా జరుపుకోగా ఇద్దరు దొంగలకు గాయాలు కూడా అయ్యాయి. అనంతరం 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు సముద్రపు దొంగలకు ఒక ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వాళ్లు ఏం చెప్పారో తెలియదు గానీ ఇవతలి నుంచి మాత్రం " ష్యూర్..వీ లీవ్ ది షిప్ టుడే ఈవెనింగ్" అని సమాధానం వెళ్లింది. దాంతో నౌకలో బంధీలుగా ఉన్న వారందరూ ఊపిరి పీల్చుకున్నారు.

లొమాయా పోర్టుకి..

దొంగల చెర నుంచి విముక్తి లభించిన అనంతరం భారతీయ నౌక టోగో దేశంలోని లొమాయా పోర్టుకు చేరుకుంది. ఆ సమయానికి ఇండియన్ జనరల్ కన్సిడరేట్ లాల్‌వాణి, ఆంగ్లో ఈస్టన్ కంపెనీ జీఎం మనీష్ ప్రధాని, కెప్టెన్ జనార్దర్, బీపీఏ అలెక్స్ రాడ్‌మిక్స్ తదితరులు సింగపూర్ నుంచి పోర్టుకు చేరుకున్నారు. అనంతరం భారతీయ నావికులను ముంబైకు విమానంలో పంపంగా అక్కడి నుంచి వారు స్వగ్రామాలకు చేరుకున్నారు. ఎట్టకేలకు కిడ్నాప్ కథ సుఖాంతంగా ముగియడంతో నావిక కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది.

కమలం పేరెత్తితే కన్నెర్ర

(మొదటిపేజీ తరువాయి)

ఎవరు బీజేపీతో పొత్తుపెట్టుకున్నా వ్యతిరేకత చూపేందుకు ఓటర్లు వెనకాడేలా లేరు. దీంతో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ కూడా తెగదెంపులకు సిద్ధమైనట్లు టీడీపీ నేతల వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. మూడున్నరేళ్లుగా ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు కేంద్ర వైఖరిని నిందిస్తూ వచ్చినా సీఎం చంద్రబాబు వెనకేసుకునే వచ్చారు. "మనకి మన రాష్ట్రమే ...కేంద్రానికి చాలా రాష్ట్రాలున్నా"యంటూ చెప్పుకొచ్చారు. ఎదురుతిరిగి బయటకొస్తే వచ్చేవి కూడా రావంటూ బుకాయించారు. ఈ మెతక వైఖరి వల్ల రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందన్న వాదనలను బాబు కొట్టిపడేశారు. అయితే ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఏపీకి సాయం చేసేందుకు బీజేపీ సిద్ధంగా లేదన్న సంకేతం అందరికి చేరింది. ముందునుంచి లబోదిబోమంటోన్న నేతల గళాలు వాస్తమని తేలింది. దీంతో సీఎం చంద్రబాబు కూడా తన వైఖరి మార్చారు. పార్లమెంట్‌లో కేంద్ర విధానానికి వ్యతిరేకంగా తమ ఎంపీలు నిరసనలు తెలియజేశారు. అక్కడ ఎంపీ గల్లా జయదేవ్ ప్రసంగం ఏపీకి జరిగిన అన్యాయం దేశవ్యాప్తంగా చాటిచెప్పింది. ఏపీలో బీజేపీ రాష్ట్ర నాయకులు తమ ఉనికిని కాపాడుకునందేకు, ఏపీకి చేసిన సాయం గురించి చెప్పేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏ దశలోనూ ఫలించడంలేదు. బీజేపీపై వెల్లువెత్తిన ప్రజాగ్రహంతో కలుద్దామనుకున్న ప్రతిపక్ష వైసీపీ కూడా బాట మార్చుకున్నది. వైసీపీ అధినేత జగన్ కూడా రాష్ట్రానికి హోదా ఇస్తేనే బీజేపీ కలిసేందుకు సిద్ధమని గతంలో ప్రకటించారు. మరోపక్క జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా విభజన హామీల కోసం తన పంథాలో ఉద్యమించేందుకు మేధావివర్గాన్ని కూడబెట్టారు. రాజధాని కూడా లేకుండా జరిగిన విభజనకు ఆంధ్రప్రదేశ్ పట్ల పక్క రాష్ట్రాలు సైతం మృదుస్వభావం కలిగివున్నాయి. ఏపీకి న్యాయం చేయాలని ఏపీ ఎంపీలతో పార్లమెంట్‌లో వంతు పలకడమే ఇందుకు నిదర్శనం. చివరికి మొన్నటి వరకు కలిసున్న తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు కూడా ఏపీకి మద్దతుగా నిలిచాయి. ఇప్పటికైనా సంప్రదింపులు, హామీల ప్రకటన పక్కనపెట్టి కార్యచరణ మొదలుపెట్టకపోతే ఏపీలో బీజేపీపై చెలరేగుతున్న వ్యతిరేకత కారుచిచ్చులా ఇతర రాష్ట్రాలకు వ్యాపిస్తుంది. ఇదే అంశాన్ని గుర్తిస్తున్న కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది. ఏపీలో పరిస్థితులు సర్దుబాటు చేసేందుకు వెంకయ్యనాయుడికి అప్పజెప్పేందుకు అధినేతలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఉపరాష్ట్రపతిగా ఉన్న వెంకయ్యనాయుడు నేరుగా రంగప్రవేశం చేయకపోయినా సంప్రదింపుల ద్వారా వ్యతిరేక వాతావరణాన్ని చక్కదిద్దేవీలుంది. ఏదిఏమైనా ఏపీలో విభజన హామీలు అమలుతోనే బీజేపీపై ఉన్న వ్యతిరేకత సద్దుమణగుతుంది. దీనికి యుద్ధప్రతిపాదికన కార్యచరణ రూపొందించాలి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు చర్యలు ఎంత వేగవంతంగా నిర్వర్తించారో అదేవిధంగా విభజన హామీల అమలులోనూ అదే వేగం చూపించాల్సిన ఆవశ్యకత ఉంది.

పంచ్‌కుల కోర్టుకు హనీప్రీత్..



చండీగర్ :

డేరా బాబా సన్నిహితురాలు హనీప్రీత్ ఇన్సాన్‌ను పంచ్‌కుల ఘర్షణ కేసుకు సంబంధించి బుధవారం పంచ్‌కుల జిల్లా కోర్టులో హాజరుపరిచారు. ఆమె సహచరుడు సుఖ్దీప్ కౌర్‌ను కోర్టు ఎదుట ప్రవేశపెట్టారు. గత ఏడాది అక్టోబర్ 3న హనీప్రీత్‌ను హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు. డేరా చీఫ్ గుర్మీత్ రాం రహీం సింగ్‌ను లైంగిక దాడి కేసులో దోషిగా నిర్ధారించిన అనంతరం చెలరేగిన ఘర్షణల్లో ఆయన దత్తపుత్రిక హనీప్రీత్ ప్రమేయం ఉందని భావిస్తున్నారు. ఆమెపై పోలీసులు రాజద్రోహం అభియోగాలనూ నమోదు చేశారు. డేరా చీఫ్‌ను దోషిగా నిర్ధారిస్తే అల్లర్లను ప్రేరేపించాలని హనీప్రీత్ ఓ డేరా సభ్యుడికి రూ 1.25 కోట్లు చెల్లించినట్టు ఆరోపణలున్నాయి.

సంచలన వార్తా పత్రిక
లీడర్

విశాఖపట్నం

గురువారం 22-2-2018

డిమాండ్‌లో మెహబూబా

గత కొన్నేళ్ల క్రితం ఎంతో బిజీగా ఉండే ఛార్మి ఇప్పుడు సినిమాల్లో కనిపించకుండా ప్రొడక్షన్ లోకి అడుగుపెట్టింది. సాధారణంగా ఛార్మి వయసులో చాలా మంది హీరోయిన్స్ ఇంకా కెరీర్ ను ఒక ట్రాక్ లో రన్ చేసుకుంటూ వెళు తుంటే ఛార్మి మాత్రం పూరి జగన్నాథ్ కంపెనీలో జాబ్ చేస్తోంది. చూస్తుంటే అమ్మడు దాదాపు నటనకు దూరం అయినట్లే తెలుస్తోంది. ప్రస్తుతం మెహబూబా చిత్ర యూనిట్ లో ఒక భాగమైన ఛార్మి ఆ సినిమా ప్రొడక్షన్ లో పాట్నర్ గా కూడా ఉంది. పూరి జగన్నాథ్ తన సొంత నిర్మాణం లో ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇక అసలు విషయంలోకి వస్తే.. మెహబూబా ఓవర్సీస్ హక్కులను ఛార్మి భారీ రేట్ కి ఇచ్చేద్దాం అనుకుంటుందట. రూ 1.5 కోట్లకు అమ్మేయాలని ఆమె ప్లాన్. అయితే ఎక్కువగా మార్కెట్ లేని ఆకాశ్ పూరి కోసం అమ్మడు అంత రేట్ కు ఎలా చెబుతుందా అని అందరూ షాక్ అవుతున్నారు. ఇక పూరి జగన్నాథ్ డైరెక్షన్ వల్ల నమ్మకమా అనుకుంటే.. ఆయన గత సినిమాలు వరుసగా డిజాస్టర్స్ అయ్యాయి.

అలా అయితే ఇమేజ్ డ్యామేజే..



స్టార్ హీరోయిన్స్ గా గుర్తింపు తెచ్చుకోవాలంటే అందం నటనలో మంచి గుర్తింపు ఉండాలనేది అందరికి తెలిసిన విషయమే. అలాగే క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమే. అందులో ఏ మాత్రం తేడా వచ్చినా అవకాశాలతో పాటు ఇమేజ్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉంటుంది. ఆ తరహాలో చాలా మంది హీరోయిన్స్ కెరీర్ నాశనం అయ్యింది.

ఇక అసలు విషయానికి వస్తే ఈ మధ్య ఒక హీరోయిన్ క్రమశిక్షణ తప్పుతోందని చాలా కామెంట్స్ వినిపిస్తున్నాయి. టైమ్ కి షూటింగ్ స్పాట్ కి వచ్చేస్తోంది గాని ఎక్కువగా ఆమె క్యారీ వ్యాన్ లోనే సమయాన్ని గడుపుతోందట. ఆమె ఎవరో కాదు. తెలుగు తమిళ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం స్టార్ హీరోలతో సినిమాలను చేస్తోన్న కీర్తి సురేష్. ఈ బ్యూటీ పై మొన్నటి వరకు ఎలాంటి కామెంట్స్ రాలేవు. కానీ వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తుండడంతో అంతా తనకు ఇష్టం వచ్చినట్లు చేస్తోందని విమర్శలు వస్తున్నాయి. షూటింగ్ స్పాట్ కి ఉదయం 9 గంటల కంటేముందే వచ్చే కీర్తి క్యారీ వ్యాన్ లో గంటల కొద్దీ ఉంటుందట. దాదాపు మళ్లీ 11 గంటల సమయంలో కెమెరా ముందు ఉంటుందని కోలీవుడ్ లో టాక్ వస్తోంది. అంత సేపు ఆమె ఉండడానికి కారణం హెవీ మేకప్ అని తెలుస్తోంది. చిన్న షాట్ కి కూడా కీర్తి ఎక్కువగా మేకప్ చేసుకొని దర్శక నిర్మాతలకు అసహనాన్ని తెపిస్తోందట. గత కొన్ని నెలలుగా ఇదే రిపీట్ అవుతోందని కోలీవుడ్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. మరి అమ్మడు అంతలా ఎందుకు చేస్తుందో గాని.. ఇలానే కంటిన్యూ చేస్తే ఇమేజ్ డ్యామేజ్ అవ్వాల్సి ఉంటుంది.

బావుంది కానీ 100 కోట్లు కష్టమే



రొటీన్ కి భిన్నంగా ఉండే కథలను సెలెక్ట్ చేసుకుపోవడమే కాదు వాటితో హిట్లు కొట్టడం కూడా అంత సులువైన లని కాదు. కానీ బాలీవుడ్ హీరో అక్షయ కుమార్ కు మాత్రం అది వెన్నతో పెట్టిన విద్య. ఆయన చేసే సినిమాలు కానీ వాటి కథలు గాని చాలా కొత్తగా ఉంటాయి. ఈమధ్య చేసిన ప్యాడ్ మాన్ చిత్రం బాక్స్ ఆఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపిస్తోంది. సినిమా ఓపెనింగ్స్ కూడా ఓ రేంజ్ లో ఉన్నందువల్ల అందరూ సినిమా పెద్ద హిట్ అయిపోతుంది 100 కోట్లు దాటేస్తుంది అని అనుకున్నారు. ఎంత సినిమా బాగున్నా అది ఇపుడు సాధ్య పడేలా లేదు. మల్టీప్లెక్స్ లలో ఆడుతున్న ఈ సినిమా కలెక్షన్లు దాదాపుగా పడిపోయాయి అని చెప్పచ్చు. అయితే ఈ సినిమా కంటే వారం ముందే విడుదల అయిన పద్మావత్ సినిమా చాలా మంచి టాక్ వస్తూ ఉండడంతో ఇంక ప్యాడ్ మాన్ సినిమాను చూసే నాథుడు లేకుండా పోయాడు. ఒక పక్క రకుల్ అయ్యారి కూడా ఇపుడు బాక్స్ ఆఫీస్ దగ్గరికి వచ్చేయడంతో ప్యాడ్ మాన్ థియేటర్లు వెల వెల బోతున్నాయి. . కానీ ఏదేమైనా స్టోరీ బావుంటే ఎవరు మాత్రం ఆపగలరు చెప్పండి. అందుకే ఇంకొన్నాళ్లు ప్యాడ్ మాన్ థియేటర్ లో సందడి చేయడం మనం గమనించవచ్చు కానీ 100 కోట్ల క్లబ్ కి ఎక్కటం మాత్రం ప్యాడ్ మాన్ కు ఒక అందని ద్రాక్షగా మిగిలిపోతుందని సినిమా పండితులు చెప్పేస్తున్నారు. చూద్దాం ఏమవుతుందో.

ఆ స్కిన్ షో ఆపండి బాబోయ్

ఫ్యాషన్ వరల్డ్ లో సినిమా హీరోయిన్స్ కొంచెం ఘాటుగా కనిపించినా కూడా హాట్ టాపిక్ అవ్వడం ఈ రోజుల్లో చాలా కామన్. గత కొంత కాలంగా రోజు ఎవరో ఒకరు హాట్ ఫొటో షూట్స్ తో రచ్చ చేయడం చూస్తూనే ఉన్నాం. ఎవరికీ వారు ఏ మాత్రం తగ్గకుండా అందాలను కొత్తంగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే అప్పుడపుడు వారు ఇచ్చే పోజులు చాలా వరకు కాంట్రవర్షియయల్ అవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం హాట్ బ్యూటీ ప్రియాంక చోప్రా క్లివేజ్ షోతో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. అస్సాం టూరిజం ప్రచారకర్తగా ఉన్న ప్రియాంక క్యాలెండర్ కు ఇచ్చిన ఫొటో షూట్ లో కాస్త క్లివేజ్ షోను ప్రదర్శించింది. అయితే రూపా జ్యోతి అనే కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రియాంక చోప్రా ఫొటో షూట్ పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదేనా మన సంస్కృతి. అసభ్యకరంగా ఉన్న ఆ క్యాలెండర్ ని చించి పడేయండి అంటూ అప్పట్లో ఆమె పోరాటం బాగానే చేసింది. అయితే అదే తరహాలో ఇప్పుడు నెటిజన్స్ నుంచి మరో ఇద్దరి హీరోయిన్స్ క్లివేజ్ షోలపై చాలా మండిపడుతున్నారు. దిశా పటాని - నర్గిస్ ఫక్రి పై కూడా తీవ్ర స్థాయిలోనెగిటివ్ కామెంట్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గా దిశా ఇచ్చిన ఒక క్లివేజ్ పోజ్ పై ఘాటు విమర్శలే వచ్చాయి. మధ్యలో ఆమె బాయ్ ఫ్రెండ్ టైగర్ ష్రాఫ్ ని ఇన్వాల్వ్ చేస్తూ మరి తిట్టారు. ఇక ఫక్రి నార్మల్ గా కనిపిస్తేనే ఒక్కోసారి దారుణంగా ఉంటుంది. అలాంటిది క్లివేజ్ లో చూడలేకున్నాం బాబోయ్ అంటూ కామెంట్స్ చేయడం హాట్ టాపిక్ అయ్యింది.

నాకు కష్టనష్టాల్లేవు



ఒకప్పుడు కమెడియన్ గా ఓ రేంజ్ లోకి వెళ్లాడు వేణుమాధవ్. అదే ఊపుతో రెండు... మూడు సినిమాల్లోనూ హీరోగానూ కనిపించాడు. అంతకుముందు దాదాపుగా ప్రతి సినిమాలోనూ కనిపించిన ఈ స్టార్ కమెడియన్ చాలారోజులుగా తెరమరుగైపోయాడు. దీంతో వేణుమాధవ్ ఆర్థికంగా కష్టాల్లో కూరుకుపోయాడని.. ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉందని.. అందుకే సినిమాల్లో కనిపించడం లేదనే రూమర్లొచ్చాయి. తాను కష్టాల్లోనూ లేనని.. నష్టాల్లోనూ లేనని.. ఆరోగ్యంగా.. ఆనందంగా ఉన్నానని అంటున్నాడు వేణుమాధవ్. డబుల్ మీనింగ్ డైలాగులుండే రోల్స్ చేయకూడదని తాను తీసుకున్న నిర్ణయం వల్లనే ఈ మధ్య సినిమాల్లో కనిపించడం లేదన్నాడు. "ఈ రోజుకు నాకు ఛాన్సులు వస్తూనే ఉన్నాయని.. వాటిలో నాకు నచ్చినవే చేస్తున్నా. నేను నటించిన ఐదు సినిమాలు త్వరలో రిలీజ్ అవబోతున్నాయి. నేను వెండితెరపై కనిపించకపోయే సరికి ఏకంగా చనిపోయానని కూడా కొందరు పుకార్లు పుట్టించారు. అది నన్ను తీవ్రంగా బాధపెట్టింది. ఇంకొందరు ఆరోగ్యం బాగాలేదంటూ ప్రచారం చేశారు. ఇవన్నీ అబద్ధాలే" అంటూ తేల్చిచెప్పాడు వేణు మాధవ్. "డబ్బులు లేక కష్టాల్లో కూరుకు పోయాననే మాట అబద్ధమే. హైదరాబాద్‌లో సొంత ఇల్లు.. ఫిలిం నగర్ దగ్గర లో ఫాం హౌస్ ఉన్నాయి. మా సొంతూళ్లో పొలాలున్నాయి. స్కూలు కెళ్లే ఇద్దరు పిల్లలున్నారు. వాళ్ల పేరిట డబ్బు దాచా. వాళ్ల చదువు అయ్యేవరకు వెనక్కి తిరిగి చూసుకోవ క్కర్లేదు. "అంటూ వేణుమాధవ్ తన ఫైనాన్షియల్ గా ప్లానింగ్ తో ఉన్నాడు బయటపెట్టాడు. దీంతో అతడిపై రూమర్లు సృష్టించేవారు ఇంక సైలెంట్ అయిపోవచ్చేమో.

హంసాకు బ్రేక్ రావాలి



కొంటె చూపుల సుందరాంగి హంసానందిని ఇండస్ట్రీలో చాలాకాలంగానే ఉంది. ఆమె నటించిన సినిమాల్లో సూపర్ హిట్లు.. అట్టర్ ఫ్లాపులు రెండూ ఉన్నాయి. తను నటించిన ప్రతి సినిమాలోనూ కాస్తంత వయ్యారం ఒలకబోస్తూ.. హుషారైన డ్యాన్సులతో మాయ చేస్తూనే ఉంది. కానీ అమ్మడికి సరైన బ్రేక్ మాత్రం ఇంతవరకు రాలేదు. అయితే మనోళ్ళు ఆమె ఉంటే చాలు సినిమా హిట్టే అన్నట్లు ఒక సెంటిమెంట్ సృష్టించారు. ఈగ నుండి మిర్చి వరకు.. అత్తారింటికి దారేది నుండి జై లవ కుశ వరకు.. ఆమె అడుగెడితే హిట్టే అన్నారు. సెంటిమెంట్ చేశారు. కాని ఆమె భాయ్.. బెంగాల్ టైగర్.. కిట్టు ఉన్నాడు జాగ్రత్త వంటి డిజాష్టర్లలో కూడా ఉంది. ఇన్నాళ్లకు కెరీర్ లో తనకు గుర్తింపు తెచ్చే పాత్ర ఒకటి వచ్చిందని సంబర పడుతోంది హంసానందిని. గోపీచంద్ హీరోగా కొత్త దర్శకుడు చక్రి డైరెక్షన్ లో వచ్చే యాక్షన్ మూవీ "పంతం"లో అమ్మడు ఓ కీలక రోల్ చేయబోతోంది. ఇందులో ఐశ్వర్యంలో మునిగితేలే అమ్మాయిగా ఆమె కనిపింబోతోంది. "ఈ సినిమా నా రోల్ గురించి విన్నప్పుడు కొత్తగా అనిపించింది. నాలుగు గోడల మధ్య నుంచి వచ్చి ఆరుబయటకు వచ్చి చల్లగాలి పీల్చిన విధంగా చాలా ఆనందపడిపోయా. నన్ను నేను కొత్తగా చూసుకునే అవకాశం ఉన్న పాత్ర కావడంతో వెంటనే ఓకే చెప్పేశాను"అని హంసానందిని ఈ రోల్ గురించి ఆనందంగా చెప్పుకొచ్చింది. ఏదేమైనా కూడా.. హీరోయిన్ గా చేద్దాం అని వచ్చిన పూనమ్ బర్తకే (అదే హంస అసలు పేరు) చివరకు ఇలా ఐటం బాంబ్ అయ్యింది. కాని మనోళ్ళు సెంటిమెంట్ అద్దేసి ఆమెను స్లో చేశారు. చూద్దాం ఇప్పుడు ఏం చేస్తారో. పంతం సినిమాపై హంసానందినికే కాదు.. హీరో గోపిచంద్ కు బోలెడు ఆశలున్నాయి. చాలా రోజులుగా కమర్షియల్ హిట్ అన్నది గోపిచంద్ వైపు చూడటమే మానేసింది. రోజురోజుకు కెరీర్ గ్రాఫ్ తగ్గిపోతున్న తరుణంలో ఈ సినిమా అతడికి చాలా కీలకం. ఈమధ్య ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న మెహ్రీన్ ఇందులో హీరోయిన్. ఇలా ముగ్గురి కెరీర్ కు పంతం ఎంతవరకు లైఫిస్తుందో చూడాలి.

సవ్యసాచి బ్యూటి కష్టం...



కథ డిమాండ్ చేస్తే హీరోలు కండలు పెంచడానికి జిమ్ లో చాల కష్టపడుతుంటారు. హీరోయిన్స్ కూడా జిమ్ వర్కౌట్స్ బాగానే చేస్తుంటారు. అందాలలో ఈక్వల్ సైజ్ మెయింటెన్ చేయడానికి రెమ్యునరేషన్ లో సగం డబ్బుని ఖర్చుపెడుతుంటారు. గ్యాప్ దొరికితే చాలు కొంత మంది హీరోయిన్స్ నైట్ లో క్లబ్బుల్లో గడపడం కన్నా ఉదయాన్నే జిమ్ లో వర్కౌట్స్ చేయడం బెటర్ అని ఆలోచిస్తుంటారు. అలాంటి వారిలో ఓ బెంగుళూరు బ్యూటీ కూడా చేరింది. ఆమె ఎవరో కాదు. త్వరలోనే తెలుగు తెరకు పరిచయం కాబోతోన్న నిధి అగర్వాల్. నాగ చైతన్య కెరీర్ లోనే ఎంతో ప్రయోగాత్మకంగా తెరకెక్కుతోన్న సవ్యాసాచి అనే సినిమాలో నటిస్తోంది. ప్రేమమ్ దర్శ కుడు చందు మొండేటి ఆ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే నిధి అగర్వాల్ ఈ మధ్య జిమ్ వర్కౌట్స్ కి సమయాన్ని బాగానే కేటాయిస్తోంది. ఏ మాత్రం షూటింగ్ లో గ్యాప్ వచ్చినా ఎక్కువ సమయం జిమ్ లో ఉంటూ ఫిట్నెస్ కోసమని తెగ కష్టపడుతోంది. రీసెంట్ గా పుల్ అప్స్ చేస్తోన్న ఒక వీడియోను అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసు కుంది. అమ్మడి కష్టం చూస్తుంటే అందంలో ఏ మాత్రం తేడా రానివ్వకుండా ఎంతగా కష్టపడు తుందో అనేలా చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. బాలీవుడ్ లో గత ఏడాది మున్నా మైకేల్ అనే సినిమాలో నటించినా నిధికి అవకాశాలు ఎక్కువగా రాలేవు. మరి ఈ సినిమాతో అయినా అమ్మడి కష్టానికి తగిన ఫలితం దక్కుతుందో లేదో చూడాలి.

భళిరా అనిపిస్తున్నకైరా



మహేష్ బాబు ఫాన్స్ లో మాత్రమే కాదు రామ్ చరణ్ అభిమానుల్లో కూడా విపరీతమైన ఆసక్తి రేపుతున్న భామ కైరా అద్వాని. ఒక్క సినిమా విడుదల కాకుండానే టాలీవుడ్ లో ఇద్దరు టాప్ స్టార్స్ క్రేజీ ప్రాజెక్ట్స్ లో ఆఫర్స్ కొట్టేసిన కైరా గురించి కోలీవుడ్ నుంచి కూడా ఎంక్వయిరీలు వస్తున్నాయి. అంత మహత్తు తనలో ఏముంది అనే సందేహం కలగడం సహజమే. అఫీషియల్ ఫస్ట్ లుక్స్ లో తను ఎలా ఉంటుందో చూడడానికి టైం పడుతుంది కాబట్టి ఈ లోపు ఎక్కడైనా బయట తీసుకున్న ఫొటోలే ఆధారం అవుతున్నాయి. అలా వచ్చినదే ఇక్కడ మీరు చూస్తున్న స్నాప్. తల్లితో తీసుకున్న కైరాను చూస్తుంటే ఇంత అందం టాలీవుడ్ కు పర్ఫెక్ట్ గా సరిపోతుంది అనడంలో ఎటువంటి సందేహం అక్కర్లేదు అనిపిస్తోంది కదూ. ఈ రెండు సినిమాలు కనక హిట్ అయితే కైరా అద్వాని సుడి మామూలుగా ఉండదు. హిందిలో చేసిందే మూడు సినిమాలు. అందులో ఎంఎస్ ధోని తప్ప మిగిలిన రెండు డిజాస్టర్స్. షూటింగ్ లో ఉన్న బాంబే టాకీస్ 2లో కూడా తనొక్కతే హీరొయిన్ కాదు. సో టాలీవుడ్ పై టార్గెట్ పెట్టడమే కరెక్ట్. అందుకే మహేష్ చరణ్ సినిమాల విషయంలో చాలా పట్టుదలగా ఉంది. ఈ రెండు కాకుండా మరో భారీ ఆఫర్ కూడా వెయిటింగ్ లిస్టు లో ఉందట. కాని దాని గురించి నిర్ణయం ఇంకా తీసుకోలేదని టాక్. భరత్ అనే నేనులో కైరా పాత్ర ఎలా ఉంటుంది అనే దాని గురించి ఫాన్స్ కు చిన్న క్లూ కూడా దక్కడం లేదు. అందిన సమాచారం మేరకు కైరా ఇందులో ప్రతిపక్ష నాయకుడు ప్రకాష్ రాజ్ కూతురిగా కనిపించనుంది అని టాక్. గ్లామర్ తో పాటు పెర్ఫార్మన్స్ కు కూడా స్కోప్ ఉండేలా దర్శకుడు కొరటాల శివ తన పాత్రను తీర్చిదిద్దినట్టు టాక్. శ్రీమంతుడులో శృతి హాసన్ - జనతా గ్యారేజ్ లో సమంతాల కన్నా ఇందులో కైరా పాత్రకు ఎక్కువ స్కోప్ ఉండేలా కొరటాల డిజైన్ చేసినట్టు వార్త. పిక్ లో కైరా అందాలు చూసి మురిసిపోతున్న ఫాన్స్ ఎప్పుడెప్పుడు ప్రిన్స్ పక్కన సిల్వర్ స్క్రీన్ పక్కన చూస్తామా అనే ఎదురు చూస్తున్నారు.

గంగరాజు కొత్త చిత్రం



పాతికేళ్ల కిందట వచ్చిన 'లిటిల్ సోల్జర్స్' తెలుగు సినిమా చరిత్రలో ఒక క్లాసిక్ లాగా నిలిచిపోయింది. ఇప్పుడు చూసుకున్నా చాలా రిఫ్రెషింగ్ గా.. వినోదాత్మకంగా ఉండేలా ఆ చిత్రాన్ని తీర్చిదిద్దాడు దర్శక నిర్మాత గుణ్ణం గంగరాజు. ఆ తర్వాత నిర్మాతగా చంద్రశేఖర్ యేలేటి లాంటి ప్రతిభావంతుడిని దర్శకుడిగా పరిచయం చేసింది కూడా గంగరాజే. 'ఐతే'.. 'అనుకోకుండా ఒక రోజు' లాంటి సినిమాలు గంగరాజు అభిరుచికి అద్దం పడతాయి. లేక లేక 'చందమామలో అమృతం' సినిమా తీస్తే అది ఆయన్ని దారుణమైన దెబ్బ కొట్టింది. ఐతే ఇప్పుడు ఆయన కొత్త అవతారంలో మళ్లీ ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. 'ప్రేమ ఇష్క్ కాదల్'.. 'సావిత్రి' సినిమాల దర్శకుడు పవన్ సాధినేని.. కళ్యాణ్ రామ్ హీరోగా ఒక సినిమా తీయబోతున్నట్లు సమాచారం బయటికి వచ్చిన సంగతి తెలిసిందే. భారీ స్థాయిలో తెరకెక్కబోతున్న ఈ చిత్రానికి గంగరాజు స్క్రీన్ ప్లే సమకూరుస్తున్నారట.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

జగన్ పాదయాత్రలో బుల్లిబాబు



కశింకోట, న్యూస్‌లీడర్: ప్రకాశం జిల్లా కందుకూరి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పాదయాత్రలో విశాఖజిల్లా వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డికి అనకాపల్లి నియోజకవర్గ సమస్యలను వివరించారు.

24న గౌరీపరమేశ్వరుల మహోత్సవం

కశింకోట, న్యూస్‌లీడర్:

మండల కేంద్రం కశింకోట పొట్టి శ్రీరాముల పార్క్ వద్ద వెలంపేట శ్రీగౌరీపరమేశ్వరుల మహోత్సవం ఈ నెల 24వ తేదీన ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆర్ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణారావు చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ అనకాపల్లిలో మాదిరిగా కశింకోట గవరపేట, వెలంవీధివారు కూడా గ్రామంలో గౌరపరమేశ్వరుల మహోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. మహోత్సవంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పెంటకోట రాము, సిదిరెడ్డి శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, పెంటకోట శ్రీనివాసరావు, కలగా శివానందం, వేగి వెంకటరావు, ఆదారి నర్సింగరావు, పెంటకోట గోవింద, తిరుచోళ్ల రామకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు రొంగలి పవన్‌కుమార్, వేచలపు సత్యనారాయణ, దొకుల వెంకట సత్యనారాయణ, దొకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ మలసాల

అభివృద్ధికి నోచుకోని మాడుగుల

మాడుగుల, న్యూస్‌లీడర్:

మండల కేంద్రం మాడుగుల అభివృద్ధిపరంగా వెనుకబడి ఉంది. మాడుగులకు చెందవలసిన అభివృద్ధి పనులు చేయిదాటి మరో మండలానికి తరలిపోతున్నాయి. ఇప్పటికే మాడుగులలో ఏర్పాటు చేయవలసిన అందర్ డ్రైనేజీ విజన్ సెంటర్ కె.కోటపాడుకు వెళ్లిపోయింది. 217మంది విద్యార్థులు కలిగిన కస్తూరిబా పాఠశాల మాడుగులలో ఏర్పాటు చేయాల్సి ఉన్నా స్థలం లేనికారణంగా డి.సురవరానికి వెళ్లిపోయింది. ఇంకా మోడల్ స్కూల్, మినీ స్టేడియం, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి స్థలం లేకుండా పోయింది. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. రూ.15లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్టీసీ కాంప్లెక్స్ మందుబాబుల అడ్డాగా మారింది. మండల పరిషత్ కార్యాలయానికి 85లక్షలు నిధులు మంజూరైనా పనులు జరగడంలేదు. మాడుగుల నుంచి ఖండివరం వెళ్లే ప్రధాన రహదారి శిథిలమైనా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పంచాయతీ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణం జరిగినా నిధులులేని కారణంగా డ్రైనేజీలు ఏర్పాటు చేయలేకపోయింది. ప్రభుత్వ అసుపత్రి అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరైనా వైద్యులు, సిబ్బంది కొరత వెంటాడుతుంది. తారకరామా రిజర్వాయర్ పనులు జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజకీయ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు విశ్రాంతి తీసుకునే ఆర్‌అండ్‌బి బంగ్లా శిథిలమై ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదు. మాడుగుల - దేవపురం రహదారి పనులు నిలిచిపోయాయి. 16వ వార్డులో రామచంద్రపురం వెళ్లే రహదారి సిమెంట్ రోడ్డు నిర్మాణం జరగక ఆ దారిన నడిచే వందలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్న రాజకీయ ప్రజాప్రతినిధులు, మాడుగులకు చెందిన నాయకులు మాడుగులను అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని మాడుగుల ప్రజలు కోరుతున్నారు.



హిందూ సాంప్రదాయమే ముద్దు



మాడుగుల, న్యూస్‌లీడర్:

ఇతర సాంప్రదాయాలు కంటే హిందూ సాంప్రదాయమే ముద్దు అంటూ మాడుగుల మండలానికి చెందిన పెద్ద గొర్రెగెడ్డ, కొండవీధి, జేడీపేట, వమ్మలి, ఎల్.పొన్నవోలు గ్రామాలకు చెందిన 80మంది బుధవారం ఉదయం సమరసతా ఫౌండేషన్ మాడుగుల మోదకొండమ్మ ఆలయంలో నిర్వహించిన హిందూధర్మ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇతర మతాల నుంచి హిందూమతంలో చేరుతామంటూ అమ్మవారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. తెలిసీ తెలియక చేసిన తప్పులను సరిదిద్దుకుందాం, మన దేవుళ్లను మనమే పూజించుకుందాం, మేమంతా హిందూమతానికి చెందినవారమేనంటూ అమ్మవారి ముందు నమస్కారం చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారికి మాడుగులకు చెందిన న్యాయవాది శ్రీనాధు ప్రసాదరావు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కోడూరు కొండలరావు మాస్టారు, జల్లు పార్థసారధి, పుట్టా బలరాం కలిసి వీరందరికి ఆలయానికి రావడానికి వాహన సదుపాయం ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చీరలు, ప్రసాదాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల అధ్యక్షులు రేజేటి నర్సింహాచార్యులు, మండల కమిటీ సభ్యులు జల్లు సంజయ్, వికాస తరంగిణి సభ్యులు శ్రీనాధు మధు, జాగాని ఈశ్వరరావు పాల్గొన్నారు.

వేడుకగా సీతారాముల విగ్రహప్రతిష్ట



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:

మండలంలోని మంగళాపురం గ్రామంలో దాతలు, విశాఖడెయిరీ నిధులు రూ.30లక్షలతో పునర్నిర్మించిన రామాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ప్రారంభించారు. సీతారాములు, లక్ష్మణ, అంజనేయస్వామి, లక్ష్మీగణపతి, సాయినాధుని విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 8.03గంటలకు వేద పండితుల పూజల నడుమ ఈ విగ్రహాలను శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. గత రెండు రోజుల నుండి గ్రామంలో హోమాలు, ప్రత్యేక పూజలు, పసిడి కళశ స్థాపన నిర్వహించారు. ఎమ్మెల్యే రాజు, మండల నాయకులు పూజలు చేశారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత మూడు రోజుల నుండి పలు దైవ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో గ్రామంలో ఆధ్యాత్మికత నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పత్తిరాము, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, వియ్యపు అప్పారావు, డి. అప్పలనాయుడు, అల్లంకి వెంకటప్పారావు, దొడ్డి కిషోర్, ధారబోయిన ధనబాబు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక శిక్షణ

కశింకోట, న్యూస్‌లీడర్:

మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా కశింకోట టీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూళ్లలో కూడా పదికి పది పాయింట్లు సాధించే విధంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి ఐదుగురు చొప్పున ఎంపిక చేసి పదికి పది పాయింట్లు వచ్చే విధంగా బుధవారం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ క్లాసులు వారం రోజుల వరకు రోజుకో సబ్జెక్టుపై విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతీ స్కూలులో శతశాతం ఉత్తీర్ణులయ్యే విధంగా ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మధుసూధనరావు, వెదురుపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.పైడికొండ, కశింకోట ఉపాధ్యాయులు సంబా రమణ, కేవీ త్రిపురసుందరి, ఎస్.రమేష్, పీఈటీ గోపీనాధ్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు

22న నవరత్నాల కమిటీ సభ్యులకు శిక్షణ

రావికమతం, న్యూస్‌లీడర్:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నవరత్నాలు పథకాల కమిటీ సభ్యులకు ఈ నెల 22న శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు కంచిపాటి జగన్నాధరావు తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక తిరుమల ఫంక్షన్ హాలులో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం ధర్మశ్రీ హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామం నుంచి బూత్ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు. ఆయనతో పాటు డిసిఎంఎస్ చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు, డిసిసిబి డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం శంకరరావు ఉన్నారు.

పీహెచ్‌సీల్లో మౌలిక సదుపాయలకు కృషి

ఏపీఎంఎస్ ఐడీసీ డైరెక్టర్ నారాయణరావు



మాట్లాడుతున్న డైరెక్టర్ డాక్టర్ కేకేవీవీ నారాయణరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

నియోజకవర్గంలోని తగరంపూడి, తాళ్లపాలెం పీహెచ్‌సీలను ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సైన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ ఐడీసీ) డైరెక్టర్ డాక్టర్ కేకేవీవీ నారాయణరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, పీహెచ్‌సీల అభివృద్ధి కమిటీల సభ్యులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఆసుపత్రులలో అవసరమైన భవనాలు, మందులు, పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది ఆసుపత్రులలో మౌలిక సదుపాయల కల్పన నిమిత్తం ప్రభుత్వం రూ.740కోట్లు నిధులు కేటాయించిందన్నారు. తగరంపూడి పీహెచ్‌సీ సేవలు ప్రారంభమై 20 ఏళ్లు గడుస్తున్నా పూర్తిస్థాయిలో పీహెచ్‌సీగా గుర్తింపు లభించలేదని, సాంకేతిక కారణాల దృష్ట్యా ఇది అమలు కాలేదన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అధికారులతో చర్చించి త్వరలోనే పూర్తిగా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. పీహెచ్‌సీలో డయేరియా వార్డు ఏర్పాటుకు శాశ్వత భవనం, ప్రహరీ, అన్ని సబ్‌సెంటర్లకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసి పరికరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం భవనాలకు అవసరమైన నిధుల అంచనాలను నివేదించాలని పీహెచ్‌సీల అభివృద్ధి కమిటీ సభ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రమేష్‌నాయుడు, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పాకలపాటి రాజబాబు, సభ్యులు సుంకర చంటి, లక్ష్మి పాల్గొన్నారు.

తాళ్లపాలెం పీహెచ్‌సీ సందర్శన...

తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏపీఎంఎస్ ఐడీసీ డైరెక్టర్ డాక్టర్ కేకేవీవీ నారాయణరావు మంగళవారం సందర్శించారు. పీహెచ్‌సీకి ప్రహారి, గేట్లు, ఇతర వైద్య పరికరాలు సమకూర్చేందుకు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బేబీ కిట్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కాయల మురళీ, టీడీపీ నాయకులు పచ్చికూర రాము, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

భక్తి భావంతో నడిస్తే కుటుంబ వ్యవస్థ బాగుంటుంది


స్వామి శ్రీనివాసనంద సరస్వతి



ఎలమంచిలి, న్యూస్‌లీడర్: గ్రామాల్లోని ప్రజలంతా భక్తిమార్గంతో నడిస్తే కుటుంబ వ్యవస్థతో పాటు గ్రామం కూడా బాగుపడుతుందని శ్రీకాకుళం ఆనందశ్రీ స్వామి శ్రీనివాసనంద సరస్వతి అన్నారు. ఎస్.రాయవరం మండలం గుడివాడ గ్రామంలో టీటీడీ దేవాదాయ ధర్మాదాయ ఆర్థిక సహకారంతో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో నూతనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రారంభించిన కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత, స్వామి శ్రీనివాసనంద సరస్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రజలంతా దేవాలయంలో పూజలు, భజనలు నిర్వహించాలని దీని ద్వారా భక్తితో పాటు ప్రజల్లో ఐక్యభావం పెరుగుతుందన్నారు. టీవీ సీరియల్స్‌ను తగ్గించి దేవాలయాల వైపు పయనించాలన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా 500 దేవాలయాలు నిర్మాణాలు జరిగాయని మార్చి తరువాత మరో 500 దేవాలయాలు వస్తాయన్నారు. ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ మారుమూల దళితకాలనీలో దేవాలయం నిర్మించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా ఈ గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో మార్పు వస్తుందన్నారు.

మూడవరోజు కొనసాగిన అగ్రి బాధితుల దీక్షలు

మునగపాక, న్యూస్‌లీడర్: ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అగ్రిగోల్డు బాధితుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడవ రోజు కొనసాగాయి. దీనిలో భాగంగా పలువురు అగ్రిగోల్డు బాధితులు దీక్షా శిబిరంలో కూర్చొని సాయంత్రం వరకు దీక్షలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుమారు 20 లక్షల మంది ఉన్న అగ్రిగోల్డు బాధితులకు సత్వరమే ప్రభుత్వం న్యాయం చేయాలని, వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో 4వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి బాధితులకు ప్రభుత్వాలు పంపిణీ చేయాలని, సీఎం చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాల అమలుకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు.



మూడవ రోజు దీక్షలో కూర్చున్న బాధితులు

కటౌట్‌తో తంగేడు రాజుల ప్రచారం

గొలుగొండ, న్యూస్‌లీడర్:

స్థానిక నాయకులు, కార్యకర్తల ప్రమేయం లేకుండానే తంగేడు రాజులు గొలుగొండ మండలంలో సొంత ప్రచారం సాగిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరు, గుర్తులతో పాటు స్థానిక నేతలు ఫొటోలు సైతం లేకుండా తమ ఫొటోలు, జగన్ ఫొటోలు మాత్రమే ముద్రించి మండలంలో పలు చోట్ల భారీ కటౌట్‌లను వీరు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే ఈ కటౌట్‌లను చూసిన వారు విస్తుపోతున్నారు. వీరెవరు..? ఈ కటౌట్‌లను ఎవరు ఏర్పాటు చేశారో కూడా వీరికి అంతుచిక్కడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వీరిని ఏనాడూ చూడలేదంటూ కార్యకర్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలకు తెలియకపోయినా కనీసం నియోజకవర్గ కన్వీనర్ ఉమాశంకర్‌గణేష్ ఫొటో కూడా లేకపోవడం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బాగా రాజకీయ అనుభవం ఉన్న వారికి తప్పా కటౌట్‌లో ఉన్న వారెవరో కూడా ఈ ప్రాంతీయులకు తెలియకపోవడంతో చూసిన వారంతా ఎవరబ్బా వీరు..? ఈ కటౌట్ ఇక్కడ ఎవరు పెట్టారబ్బా..? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఆశించే తంగేడు రాజులు ఇలా సొంతంగా ప్రచారం చేసుకొంటున్నారంటూ రాజకీయ అనుభవజ్ఞులు అంటున్నారు. అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉంటున్న తంగేడు రాజుల కుటుంబానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు ఫొటో కూడా లేకుండా ఇలా ప్రచారం చేసుకోవడంతో ఈ ప్రాంతీయులు అయోమయంలో పడ్డారు.



ఘనంగా లక్ష రుద్రాక్ష పూజ

మునగపాక, న్యూస్‌లీడర్:

మండలంలోని నాగులాపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ పర్వత వర్థినీ సహిత శ్రీ రామలింగేశ్వరస్వామివారి దేవాలయంలో బుధవారం లక్ష రుద్రాక్ష పూజ ఘనంగా నిర్వహించారు. దేవాయల శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇక్కడ ఈ నెల 18 నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం లక్ష రుద్రాక్ష పూజ, మహా కుంభాభిషేకం నిర్వహించారు. అలాగే ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యావహం, పంచగవ్యం, శాలార్చన, అష్టోత్తర స్నపన కలశార్చన, మహా కుంభాభిషేకం, పూర్ణాభిషేకం, ధ్వజారోహణం, కుంకణ విసర్జన, నీరాజన మంత్రపుష్పాలు, ఆశీర్వచనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే భక్తులకు మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే భక్తిగీతాల కార్యక్రమం నిర్వహించారు.



లక్ష రుద్రాక్ష పూజ నిర్వహిస్తున్న దృశ్యం

పరీక్షా కేంద్రాల రద్దును ఉపసంహరించుకోవాలి

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం డివిజన్‌లో ఉన్న ఇంటర్ పరీక్షా కేంద్రాలు వివేకానంద, శ్రీవిద్య, రోలుగుంట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాలను ప్రభుత్వం రద్దు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ వ్యతిరేకిస్తుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కన్వీనర్ ఎస్.రమణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులు రవాణా సౌకర్యం సరిగ్గా లేక ఈ కేంద్రాలకు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పుడున్న పరీక్షా కేంద్రాలను తొలగించి విద్యార్థులు దూర ప్రాంతాలకు తరలించి పరీక్షలు నిర్వహించడం సరికాదన్నారు. గతంలో జరిపించిన విధంగానే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలల్లో పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పటికైనా జిల్లాలో తొలగించిన పరీక్షా కేంద్రాలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

వాసవీ క్లబ్ ప్రెసిడెంట్‌గా శ్రీనాధు శ్రీనివాసరావు

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగులకు చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు, డిగ్రీ కళాశాల ఛైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావు మాడుగుల వాసవీ క్లబ్ అధ్యక్షుడు బుధవారం ఉదయం కేజేపురం జంక్షన్‌లో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనాధు నారాయణరావు, కార్యదర్శిగా పుట్టా మురళీకృష్ణ, కోశాధికారిగా జాగాని నానాజీ, సహాయ కార్యదర్శిగా మామిడి శ్రీనివాసరావు ఎంపిక చేశారు. సభ్యులుగా కొట్యాడ భాస్కరరావు, కొట్యాడ గణేష్, జాగాని కామేష్, కొట్యాడ నరీన్, శ్రీనాధు ప్రసాద్, జాగాని రాజా, జాగాని సాయి సభ్యులుగా ఎంపిక చేశారు.



ఎంబి.పట్నంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

నాతవరం, న్యూస్‌లీడర్: మండలంలో మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎంబి.పట్నం గ్రామంలో ఏర్పాటు చేయాలని ఉపసర్పంచ్ కిల్లాడ సూకరాజు గ్రామస్థులు నర్సీపట్నం ఎలక్ట్రికల్ డిఇకి పంపిన వినతిపత్రంలో పేర్కొన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన భూమిని తాము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎంబి.పట్నంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటుచేస్తే అందరికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని స్థానిక నేతల దృష్టికి కూడా తీసుకెళ్లమని వీరంటున్నారు.

పదికి పది పాయింట్లు లక్ష్యం

నాతవరం, న్యూస్‌లీడర్: 10వ తరగతిలో పదికి పది పాయింట్ల ఆశయ సాధనకు విద్యార్థులు, ఉపాధ్యాయుడు అంకితభావంతో పని చేయాలని ఎంఈఓ తాడి అమృత్‌కుమార్ కోరారు. మండలంలోని ఏడు హైస్కూళ్లలో బాగా చదివే 45 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుదారు. ఈ నెల 20 నుంచి 24 వరకు ఐదు రోజుల పాటు అన్ని సబ్జెక్టుల్లో తర్ఫీదు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెన్త్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు హైస్కూల్ ఉపాధ్యాయులను డిఇఒ కమిటీగా ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ ఉత్తీర్ణతశాతం పెంపునకు కృషి చేస్తుందన్నారు.

26 నుంచి దేవిపెద్దింటమ్మ జాతర

రోలుగుంట, న్యూస్‌లీడర్: మండలంలోని కుసర్లపూడి గ్రామంలో ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు శ్రీదేవి పెద్దింటమ్మ అమ్మవారి జాతర జరగనున్నట్లు సర్పంచ్ గండి తాతాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవం సందర్భంగా 1, 2 తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలకు చుట్టుపక్కల మండలాల నుంచి లక్షలాది మంది భక్తులు రానుండటంతో అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.

డైట్‌లో ఏపీ టెట్ టెస్ట్ ప్రారంభం



విద్యార్థినీ హాల్‌టిక్కెట్లను పరిశీలిస్తున్న దృశ్యం

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:

స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నుంచి పది రోజులు పాటు జరిగే ఏపీ టెట్ ఆన్‌లైన్ అర్హత పరీక్షకు డైట్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష ప్రతి రోజు ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది. ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు, మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదు గంటల వరకు జరుగుతుంది. మొదటి రోజు (బుధవారం) ఆన్‌లైన్ పరీక్ష ఎటువంటి అవాంతరం లేకుండా పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగింది. ఈ టెస్ట్‌కు వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు హాజరయ్యారు. వారిని నిశితంగా పరీక్షించి పరీక్షా కేంద్రానికి అనుమతించారు. కాలేజి కేంపస్‌లో అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్షకు మొదటిరోజు 200 మంది అభ్యర్థులకు గాను 169 మంది పరీక్షకు హాజరయ్యారని కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎల్. ప్రసన్నకుమార్ ఈ సందర్భంగా తెలిపారు.